www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
దినపత్రిక
ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 15 సంచిక : 140 శనివారం, ఫిబ్రవరి 14, 2026, పేజీలు - 12 వెల: 2/-


Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad




- అత్యధిక మున్సిపల్స్‌లో హస్తం పార్టీ హవా
- 64 మున్సిపాలిటీలతో ముందంజ
- 13 మున్సిపాలిటీలను దక్కించుకున్న బిఆర్ఎస్
- 7 కార్పోరేషన్లలో నాలుగింట కాంగ్రెస్ గెలుపు
- నిజామాబాద్, కరీంనగర్‌లో బిజెపి ఆధిక్యం
- కొత్తగూడెంలో సత్తా చాటిన సిపిఐ
- బోణీ కొట్టిన తెలంగాణ జాగృతి



## మున్సిపల్ ఎన్నికల్లో
# కాంగ్రెస్ హవా




**హైదరాబాద్,ఫిబ్రవరి 13 :** తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది. మొత్తం 116 మున్సిపాలిటీలలోని 2,582 వార్డుల్లో ఫలితాలు వెలువడ్డాయి. వీటిలో 1,347 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. దీంతో 64 మున్సిపాలిటీలను ఆ పార్టీ కైవసం చేసుకుంది. ఇక బీఆర్ఎస్ 717 వార్డుల్లో గెలుపొందింది. దాంతో 13 మున్సిపాలిటీలను ఆ పార్టీ దక్కించుకుంది. బీజేపీ 261 వార్డుల్లో గెలుపొందారు. నారాయణపేట మున్సిపాలిటీని ఆ పార్టీ దక్కించుకుంది. స్వతంత్ర అభ్యర్థులు.. 256 వార్డుల్లో విజయం సాధించారు. 8 మున్సిపాలిటీల్లో మాత్రం ఏ పార్టీకి పూర్తి స్థాయి మెజార్టీ రాలేదు. దీంతో హంగ్ ఏర్పడింది. మహబూబ్‌నగర్ జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ద్వారా తెలంగాణ జాగృతి బోణీ కొట్టింది. అలాగే జగిత్యాలలో కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి మద్దతుదారులు స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో నిలిచి అత్యధిక స్థానాల్లో విజయం సాధించడం గమనార్హం. ఏడు కార్పొరేషన్ల ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ నాలుగు స్థానాల్లో హవా కొనసాగించింది. నల్గొండ, రామగుండం, మంచిర్యాల కార్పొరేషన్లను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. మహబూబ్ నగర్ కార్పొరేషన్ కూడా దాదాపుగా హస్తం పార్టీ

మిగతా2లో...

ప్రధాని కార్యాలయం
## సేవాతీర్థ్ ప్రారంభం

- రోడ్డు ప్రమాద బాధితుల కోసం పిఎం రావత్ పథకం ప్రారంభం



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 13 :** ప్రధాన మంత్రి నూతన కార్యాలయ భవనం సేవా తీర్థ్‌ను శుక్రవారం ప్రధాని మోదీ ప్రారంభించారు. ఇక నూతన కార్యాలయంలో తొలి రోజున ప్రధాని ఓ కొత్త సంక్షేమ పథకాన్ని ప్రారంభించారు. రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ వైద్య సాయం అందించేందుకు పీఎం-రాహత్ పేరిట ఈ పథకాన్ని ప్రకటించారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులకు తొలి గంటలో వైద్య సాయం అందడం అత్యవసరం. ఈ సమయాన్ని గోల్డెన్ అవర్‌గా పిలుస్తారు. ఈ సమయంలో వైద్యం అందితే ప్రాణాపాయం

మిగతా2లో...

## మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి బలపడింది

- ఎక్కువ ఓట్లు..సీట్లు సాధించుకోగలిగాం
- కరీంనగర్, నిజామాబాద్ కైవసం చేసుకుంటున్నాం
- ఫలితాలపై మీడియాతో రామచంద్రరావు



**హైదరాబాద్,ఫిబ్రవరి 13 :** మున్సిపల్ ఎన్నికల్లో భాజపా బలపడింది.. ఎక్కువ సీట్లు, ఓట్లు సాధించామని పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు.

మిగతా2లో...

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయ ఢంకా

- 116 మున్సిపాలిటీల్లో 83 స్థానాలను స్పష్టమైన ఆధిక్యం
- ప్రజల విశ్వాసానికి ఈ ఫలితాలే నిదర్శనం
- గాంధీభవన్‌లో మీడియాతో భట్టి, జూపల్లి



**హైదరాబాద్,ఫిబ్రవరి 13 :** మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ ఢంకా మోగించిందని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. 116 మున్సిపాలిటీల్లో 83 స్థానాలను స్పష్టమైన ఆధిక్యతతో కాంగ్రెస్ గెలిచిందని స్పష్టం చేశారు. ఓట్లు వేసి విజయం వైపు నడిపించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. హైదరాబాద్ గాంధీ భవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఇచ్చిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను విశ్వసించి రాష్ట్ర ప్రజలు గెలిపించారన్నారు. ప్రతిపక్ష పార్టీలు గాలి కబుర్లు, కట్టు కథలు ఎన్ని చెప్పినా ప్రజలు తమవైపే నిలిచారన్నారు.

మిగతా2లో...



## హైదరాబాద్‌పైనా కాషాయ జెండా ఎగరేస్తాం: బండి

**కరీంనగర్,ఫిబ్రవరి 13 :** వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో హైదరాబాద్‌పై కాషాయ జెండా ఎగరవేస్తామని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. ఓవైసీ కళ్లలో ఆనందం కోసమే జీహెచ్ఎంసీని ముక్కల చేశారని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి పాలిట అదే మరణ శాసనం కాబోతోందన్నారు. కరీంనగర్ కార్పొరేషన్‌లో బీజేపీ 30

మిగతా2లో...

## అధికార ఆగడాలను ఎదుర్కొని
# బలం చాటాం

- భవిష్యత్‌లో మరింత సమర్థంగా పనిచేస్తాం
- బిఆర్ఎస్‌పై మాట్లాడిన వారి నోళ్లు మూయించాం
- డబ్బు, మద్యంతో విజయం సాధించిన కాంగ్రెస్
- సింగరేణిలో అక్రమాలను బయటపెట్టగలిగాం
- 750 వార్డులతో 30శాతానికి పైగా గెలిచాం
- మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



**హైదరాబాద్,ఫిబ్రవరి 13 :** మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వీరోచితంగా పోరాడాడారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ప్రశంసించారు. అధికార పార్టీ సామ, దాన, భేద దండోపాయాలు ప్రయోగించినా ప్రజల మనసును గెలుచుకోలేకపోయింది. స్థానిక సంస్థల ఎన్నికలు సహజంగా అధికార పార్టీకి అనుకూలంగా ఉంటాయి. ఇటీవల పంచాయతీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌కు ప్రజలు గుణపాఠం చెప్పారు. బీఆర్ఎస్‌పై ఏదేదో మాట్లాడిన వారి నోళ్లు మూత

మిగతా2లో...

## ప్రభుత్వంపై విశ్వాసం నింపిన
# ఫలితాలు

- 75 శాతం స్థానాల్లో విజయం ఆషామాషీ కాదు
- ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తాం: పిసిసి చీఫ్ మహేష్ కుమార్



**నిజామాబాద్,ఫిబ్రవరి 13 :** తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం సాధించడం ద్వారా మరోమారు సత్తా చాటిందని పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. మెజారిటీ మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో కాంగ్రెస్ గెలుపొందిన క్రమంలో పార్టీ శ్రేణులు సంబరాల్లో మునిగిపోయారు. ఈ క్రమంలో శుక్రవారం నిజామాబాద్ పార్టీ ఆఫీసులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరాయని.. అందుకే మున్సిపల్ ఎన్నికల్లో 75 శాతం స్థానాలు కాంగ్రెస్ కైవసం చేసుకుందని అన్నారు. మొన్నటి సర్పంచ్ ఎన్నికల్లో గెలిపించిన ప్రజలు మళ్ళీ ఈ ఎన్నికల్లోనూ గెలిపించారని.. మంత్రులు, నేతలు, కార్యకర్తల కృషితో 75 శాతం మున్సిపల్ ఎన్నికల్లో గెలిచామని అన్నారు. ప్రతిపక్షం ఎన్ని విమర్శలు, వెటకారాలు మాట్లాడిన ప్రజలు కాంగ్రెస్ ని ఆదరించారని అన్నారు. బిజెపి, బిఅరెస్, ఇంకా అన్నీ పార్టీలు కలిసి కనీసం 25 శాతం కూడా గెలవలేదని ఎద్దేవా చేశారు మహేష్ కుమార్ గౌడ్. నిజామాబాద్, కరీంనగర్

మిగతా2లో...



## మున్సిపోల్స్‌లో భారీ విజయం

- సిఎం రేవంత్‌కు ప్రియాంక అభినందన

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 13 :** ఏఐసీసీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ ప్రియాంక గాంధీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఢిల్లీలో శుక్రవారం సాయంత్రం జరిగిన ఈ భేటీలో తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై చర్చ జరిగినట్లు సమాచారం. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంపై ప్రియాంక గాంధీ హర్షం వ్యక్తం చేసినట్లు సమాచారం. సీఎం రేవంత్ ను ప్రియాంక ప్రత్యేక్యంగా అభినందించినట్లు సమాచారం.

మిగతా2లో...

## అధికార ఆగడాలను ఎదుర్కొని బలం చాటాం

(మొదటి పేజీ తరువాయి)

పడేలా మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చారు. రేవంత్‌రెడ్డికి అంత నమ్మకం ఉంటే పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు వెళ్లాలి. ప్రధాన ప్రతిపక్షంగా మేము సఫలమయ్యాం, కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతున్నాం. అందుకే ప్రజల నుంచి మాకు మద్దతు లభిస్తోంది. ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో ఈ ఎన్నికల ద్వారా స్పష్టంగా అర్థమవుతోంది. అధికార పార్టీ 80–90శాతం గెలిస్తేనే గెలుపు అవుతుంది. స్థానిక ఎన్నికలు కాబట్టే స్థానికంగానే ప్రచారం చేశాం. పనితీరు బాగా ఉంటే ప్రజలు ఆదరిస్తారని కేటీఆర్ అన్నారు. శుక్రవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. అధికారులలు, అధికార యంత్రాంగాన్ని అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ గెలిచిందే తప్ప నిజమైన విజయం కాదన్నారు. డబ్బు, మద్యం విచ్చలవిడిగా పంచిందని ఆరోపించారు. ప్రజల మనసు గెలుచుకోవడంలో కాంగ్రెస్ విఫలమైందన్నారు. మా విజయంతో కాంగ్రెస్ నాయకుల నోళ్లు మూతపడ్డాయన్నారు. 2,581 మున్సిపల్ వార్డులలో ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ పార్టీ 750 వార్డులు గెలిచింది. ఈ ఎన్నికల్లో కూడా 30 శాతానికి పైగా సీట్లు బీఆర్ఎస్ పార్టీకి వచ్చాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం 40 శాతానికి పైగా ఓటు బ్యాంకు సాధించామని గుర్తు చేశారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్‌ను ఎదుర్కొంటామన్నారు. బీజేపీని నిలువరించేందుకు సింగరేణి ప్రాంతంలో సీపీఐతో కలిసి పోరాడామన్నారు. బీజేపీ, కాంగ్రెస్ సింగరేణి గొంతు కోస్తున్నాయని మండిపడ్డారు. సింగరేణిలో జరిగిన అవినీతిని ఆధారాలతో బయటపెడితే బీజేపీ సీఎం రేవంత్ రెడ్డిని ఎందుకు కాపాడుతుందో తెలియడం లేదన్నారు.సింగరేణిలో జరుగుతున్న అరాచాకాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. సింగరేణిని కాపాడుకునేందుకు బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వాలన్నారు. హంగ్ ఏర్పడిన మున్సిపాలిటీల ఫలితాలు ఎలా ఉంటాయో వేచి చూడాలన్నారు. రేవంత్ రెడ్డికి గుణపాఠం చెప్పే రోజులు త్వరలోనే వస్తాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల్లో సైనికుల్లా పోరాటం చేసిన బీఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు, సోషల్ మీడియాలో అండగా నిలబడ్డ తమ్ముళ్లకు, చెలెలకు, ఓటేసిన ప్రజలకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్‌లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కార్యాచరణ రూపొందిస్తామని కేటీఆర్ తెలిపారు. దాదాపు 700–800 వార్డుల్లో గెలుస్తామని భావించాం. 15 మున్సిపాలిటీల్లో మేం స్పష్టంగా గెలిచాం. కొన్ని చోట్ల కాంగ్రెస్ పార్టీ అధికారులను అడ్డంపెట్టుకుని విజయం సాధించింది.. డబ్బు, మద్యం పంపిణీ చేసి అధికార దుర్వినియోగానికి పాల్పడింది. అధికార పార్టీ ఎన్ని అక్రమలు చేసినా.. ధైర్యంగా బీఆర్ఎస్‌కు ఓటు వేసిన ప్రజలకు ధన్యవాదాలు. సింగరేణి బొగ్గు కుంభకోణం బయటపెట్టిన తర్వాత కేతన్‌పల్లి మున్సిపాలిటీలో సీపీఐ కూడా మాతో కలిసి వచ్చింది. దీంతో అక్కడ విజయం సాధించాం. హంగ్ ఏర్పడిన చోట.. ఛైర్మన్ పీఠాలు కైవసానికి కాంగ్రెస్ అప్పుడే బేరసారాలు, కొనుగోళ్లు మొదలు పెట్టింది. కాంగ్రెస్, భాజపా రెండూ కుమ్మక్కయ్యాయి. సింగరేణిలో జరుగుతున్న అరాచకాలకు అడ్డుకట్ట వేయాలంటే సీపీఐ మాతో కలిసి రావాలి. కాంగ్రెస్, భాజపాను ఎండగట్టేందుకు కొత్తగూడెం కార్పొరేషన్‌లో సీపీఐకి మద్దతిస్తాం. సీపీఐ నేత కూనంనేని సాంబశివరావుకు ఫోన్ చేసి ఇదే విషయం చెప్పా. కాంగ్రెస్, భాజపాను ఎదుర్కొనే శక్తి బీఆర్ఎస్‌కు మాత్రమే ఉందని, కేసీఆర్ నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామరక్ష అని ప్రజలు భావిస్తున్నారు. భవిష్యత్‌లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కార్యాచరణ రూపొందిస్తాం. కలిసొచ్చే తటస్థులను కలుపుకొని పోయేందుకు సిద్ధంగా ఉన్నాం అన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి బలపడింది

(మొదటి పేజీ తరువాయి)

గణనీయంగా ఓట్లు సాధించామని, పలుచోట్ల సీట్లు గెలిచామని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై రామచందర్‌రావు మీడియాతో మాట్లాడారు. ఇప్పటి వరకు వెలువడిన ఫలితాల్లో 250 వార్డుల్లో గెలిచాం. సింగిల్ లార్జెస్ట్ పార్టీగా 6 మున్సిపాలిటీల్లో భాజపా నిలిచింది. కరీంనగర్, నిజామాబాద్ కార్పొరేషన్లు కైవసం చేసుకో బోతున్నాం. నారాయణపేట, ఆదిలాబాద్, రాయికల్‌లో మా పార్టీ అభ్యర్థులే ఛైర్మన్లు అవుతారు. ఎక్స్ అఫిషియో, స్వతంత్రుల మద్దతుతో ఛైర్మన్ పదవులు దక్కించుకుంటాం అని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు భాజపా ఆశించిన మేరకే ఉన్నాయి. కొన్ని జిల్లాల్లో ఫలితాలు ఆశాజనకంగా రాలేదు. మొత్తం వార్డులు, డివిజన్లు కలిపి 350 సీట్లు గెలుస్తున్నాం. త్రిముఖ పోరులో భాజపాకు కొంత నష్టం వాటిల్లింది. ఉమ్మడి ఖమ్మం జిల్లా కొత్తగూడెంలో ఒక డివిజన్, అశ్వారావుపేటలో ఒక వార్డు గెలిచాం. కాంగ్రెస్‌కు అనుకున్న ఫలితాలు రాలేదు.. అనేక చోట్ల హాంగ్ వచ్చింది. తెలంగాణ ప్రజలు మంచి తీర్పు ఇచ్చారు. భాజపాను ఓడించడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లీస్ కలిసి పని చేశాయి. అందుకే బీఆర్ఎస్ ఇన్ని సీట్లు గెలవగలిగింది. హాంగ్ వచ్చిన చోట భాజపా ఎవ్వరికీ మద్దతు ఇవ్వదు. హైదరాబాద్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. పట్టణ ప్రాంతాల్లో భాజపా బలంగా ఉంది. తెలంగాణ ప్రజలు భాజపాను విశ్వసిస్తున్నారు. కచ్చితంగా అధికారంలోకి వస్తాం. మేం ఎవ్వరికీ మద్దతు ఇవ్వం. కానీ మాకు ఎవరైనా మద్దతు ఇస్తామంటే తీసుకుంటాం అని రామచందర్‌రావు తెలిపారు. భవిష్యత్ ఎన్నికల్లో మరింతగా ఉత్సాహంతో పనిచేస్తామని అన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ హవా

(మొదటి పేజీ తరువాయి)

ఖాతాలో పడే అవకాశం ఉంది. రెండు స్థానాల్లో బీజేపీ.. ఒక స్థానంలో ఇతరులు ఆధిక్యంలో ఉన్నారు. ఇందులో నిజామాబాద్, కరీంనగర్‌లో బిజెపి ఆధిక్యంలో ఉండగా, కొత్తగూడెంకార్పొరేషన్‌లో సిపిఐ ఆధిక్యంలో ఉంది. కార్పొరేషన్లలో బీఆర్ఎస్ ఖాతా తెరవకపోవడం గమనార్హం. ఏడు కార్పొరేషన్ల పరిధిలోని 412 డివిజన్ల నుంచి 2 వేల 225 మంది అభ్యర్థులు పోటీ పడ్డారు. రామగుండం కార్పొరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ విజయ పతాకం ఎగరవేసింది. రామగుండం కార్పొరేషన్‌లోని మొత్తం 60 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ 38 డివిజన్లలో విజయం సాధించింది. బీఆర్ఎస్ 13 స్థానాలకే పరిమితం అయింది. మంచిర్యాల కార్పొరేషన్‌ను హస్తం పార్టీ కైవసం చేసుకుంది. మంచిర్యాల కార్పొరేషన్ లో మొత్తం 60 డివిజన్లు ఉండగా.. 39 డివిజన్లలో కాంగ్రెస్ ఆధిక్యం కనబర్చింది. 8 స్థానాల్లో బీఆర్ఎస్, 4 సీట్లలో బీజేపీ ఆధిక్యంలో ఉంది. కరీంనగర్ కార్పొరేషన్?లో బీజేపీ ఆధిక్యం కనబర్చింది. మొత్తం 66 స్థానాల్లో 29 స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు ఆధిక్యంలో ఉండగా, 14 కాంగ్రెస్, 11 ఇతరులు, ఎంఐఎం 5, బీఆర్ఎస్ 7 డివిజన్లలో ఆధిక్యంలో ఉండటం గమనార్హం. కొత్తగూడెం కార్పొరేషన్‌లో కమ్యూనిస్టుల హవా నడిచింది. అయితే హంగ్ మాత్రం తప్పలేదు. కొత్తగూడెంలో 60 డివిజన్లకు గాను సీపీఐకి 22 స్థానాలు, కాంగ్రెస్‌కు 22 స్థానాలు దక్కాయి. మిగతా చోట బీఆర్ఎస్ 8, బీజేపీ, సీపీఎం చెరో స్థానం, స్వతంత్రులు ఆరు చోట్ల గెలిచారు. సీపీఐకి కేటీఆర్ అన్ కండిషనల్ ఆఫర్ ఇచ్చారు. బీజేపీ, కాంగ్రెస్ వైపు వెళ్లకుండా ఉంటే మద్దతిస్తామని.. మేయర్ సీటును కూడా సీపీఐకే ఆయన ఆఫర్ చేయడం విశేషం. బీఆర్ఎస్ ఆఫర్‌తో ఇప్పుడు బంతి సీపీఐ కోర్టులో ఉంది. నల్గొండ కార్పొరేషన్‌ను కాంగ్రెస్ పార్టీ హస్తగతం చేసుకుంది. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 48 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ అదరగొట్టింది. కాంగ్రెస్ 35 స్థానాల్లో విజయం సాధించింది. బీఆర్ఎస్ 10 స్థానాలు, బీజేపీ 02, స్వతంత్రులు ఒక స్థానంలో విజయం సాధించారు. నిజామాబాద్ కార్పొరేషన్‌లో స్పష్టమైన మెజారిటీ దిశగా బీజేపీ ముందుకెళుతోంది. మొత్తం 60 డివిజన్లకు గాను 30కి పైగా స్థానాల్లో బీజేపీ ఆధిక్యం కనబర్చింది. ఇప్పటికే 12 డివిజన్లలలో బీజేపీ గెలిచింది. మహబూబ్ నగర్ కార్పొరేషన్ 30 డివిజన్లకు కౌంటింగ్ పూర్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ మహబూబ్ నగర్ కార్పొరేషన్‌లో ఆధిక్యం కనబర్చింది. కాంగ్రెస్ పార్టీ 14 డివిజన్లలో గెలిచింది. బీఆర్ఎస్ 8 స్థానాల్లో విజయం సాధించింది. బీజేపీ నాలుగు, ఎంఐఎం ఒక స్థానం కైవసం చేసుకున్నాయి. 31 నుంచి 60 డివిజన్లకు సంబంధించిన కౌంటింగ్ కొనసాగుతుంది.

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయ ఢంకా

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నది లేనట్టు లేనిది ఉన్నట్లు ప్రచారం చేశారని ఆగ్రహించారు భట్టి. ప్రజలు అన్ని అంశాలు గమనించారు కాబట్టే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి విజయం అందించారని చెప్పుకొచ్చారు. గెలుపుతో తమపై మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. 16 మున్సిపాలిటీల్లో 83 స్థానాలను కాంగ్రెస్ గెలిచిందని.. స్వతంత్ర అభ్యర్థులు సైతం కాంగ్రెస్ వైపే వస్తున్నారని చెప్పారు. హస్తం పార్టీకే వారంతా మద్దుతు ఇస్తున్నట్లు తెలిపారు. సంపూర్ణ సమాచారం ప్రకారం 90 నుంచి 94 స్థానాలు గెలువబోతున్నట్లు జోస్యం చెప్పారు. రెండు, మూడు దశాబ్దాల్లో భారీ మెజారిటీ రావడం ఇదే మొదటిసారని చెప్పుకొచ్చారు. 5 కార్పొరేషన్లలోనూ గెలిచామని.. రెండు కార్పొరేషన్లలో హంగ్ ఏర్పడిందని తెలిపారు.

ఇప్పటికైనా ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారాలు మానుకోవాలని హితవుపలికారు. మీడియాలో కనపడేందుకు మాత్రమే బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేసిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్‌పై నమ్మకంతో మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పుకొచ్చారు. ఎన్నికలు ఏవైనా విజయం కాంగ్రెస్‌దేనని మరోసారి రుజువైందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వ పనితీరుకు ఈ ఫలితాలే నిదర్శనమని మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పుకొచ్చారు. తమ పాలన పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని తెలిపారు. ఇది కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సమష్టి విజయమన్నారు. ప్రతిపక్షాల విమర్శలను ప్రజలు పట్టించుకోవడం లేదని చెప్పుకొ చ్చారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లోనూ ప్రజలు ఇదే తీర్పును ఇవ్వబోతున్నారని తెలిపారు. ఉమ్మడి మహ బూబ్‌నగర్ జిల్లాలో అత్యధిక మున్సిపల్ స్థానాలను కాంగ్రెస్ గెలుచుకుందని తెలిపారు. కొల్లా పూర్ మున్సిపాలిటీలో 19 స్థానాలకు 16 స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుందని మంత్రి జూపల్లి పేర్కొన్నారు.

## మున్సిపల్ ఫలితాల్లో కవిత సంచలనం

**వడ్డేపల్లి మున్సిపాలిటీ జాగృతి కైవసం**

**ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కింద పోటీచేసి విజయం**

**గద్వాల,ఫిబ్రవరి 13 :** తెలంగాణ లోని మున్సిపాలిటీ ఫలితాల్లో సంచలనం నమోద య్యింది. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడుతు న్నాయి. ఇప్పటికే చాలా మున్సిపాలిటీల ఫలితాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత ఖాతాలో ఒక మున్సిపాలిటీ చేరింది. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని వడ్డేపల్లి మున్సిపాలిటీని కవిత పార్టీ అయిన తెలంగాణ జాగృతి పార్టీ కైవసం చేసుకుంది. తెలంగాణ జాగృతి పార్టీ అభ్యర్థులు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సింబల్ పై పోటీ చేసిన విషయం తెలిసిందే. జాగృతి పార్టీ నేత వాడేపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆ పార్టీ అభ్యర్థులు ఎనిమిది స్థానాల్లో ఫార్వర్డ్ బ్లాక్ సింబల్‌తో పోటీ చేసి విజయం సాధించారు. మున్సిపాలిటీలో మొత్తం 10 వార్డులు ఉండగా.. కవిత జాగృతి పార్టీ అభ్యర్థులు ఎనిమిది స్థానాల్లో, కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు చెరో వార్డులో విజయం సాధించారు. జోగులాంబ గద్వాల జిల్లా పరిధిలోని వడ్డేపల్లి మున్సిపాలిటీలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఘన విజయం సాధించింది. ఏఐఎఫ్‌బీ తరపున పోటీ చేసిన కీలక అభ్యర్థి శ్రీను గత నెల రోజుల కింద మాజీ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధినేత్రి కవిత వెంట ఉన్నారు. ఆమెతో కలిసి పని చేశారు. అయితే.. వడ్డేపల్లి మున్సిపాలిటీలో మొత్తం 10 వార్డులకు గానూ.. ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ 8 గెలుచుకుంది. కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు ఒక్కో సీటు లభించింది. బీజేపీ, జనసేనకు మాత్రం ఒక్క సీటు కూడా రాలేదు. ముందుగానే కవిత తమ పార్టీకి చెందిన అభ్యర్థులు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తరుపున పోటీ చేస్తారని కవిత ప్రకటించారు. బీఆర్ఎస్ పార్టీలో విభేధాల అనంతరం పార్టీ కవితను సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఆమె ఒంటిరిగా మిగిలిపోయింది. ఈ విభేధాల అనంతరం జరిగిన తొలి ఎన్నికల్లో ఏకంగా ఒక మున్సిపాలిటీని కైవసం చేసుకోవడం ఆసక్తిగా మారింది.



## ప్రధాని కార్యాలయం సేవాతీర్థ్ ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

చాలా వరకూ తగ్గిపోతుంది. ఇంతటి కీలక సమయంలో నిధుల కొరత కారణంగా వైద్యసేవల్లో జాప్యం జరగకూడదన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చింది. పీఎం రాహత్ పథకంలో రోడ్డు ప్రమాద బాధితులకు రూ.1.5 లక్షల మేర తక్షణ వైద్య సాయం అందుతుంది. కాబట్టి, ఆసుపత్రి వర్గాలు వెంటనే వైద్యం ప్రారంభించాల్సి ఉంటుంది. తమ వద్ద తగిన సౌకర్యాలు లేకపోతే ఆసుపత్రి యాజమాన్యం స్వయంగా అంబులెన్స్‌లో మరో ఆసుపత్రికి పంపించాలి. బాధితుడు డిశ్చార్జ్ అయ్యాక ఆసుపత్రి యాజమాన్యాలు సంబంధిత ప్యాకేజీల మేరకు బిల్లులను పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఇక గ్రామీణ మహిళల స్వావలంబన కోసం గతంలో ప్రారంభించిన లఖ్‌పతీ దీదీ పథకాన్ని కేంద్రం మరింత ముందుకు తీసుకెళ్లేందుకు నిశ్చయించింది. గ్రామీణ మహిళలు ఏటా సగటున రూ.లక్ష ఆదాయం సంపాదించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చింది. ఈ దిశగా మహిళలకు పలు రంగాల్లో కేంద్రం శిక్షణ ఇస్తోంది. ఈ పథకం కింద ఇప్పటికే సుమారు 3 కోట్ల మంది మహిళలు తమ కుటుంబ సగటు ఆదాయాన్ని రూ.లక్షకు పెంచుకోగలిగారు. నిర్దేశిత సమయానికంటే ముందే ప్రభుత్వం ఈ లక్ష్యాన్ని చేరుకుంది. ఈ నేపథ్యంలో లఖ్‌పతీ దీదీల సంఖ్యను 2029 మార్చ్ నాటికి తొమ్మిది కోట్లకు చేర్చేలా కొత్త లక్ష్యాన్ని ప్రధాని నిర్దేశిరచారు. ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు.

## హైదరాబాద్‌పైనా కాషాయ జెండా ఎగరేస్తాం: బండి

(మొదటి పేజీ తరువాయి)

డివిజన్లను కైవసం చేసుకుంది. దీనిపై కరీంనగర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. తెలంగాణలో తొలిసారి కరీంనగర్ కార్పొరేషన్‌పై కాషాయ జెండా ఎగరేశామని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు పట్టించుకో లేదన్నారు. కాంగ్రెస్‌తో సంసారం చేస్తూ బీఆర్ఎస్‌కు కన్ను కొడుతున్న ఎంఐఎంను ప్రజలు చెంప చెళ్లుమన్పించారని చెప్పారు. అవినీతి, అక్రమాలకు తావు లేకుండా కరీంనగర్‌ను అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు.

## మున్సిపోల్స్‌లో భారీ విజయం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజలు సంతృప్తిగా ఉన్నారు కాబట్టే.. కాంగ్రెస్‌కి ఘన విజయం కట్టబెట్టారని ప్రియాంక గాంధీకి తెలియజేశారు సీఎం రేవంత్.

## ప్రభుత్వంపై విశ్వాసం నింపిన ఫలితాలు

(మొదటి పేజీ తరువాయి)

కార్పొరేషన్లో మత విద్వేషాలు రెచ్చగొట్టి బిజెపి, ఎంఐఎం పార్టీలు లబ్ధిపొందాయని అన్నారు.సీఎం రేవంత్, మంత్రులు కలిసి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలిస్తున్నామని అన్నారు. సన్నబియ్యం, ఉచిత బస్సు, కరెంట్ ప్రజలకు అందుతున్నాయని..వచ్చే జీహెచ్‌ఎంసి ఎన్నికల్లోనూ గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో జరిగే ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లో కూడా గెలుస్తాంమని అన్నారు.వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో గెలిచి రెండో సారి అధికారంలోకి వస్తామని..నిజమాబాద్ కార్పొరేషన్ లో 28 సీట్లు గెలుస్తామని ఆశించాం.. కానీ అలా జరగలేదని అన్నారు. ఎన్నికల్లో ఎంఐఎంకి దూరంగా ఉన్నామని.. అభివృద్ధి కోసం ఏదయినా కఠిన నిర్ణయం తీసుకుంటామని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంపై పెరుగుతున్న వ్యతిరేకత

- మున్సిపల్ ఫలితాలే ఇందుకు నిదర్శనం
- ఫలితాలపై హరీష్ రావు వ్యాఖ్య



**హైదరాబాద్,ఫిబ్రవరి 13 :** ముఖ్యమంత్రి, మంత్రులు సహా యావత్ ప్రభుత్వ యంత్రాంగం ఒక్కటై కొట్లాడినా మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపును అడ్డుకోలేకపోయారని పార్టీ నేత హరీస్ రావు అన్నారు. అధికార దుర్వినియోగం, డబ్బు రాజకీయాలు, బెదిరింపులు అన్నింటినీ తట్టుకుని గెలిచిన బీఆర్ఎస్ అభ్యర్థుల విజయం కాంగ్రెస్ అప్రజాస్వామిక పాలనకు చెంపపెట్టు అని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దాదాపు 700 పైగా వార్డుల్లో బీఆర్ఎస్ గెలుపు సాధించడం యాదృచ్ఛికం కాదన్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వంపై రోజురోజుకూ పెరుగుతున్న ప్రజావ్యతిరేకతకు నిలువెత్తు నిదర్శనం అని పేర్కొన్నారు. పల్లె, పట్టణం తేడా లేకుండా రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి మందగించింది. ఎన్నికల హామీలు గాలిలో కలిసిపోయాయి. సంక్షేమ పథకాలు అటకెక్కాయి. అందువల్లనే పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో అధికార పార్టీకి ఓటు అనే కొరడాతో ప్రజలు బుద్ధి చెప్పారు. కాంగ్రెస్‌ను గద్దె దించే శక్తి ఒక్క బీఆర్ఎస్ కు మాత్రమే ఉందని, భవిష్యత్తులో అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే అని మొన్న పంచాయితీ ఫలితాలు, నేడు మున్సిపల్ ఫలితాలు కుండబద్దలు కొట్టి చెప్పాయన్నారు. అధికార పక్షం దౌర్జన్యాలను ఎదుర్కొని, ప్రతిపక్షంలో ఉంటూ సాధించిన ఈ ఫలితాలు బీఆర్ఎస్ పార్టీకి కొత్త ఉత్సాహాన్ని ఇస్తాయి. పాలన గాలికి వదిలి.. ఆరు గ్యారంటీలు, 420 హామీలు అమలు చేయకుండా కాలం గడుపుతున్న రేవంత్ సర్కారు భరతం పడుతూనే ఉంటం. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ ÷ఫైల్యాలను ఎండగడుతూనే ఉంటం. ప్రజల ఆశీస్సులతో తెలంగాణలో గులాబీ జెండా ఎగురేసేందుకు నిర్విరామ పోరాటం చేస్తూనే ఉంటామన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ అక్రమాలు, దౌర్జన్యాలకు ఎదురొడ్డి కార్పొరేటర్లు, కౌన్సిలర్లుగా గెలిచి సత్తా చాటిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా సైనికులందరికి హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు.

## కోటగుళ్ళకు రూ.80 వేలతో నాగేంద్ర సహిత అర్ధనారీశ్వర తొడుగు బహుకరణ





**గణపురం ప్రతినిధి ఫిబ్రవరి 13 (పీపుల్స్ న్యూస్)**ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ కు ములుగు జిల్లా వెంకటాపురం మండలానికి చెందిన తౌటిరెడ్డి భాస్కర్ రెడ్డి స్వర్ణలత దంపతులు ఆలయానికి నాగేంద్ర సహిత అర్ధనారీశ్వర తొడుగును రూ 80 వేలతో శుక్రవారం బహుకరించారు. ఈ సందర్భం గా భాస్కర్ రెడ్డి స్వర్ణలత దంపతులు స్వామివారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించి పట్టు వస్త్రాలను సమర్పించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయానికి అర్ధనారీశ్వర తొడుగును బహూకరించిన భాస్కర్ రెడ్డి, స్వర్ణలత దంపతులకు కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో నగరంపల్లి మాజీ సర్పంచ్ మాదాడి సత్యలక్ష్మి నారాయణరెడ్డి, బైరెడ్డి మహేందర్ రెడ్డి ,రమాదేవి, కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి శైలజ దంపతులు పాల్గొన్నారు.

## హస్తం హవా... 56వ డివిజన్‌లో ఘన విజయం!

**ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ అభ్యర్థుల జైత్రయాత్ర**
**"కష్టానికి ఫలితం... నమ్మకానికి నిదర్శనం" అంటూ విజయం సంబరాలు**



**రామగుండం, ఫిబ్రవరి 13 (పీపుల్స్ న్యూస్)**రామగుండం కార్పొరేషన్ ఎన్నికల్లో 56వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఘన విజయాన్ని సొంతం చేసుకున్నారు. ఓటర్ల విశ్వాసం, నాయకత్వంపై నమ్మకం మరోసారి స్పష్టమైంది. భారీ మెజార్టీతో గెలుపొందిన అభ్యర్థులకు కార్యకర్తలు, అభిమానులు పూలమాలలతో అభినందనలు తెలిపారు.ప్రజల నమ్మకమే విజయ రహస్యం ఎన్నికల ప్రచారంలో ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన అజెండాగా తీసుకున్న కాంగ్రెస్ అభ్యర్థులు ఇంటింటికీ తిరిగి ఓటర్ల మద్దతు సంపాదించారు. అభివృద్ధి హామీలతో పాటు, అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధులుగా పనిచేస్తామని ఇచ్చిన మాట ప్రజల్లో విశ్వాసాన్ని పెంచింది.హస్తం జెండా ఎగిరిన 56వ డివిజన్,డివిజన్‌లో ప్రారంభం నుంచి ఉత్కంఠ భరితంగా సాగిన పోటీకి తెరపడింది. చివరికి కాంగ్రెస్ అభ్యర్థులు స్పష్టమైన ఆధిక్యంతో విజయం సాధించారు. గెలుపు అనంతరం దేవాలయ దర్శనం చేసి కృతజ్ఞతలు తెలిపారు.సంబరాల్లో మునిగిన కార్యకర్తలు విజయవార్త వెలువడగానే కార్యకర్తలు బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. "ప్రజల కోసం పని చేస్తే గెలుపు ఖాయం" అని నాయకులు పేర్కొన్నారు.అభివృద్ధే లక్ష్యం,గెలుపు అనంతరం మాట్లాడుతూ అభ్యర్థులు, "56వ డివిజన్ అభివృద్ధి మా ప్రథమ కర్తవ్యం. తాగునీరు, డ్రైనేజ్, రోడ్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం. ప్రతి ఇంటి అభ్యున్నతే మా లక్ష్యం" అని తెలిపారు.

## 28వ డివిజన్‌లో గులాబీ జెండా ఎగురేసిన ధారంగుల కుమార్


**ప్రజల విశ్వాసమే విజయ రహస్యం**
**బీఆర్ఎస్ అభ్యర్థికి ఘన విజయం**



**రామగుండం, ఫిబ్రవరి 13 (పీపుల్స్ న్యూస్)**రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్‌లో ఉత్కంఠభరితంగా సాగిన పోరులో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ధారంగుల కుమార్ ఘన విజయం సాధించారు. ప్రజల ఆశీస్సులు, కఠిన శ్రమ, పక్కా ప్రణాళికల ఫలితంగా ఆయన విజయకేతనం ఎగురవేశారు. సేవా తపనకు ప్రజల మద్దతు ఎన్నికల ప్రచారంలో ఇంటింటికీ తిరిగి ప్రజా సమస్యలను తెలుసుకున్న కుమార్, అభివృద్ధే తన లక్ష్యమని స్పష్టం చేశారు. నీటి సమస్య, డ్రైనేజ్, రోడ్ల అభివృద్ధి, వీధి దీపాల ఏర్పాటు వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఆయన వినయపూర్వక వైఖరి ఓటర్లను ఆకట్టుకుంది. గులాబీ శ్రేణుల్లో ఆనందోత్సాహం విజయ వార్త వెలువడగానే పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నాయి. గులాబీ జెండాలు ఎగురవేసి, పటాకులు పేల్చి, మిఠాయిలు పంచుకున్నారు. "ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను, ప్రతి ఇంటి సమస్య నా బాధ్యత" అని ధారంగుల కుమార్ అన్నారు. అభివృద్ధి దిశగా అడుగులు డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని, ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు, మహిళల సాధికారత, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని పేర్కొన్నారు.

# ఆరవ డివిజన్‌లో 'కారు ఘన విజయం...!!

**శ్యామని--రమేష్ ఘన విజయం...**
**అభివృద్ధి పథంలో ముందడుగు!**





**రామగుండం, ఫిబ్రవరి 13 (పీపుల్స్ న్యూస్)**రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఆరవ డివిజన్‌లో టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శ్యామని--రమేష్ ఘనవిజయం సాధించారు. ఉత్కంఠభరితంగా సాగిన ఓట్ల లెక్కింపులో మొదటి నుంచే ఆధిక్యం కనబరిచిన ఈ జంట, ప్రత్యర్థులపై స్పష్టమైన మెజారిటీతో విజయం కైవసం చేసుకున్నారు.ప్రచార దశలోనే ఇంటింటికి చేరుకుని ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కార హామీలు ఇచ్చిన శ్యామణి--రమేష్‌కు ఓటర్లు అండగా నిలిచారు. డివిజన్‌లో తాగునీరు, డ్రైనేజ్,రోడ్లు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధే తమ లక్ష్యమని వారు స్పష్టం చేశారు. "ప్రజల నమ్మకమే మా బలం... ఇచ్చిన ప్రతి మాట నిలబెడతాం" అని విజయం అనంతరం తెలిపారు.విజయ వార్త వెలువడగానే కార్యకర్తలు, అభిమానులు సంబరాలు జరుపుకున్నారు. పటాకులు కాల్చి, స్వీట్లు పంచుతూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ విజయాన్ని డివిజన్ ప్రజలకు అంకితం చేస్తూ, సమగ్ర అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని శ్యామణి--రమేష్ హామీ ఇచ్చారు.ఆరవ డివిజన్‌లో ఈ ఫలితం రాబోయే రోజుల్లో నగర రాజకీయ సమీకరణాలపై ప్రభావం చూపనుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పారదర్శక పాలన అందిస్తామని నూతన కార్పొరేటర్ స్పష్టం చేశారు.

# 23వ డివిజన్‌లో 'హస్తం' ఘనవిజయం...

**భేంద్రం సునీత రాజిరెడ్డి విజయకేతనం...**
**ప్రజల ఆశీస్సులతో కార్పొరేటర్‌గా అద్భుత గెలుపు**



**రామగుండం, ఫిబ్రవరి 13: (పీపుల్స్ న్యూస్):**రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 23వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భేంద్రం సునీత రాజిరెడ్డి ఘనవిజయం సాధించారు. ప్రజల ఆశీర్వాదం, మహిళల మద్దతు, యువత ఉత్సాహంతో ఆమె విజయకేతనం ఎగరవేశారు. పోలింగ్ రోజునుంచే డివిజన్‌లో 'హస్తం'గాలి స్పష్టంగా కనిపించగా,ఫలితాల్లో అదే ప్రతిఫలించింది.ప్రజా సమస్యలే అజెండా... అభివృద్ధే లక్ష్యం ప్రచార దశలోనే భేంద్రం సునీత రాజిరెడ్డి డివిజన్‌లోని తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, స్ట్రీట్‌లైట్లు వంటి ప్రాథమిక సమస్యలపై దృష్టి సారించారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కట్టుబడి ఉంటానని హామీ ఇచ్చారు. ఆమె సరళమైన వైఖరి, అందరితో కలిసిపోవడం ఓటర్లను ఆకట్టుకుంది.మహిళల అండ... యువత మద్దతు,ఈ ఎన్నికల్లో మహిళలు పెద్ద ఎత్తున ఆమెకు మద్దతుగా నిలిచారు. ప్రచార సభల్లో మహిళల హాజరు, యువత పాల్గొనడం గమనార్హం. డివిజన్ అభివృద్ధి కోసం సునీత రాజిరెడ్డి ముందుండాలని స్థానికులు స్పష్టంగా అభిప్రాయపడ్డారు భావోద్వేగ క్షణాలు... కృతజ్ఞతల వెల్లువ,విజయం ఖరారైన వెంటనే సునీత రాజిరెడ్డి దేవుడికి నమస్కరించి, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. "ఈ గెలుపు నా వ్యక్తిగత విజయం కాదు... ఇది 23వ డివిజన్ ప్రజల గెలుపు" అని ఆమె భావోద్వేగంగా అన్నారు. తనపై నమ్మకం ఉంచిన ప్రతి ఒక్కరికీ రుణపడి ఉంటానని పేర్కొన్నారు.అభివృద్ధి పథంలో 23వ డివిజన్ కార్పొరేటర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దే దిశగా కృషి చేస్తానని ఆమె స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలను సమర్థంగా అమలు చేసి ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూర్చేందుకు కట్టుబడి ఉంటానని తెలిపారు.మొత్తంగా...23వ డివిజన్‌లో భేంద్రం సునీత రాజిరెడ్డి విజయం కాంగ్రెస్ పార్టీకి ఉత్సాహాన్నిచ్చింది. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుని అభివృద్ధి దిశగా ముందడుగు వేయాలని స్థానికులు ఆకాంక్షిస్తున్నారు.

# ప్రజల ఆశీర్వాదంతో 29 వ డివిజన్‌లో చరిత్రాత్మక విజయం..

**కార్పొరేటర్ గా ఘన విజయం సాధించిన నిమ్మరాజుల రజిని రవి**
**ఏ పోరాటం వృథా కాదు... ప్రజల గుర్తింపే నిజమైన గెలుపు!**
**భూ పోరాట యోధుడి కుటుంబానికి ప్రజల ఘన గౌరవం!**






**రామగుండం ఫిబ్రవరి 13 (పీపుల్స్ న్యూస్)** 29 వ డివిజన్ ప్రజలు ఇచ్చిన తీర్పు కేవలం ఒక రాజకీయ విజయం కాదు... అది ఒక కుటుంబ పోరాట చరిత్రకు ప్రజలు ఇచ్చిన గౌరవ వందనం. బీఆర్ఎస్ పార్టీ తరఫున 29 వ డివిజన్ కార్పొరేటర్‌గా నిమ్మరాజుల రజిని రవి ఘన విజయం సాధించడం వెనుక ఒక దీర్ఘ పోరాట గాథ దాగి ఉంది. 1980 లలో ప్రారంభమైన ఉద్యమ బాట1980 దశకంలో లింగాపూర్ గ్రామంలో దోపిడీ వర్గాలకు, కుల అహంకారుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడిన ప్రముఖ నాయకుల్లో నిమ్మరాజుల కొమురయ్య ఒకరు. ఆయన సిపిఐ (ఎమ్మెల్) న్యూ డెమోక్రసీ (ప్రజాపంథ) నాయకుడిగా, బొజ్జ బిక్షమయ్య, పెండ్యాల నారాయణ, కోడిపుంజుల నారాయణ (కె ఆర్)ల నాయకత్వంలో భూ పోరాటాలకు శ్రీకారం చుట్టారు.గ్రామంలోని దొరల పట్టు భూములను స్వాధీనం చేసి, నిరుపేదలకు సుమారు 5 ఎకరాల భూమిని పంచిపెట్టడం ఆయన ఉద్యమ జీవితం లో అత్యంత ప్రాధాన్యమైన ఘట్టంగా నిలిచింది. బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచి నిస్వార్థ నాయకుడిగా గుర్తింపు పొందారు.1995 లో ఓటమి... 2026 లో ప్రజల సమాధానం,1995 లో లింగాపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో నిమ్మరాజుల కొమురయ్య అతి స్వల్ప మెజార్టీతో ఓడిపోయారు. ఆ సమయంలో కుల అహంకారాలు, పెత్తందారుల ప్రభావం రాజకీయంగా స్పష్టంగా కనిపించింది.అయితే, కాలం మారింది... పరిస్థితులు మారాయి... కానీ పోరాట స్ఫూర్తి మాత్రం నిలిచింది.2026 లో అదే గ్రామ ప్రజలు, అదే ప్రాంత ప్రజలు నిమ్మరాజుల కుటుంబ సభ్యురాలు నిమ్మరాజుల రజిని రవిని 29 వ డివిజన్ కార్పొరేటర్‌గా గెలిపించడం ద్వారా గతానికి సమాధానం చెప్పారు. "ఏ పోరాటం వృథా కాదు" ప్రజల తీర్పే నిదర్శనం,ఈ విజయం కేవలం రాజకీయ గెలుపు కాదు. ఇది ఒక సిద్ధాంతానికి, ఒక కుటుంబం చేసిన త్యాగాలకు, ఒక తరం పోరాటానికి ప్రజలు ఇచ్చిన గౌరవం."ఏ పోరాటం వృథా కాదు... ప్రజలు తప్పకుండా గుర్తిస్తారు" అన్న నమ్మకానికి లింగాపూర్ గ్రామ ప్రజల తీర్పే నిదర్శనం. ప్రజలకు పేరుపేరునా నిమ్మ రాజుల కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు. అలాగే 29 వ డివిజన్ ప్రజలందరికీ, లింగాపూర్ గ్రామ ప్రజలందరికీ నిమ్మరాజుల కుటుంబం పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతోంది. గత అన్యాయాలకు ప్రజాస్వామ్య పద్ధతిలో ఇచ్చిన ఈ "రిటర్న్ గిఫ్ట్" రాజకీయ చరిత్రలో ఒక ప్రత్యేక ఘట్టంగా నిలిచిపోతుందని పలువురు చర్చించుకుంటున్నారు.

# ఒకే కుటుంబం -- డబుల్ విక్టరీ..!



**రామగుండం కార్పొరేషన్‌లో భార్యాభర్తల సంచలన గెలుపు**
**58, 60 డివిజన్లలో బీఆర్ఎస్ జెండా ఎగురవేసిన మేకల సమ్మయ్య యాదవ్ -- మేకల శారద**
**తమ్ముడు అబ్బాస్ సహకారంతో 60 వ డివిజన్‌లో ఘన విజయం**





**గోదావరిఖని ఫిబ్రవరి 13 (పీపుల్స్ న్యూస్):**రామగుండం కార్పొరేషన్ ఎన్నికల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన భార్యాభర్తలు వేర్వేరు డివిజన్లలో విజయం సాధించడం స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. 58 వ డివిజన్ నుంచి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన మేకల సమ్మయ్య యాదవ్ ఘన విజయం సాధించగా, 60వ డివిజన్‌లో అదే పార్టీ తరఫున పోటీ చేసిన ఆయన భార్య మేకల శారద కూడా ప్రజల విశ్వాసాన్ని అందుకుని గెలుపొందారు. ఇద్దరూ తమ తమ డివిజన్లలో విస్తృత ప్రచారం నిర్వహించి, స్థానిక సమస్యల పరిష్కారాన్ని ప్రధాన అజెండాగా తీసుకున్నారు. తాగునీరు, డ్రైనేజీ, రహదారుల అభివృద్ధి, కాలనీల మౌలిక సదుపాయాల పెంపుపై హామీలు ఇచ్చి ఓటర్ల మద్దతు సాధించినట్లు తెలిపారు.ప్రత్యేకంగా 60 వ డివిజన్‌లో మేకల శారద విజయానికి సమ్మయ్య తమ్ముడు అబ్బాస్ సమర్థవంతమైన ప్రచారం నిర్వహించడం కీలకంగా మారింది. కుటుంబ సభ్యుల సమన్వయం, కేడర్ కృషి కలిసి ఘన విజయానికి దోహదపడ్డాయని స్థానికులు చెబుతున్నారు. భార్యాభర్తలు ఒకేసారి కార్పొరేషన్‌లో అడుగుపెట్టడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. డబుల్ విక్టరీతో వారి కుటుంబ సభ్యులు, అభిమానులు సంబరాలు జరుపుకున్నారు. మేకల సమ్మయ్య శారద దంపతులు మాట్లాడుతూ, "రెండు డివిజన్ల అభివృద్ధికి సమన్వయంతో పని చేస్తాం. ప్రజల విశ్వాసానికి తగిన విధంగా సేవ చేస్తాం" అని తెలిపారు. ఈ డబుల్ విక్టరీతో రామగుండం రాజకీయాల్లో కొత్త అధ్యాయం ప్రారంభమైనట్లు విశ్లేషకులు,అభిప్రాయపడుతున్నారు.

# రామగుండం కార్పొరేషన్ లో హస్తం జయభేరి..

## 60 డివిజన్లో 38 స్థానాలు కైవసం,, నగర రాజకీయ దిశను మార్చిన ప్రజా తీర్పు




**రామగుండం, ఫిబ్రవరి 13 (పీపుల్స్ న్యూస్)** :రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు శుక్రవారం ఉత్కంఠభరిత వాతావరణంలో వెలువడ్డాయి. ఉదయం నుంచే కౌంటింగ్ కేంద్రాల వద్ద అభ్యర్థులు, పార్టీ శ్రేణులు, మద్దతుదారులు ఉత్కంఠగా ఫలితాల కోసం ఎదురుచూశారు. ప్రతి రౌండ్ ఫలితంతో పరిస్థితి మారుతూ, చివరకు కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన ఆధిక్యంతో విజయం సాధించింది.మొత్తం 60 డివిజన్లు కలిగిన రామగుండం కార్పొరేషన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ 38 డివిజన్లను గెలుచుకుని అఖండ విజయాన్ని నమోదు చేసింది. బీఆర్ఎస్ పార్టీ 13 స్థానాలతో రెండో స్థానంలో నిలిచింది. ఏఐఎఫ్‌బీ 6 డివిజన్లలో గెలుపొందగా, బీజేపీ, సీపీఐ, స్వతంత్రులు ఒక్కో డివిజన్ చొప్పున విజయం సాధించారు.ఫలితాల ప్రకటనతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. నగరంలోని పలు ప్రాంతాల్లో కార్యకర్తలు పటాకులు పేల్చి, మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. మరోవైపు ఇతర పార్టీల నేతలు ఫలితాలను విశ్లేషిస్తూ భవిష్యత్ కార్యాచరణపై దృష్టి సారించారు.ప్రజలు అభివృద్ధి, పారదర్శక పాలనకు మద్దతు తెలిపారని కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు. నగర అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని గెలిచిన అభ్యర్థులు వెల్లడించారు.రామగుండం కార్పొరేషన్ ఎన్నికలు ఈసారి రాజకీయంగా ఉత్కంఠభరితంగా సాగగా, తుది ఫలితాలు నగర రాజకీయ దిశను స్పష్టంగా నిర్ధేశించాయి.

గెలుపొందిన వారి వివరాలు.

1)వ డివిజన్ – మడిపెల్లి విజయ( కాంగ్రెస్ పార్టీ) ఏకగ్రీవం.
2)వ డివిజన్ – వెంగల బాపు ( కాంగ్రెస్ పార్టీ)
3)వ డివిజన్ – వడ్లూరి రవి(ఏఐఎఫ్ బి)
4)వ డివిజన్ – కంకణాల మౌనిక( కాంగ్రెస్ పార్టీ)
5)వ డివిజన్ – మాటూరి సత్యప్రసాద్( కాంగ్రెస్ పార్టీ).
6)వ డివిజన్ – అవుల శ్యామమణి (బీఆర్ఎస్)
7)వ డివిజన్ – వేగోలపు రమాదేవి– (కాంగ్రెస్ పార్టీ)
8)వ డివిజన్ – పుష్పలత(ఏఐ ఎఫ్ బి)
9)వ డివిజన్ – తాళ్లపల్లి యుగేందర్, (కాంగ్రెస్ పార్టీ)
10)వ డివిజన్ – అడ్డాల గట్టయ్య(బీఆర్ఎస్).
11)వ డివిజన్ – కారెంగుల రమ్య(ఏ ఐ ఎఫ్ బి).
12)వ డివిజన్ – షేక్ బాబుమీయా(కాంగ్రెస్ పార్టీ)
13)వ డివిజన్ – చుక్కల లావణ్య ( కాంగ్రెస్ పార్టీ).
14)వ డివిజన్ – బాదావత్ శంకర్ నాయక్(కాంగ్రెస్ పార్టీ)
15)వ డివిజన్ – బుర్ర శశికళ ( బీఆర్ఎస్).
16)వ డివిజన్ – మందల రమ ( బీఆర్ఎస్).
17(వ డివిజన్ – అనుము స్వరూప ( కాంగ్రెస్ పార్టీ).
18)వ డివిజన్ – దేవనపల్లి చక్రపాణి ( కాంగ్రెస్ పార్టీ)
19)వ డివిజన్ – మారెల్లి సుశీల ( కాంగ్రెస్ పార్టీ).
20)వ డివిజన్ – తాళ్ల చిన్న రాజయ్య (బీఆర్ఎస్)
21)వ డివిజన్ – కందుల స్వరూప ( కాంగ్రెస్ పార్టీ)
22)వ డివిజన్ – కన్నూరి భాగ్య లక్ష్మి (కాంగ్రెస్ పార్టీ).
23)వ డివిజన్ – బెంద్రం సునీత (కాంగ్రెస్ పార్టీ)
24)వ డివిజన్ – కొలని కవిత ( కాంగ్రెస్ పార్టీ).
25)వ డివిజన్ – సిరిశెట్టి సతీష్ ( కాంగ్రెస్ పార్టీ).
26)వ డివిజన్ – బాదావత్ నర్సమ్మ(బీఆర్ఎస్).
27)వ డివిజన్ – అయేషాఖానం(స్వతంత్ర)
28)వ డివిజన్ – దారంగుల కుమార్ (బీఆర్ఎస్)
29)వ డివిజన్ – నిమ్మరాజుల రజని(బీఆర్ఎస్)
30)వ డివిజన్ – ఇసంపల్లి అంజయ్య(కాంగ్రెస్ పార్టీ).
31)వ డివిజన్ – షాహేదా ( కాంగ్రెస్ పార్టీ).
32)వ డివిజన్ – తోట మమత(బిజెపి)
33)వ డివిజన్ – మేరుగు భూలక్ష్మీ( కాంగ్రెస్ పార్టీ).
34)వ డివిజన్ – స్వప్న ప్రియ ( కాంగ్రెస్ పార్టీ).
35)వ డివిజన్ – జంగపల్లి రమాదేవి ( కాంగ్రెస్ పార్టీ).
36)వ డివిజన్ – కలువల పద్మావతి (కాంగ్రెస్ పార్టీ).
37)వ డివిజన్ – ఫజల్ (కాంగ్రెస్ పార్టీ)
38)వ డివిజన్ – నెలకంటి రాము(కాంగ్రెస్ పార్టీ)
39)వ డివిజన్ – తిప్పారపు మానస– (కాంగ్రెస్ పార్టీ).
40)వ డివిజన్ – కంజాపురం జయప్రద (బీఆర్ఎస్).
41)వ డివిజన్ – మార్కపురి సూర్య (సీపీఐ).
42)వ డివిజన్ – పాతపెల్లి కావ్య(కాంగ్రెస్ పార్టీ)
43)వ డివిజన్ – దొంత శ్రీనివాస్ ( కాంగ్రెస్ పార్టీ).
44)వ డివిజన్ – కాత్రావుల దాడి రాజు(ఏ ఐ ఎఫ్ బి )
45)వ డివిజన్ – కౌంటం సతీష్ ( కాంగ్రెస్ పార్టీ).
46)వ డివిజన్ – మహంకాళి స్వామి(కాంగ్రెస్ పార్టీ)
47)వ డివిజన్ – దాసరి సాంబమూర్తి ( కాంగ్రెస్ పార్టీ).
48)వ డివిజన్ – రేణికుంట్ల నిర్మల– తిరుపతి( కాంగ్రెస్ పార్టీ)
49)వ డివిజన్ – సాగి సంతోష్ కుమార్( కాంగ్రెస్ పార్టీ)
50)వ డివిజన్ – ధూళికట్ట సతీష్(కాంగ్రెస్ పార్టీ).
51)వ డివిజన్ – అకారపు రేఖ ( బీఆర్ఎస్)
52)వ డివిజన్ – చిదురాల నాగరాజు ( ఏ ఐ ఎఫ్ బి)
53)వ డివిజన్ – గట్ల రమేష్ (కాంగ్రెస్ పార్టీ)
54)వ డివిజన్ – ముస్తఫా (కాంగ్రెస్ పార్టీ)
55)వ డివిజన్ – కర్క పద్మజ( బీఆర్ఎస్).
56)వ డివిజన్ – కొమ్మ స్వప్న ( కాంగ్రెస్ పార్టీ)
57)వ డివిజన్ – పాతపెల్లి ఎల్లయ్య( కాంగ్రెస్ పార్టీ)
58)వ డివిజన్ – మేకల సమ్మయ్య( బీఆర్ఎస్).
59)వ డివిజన్ – బాలసాని తిరుపతి గౌడ్ (ఏ ఐ ఎఫ్ బి)
60వ డివిజన్– మేకల శారద( బీఆర్ఎస్).

# వడ్డేపల్లిలో ఫార్వర్డ్ బ్లాక్ – నేరేడుచర్లలో జనసేన జయకేతనం



**వడ్డేపల్లి :** తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీలో ఫార్వర్డ్ బ్లాక్ విజయం సాధించింది. మొత్తం పది వార్డుల్లో 8 చోట్ల ఫార్వర్డ్ బ్లాక్ తరఫున బరిలోకి దిగిన అభ్యర్థులు జయకేతనం ఎగురవేశారు. కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ పార్టీ ఒక్కో స్థానాన్ని గెలుచుకున్నాయి.జనసేన పార్టీ గెలుపు : సూర్యాపేట జిల్లా నేరేడుచర్లలో జనసేన పార్టీ అభ్యర్థి జయకేతనం ఎగురవేశారు. మొత్తం 15 స్థానాలకు గానూ 9 వార్డుల్లో కాంగ్రెస్, 5 వార్డుల్లో బీఆర్ఎస్ విజయం సాదించగా, ఒక వార్డును జనసేన పార్టీ దక్కించుకుంది.

ట్రాన్స్‌జెండర్ విజయం : మరోవైపు నల్గొండ జిల్లా చిట్యాలలో ఆసక్తికరమైన ఫలితం వచ్చింది. సమాజంలో కాస్త చిన్నచూపునకు గురయ్యే ట్రాన్స్‌జెండర్ల నుంచి ఓ అభ్యర్థి మున్సిపల్ పోరులో తలపడి గెలిచారు. చిట్యాల మున్సిపాలిటిలోని ఒకటో వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా నిలిచిన సుధాకర్ అలియాస్ కావేరి విజయం సాధించారు. స్వతంత్ర అభ్యర్థి కావేరి 101 ఓట్లతో గెలుపొందారు. తనపై నమ్మకం ఉంచిన గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన కావేరి ప్రజాసమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు."నాకు మాటల్లో చెప్పలేనంత ఆనందంగా ఉంది. మా ఊరి ప్రజలు నాపై నమ్మకం ఉంచి గెలిపించినందుకు సంతోషంగా ఉన్నాను. నేను ఎప్పటికీ వాళ్లకు రుణపడి ఉం టాను. వాళ్లకు ఎటువంటి సమస్య వచ్చిన ముందుండి ఆ సమ స్యను పరిష్కరిస్తాను. నన్ను 101 ఓట్ల మెజార్టీతో గెలిపించిన ఒకటో వార్డు ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. "– సుధాకర్ అలియాస్ కావేరి, విజయం సాధించిన ట్రాన్స్‌జెం డర్.మధిరలో ఖాతా తెరిచిన టీడీపీ : ఖమ్మం జిల్లా మధిర 10వ వార్డులో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బోడేపూడి రేవతి విజయం సాధించారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పెదపూడి సుధాకర్‌పై ఆమె విజయం సాధించారు.రామాయంపేటలో భార్యాభర్తల గెలుపు : సంగారెడ్డి జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ 24, 26 వార్డుల నుంచి పోటీ చేసిన భార్యాభర్తలైన కాంగ్రెస్ అభ్యర్థులు విజయకేతనం ఎగురవేశారు.

## క్యాంపు రాజకీయాలు షురూ !

# అభ్యర్థులకు ఎస్ఈసీ హెచ్చరికలు జారీ




పురపోరులో క్యాంపు రాజకీయాలపై రాష్ట్ర ఎన్నికల సంఘం అప్రమత్తమైంది. కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, జిల్లాల ఎన్నికల అధికారులకు ఎస్ఈసీ మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ నెల 16న ఛైర్‌పర్సన్లు, మేయర్ల ఎన్నిక పూర్తయ్యే ఎన్నికల కోడ్ అమల్లోనే ఉంటుందని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ముగ్గురికి మించి కలిసి ఉండరాదని, ఎన్నికల కోడ్‌కు విరుద్ధంగా బస్సుల్లో వెళ్లరాదని తెలిపింది. ఎన్నికైన కౌన్సిలర్లు, కార్పొరేటర్లు ఎన్నికల నియమావళికి కట్టుబడి ఉంటామని డిక్లరేషన్ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది.ఇండిపెండెంట్లకు, ఇతర పార్టీల అభ్యర్థులకు గాలం : తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. ఫలితాలు వెలువడుతున్నాయి. దీంతో మున్సిపల్ ఎన్నికల్లో క్యాంపు రాజకీయాలపై రాష్ట్ర ఎన్నికల సంఘం అప్రమత్తమైంది. ఎన్నికైన కౌన్సిలర్లు, కార్పొరేటర్లు ఈ నెల 16వ తేదీ ఉదయం 11 గంటలకు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అదే రోజు మధ్యాహ్నం 12.30 గంటలకు మున్సిపాలిటీల్లో ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్, కార్పొరేషన్లలో మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక జరగనుంది. దీంతో క్యాంపు రాజకీయాలు జోరుగా సాగుతున్నాయి. విజేతలను ఆయా పార్టీలు వివిధ ప్రాంతాలకు తరలిస్తున్నారు. కౌన్సిలర్లు, కార్పొరేటర్లు చేజారకుండా రాజకీయ పార్టీలు జాగ్రత్త పడుతున్నాయి. పలు చోట్ల ఇండిపెండెంట్లకు, ఇతర పార్టీల అభ్యర్థులకు గాలం వేస్తున్నారు.విజేతలు డిక్లరేషన్ ఇవ్వాలి : ఈ పరిస్థితులపై అప్రమత్తమైన తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, జిల్లాల ఎన్నికల అధికారులకు మార్గదర్శకాలు జారీ చేసింది. నిఘా, తనిఖీల బృందాలను మరింత అప్రమత్తం చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ నెల 16న ఛైర్‌పర్సన్లు, మేయర్ల ఎన్నికలు ముగిసే వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని ఎస్ఈసీ స్పష్టం చేసింది. ఎన్నిక ధ్రువపత్రం స్వయంగా విజేతలకే అందచేయాలని తెలిపింది. ఎన్నికల కోడ్‌కు కట్టుబడి ఉంటామని విజేతలు డిక్లరేషన్ ఇవ్వాలని ఆదేశించింది. డిక్లరేషన్ నమూనాను ఎన్నికల అధికారులకు ఎస్ఈసీ పంపించిందికోడ్ ఉల్లంఘిస్తే విజేతలపై చర్యలు : బీఎన్ఎస్ఎస్ 163 సెక్షన్ అమలులో ఉంటుందని ముగ్గురికి మించి గుంపుగా ఉండరాదని రాష్ట్ర ఎన్నికల సంఘం తెలిపింది. ముందస్తు అనుమతి లేకుండా ఎన్నికల కోడ్ ఉల్లంఘించేలా ప్రైవేట్, టూరిస్టు బస్సుల్లో వెళ్లవద్దని పేర్కొంది. ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన విజేతలు, పార్టీలకు వెంటనే నోటీసు ఇవ్వాలని జిల్లాల అధికారులను ఎస్ఈసీ ఆదేశించింది. కోడ్ ఉల్లంఘిస్తే డిక్లరేషన్, ఎన్నికల నిబంధనల మేరకు విజేతలపై చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. నివేదికలు పంపించాలని ఎస్ఈసీ తెలిపింది.

# విజయోత్సాహంలో దైవ దర్శనం...

### 43వ డివిజన్ కార్పొరేటర్ దొంత శ్రీనివాస్ ప్రత్యేక పూజలు
### గెలుపు గర్వం కాదు... ప్రజల నమ్మకానికి కృతజ్ఞత
### మైసమ్మ తల్లి సన్నిధిలో అభివృద్ధి సంకల్పం



**గోదావరిఖని, ఫిబ్రవరి 13: (పీపుల్స్ న్యూస్)**గోదావరిఖని పరిధిలో జరిగిన 43వ డివిజన్ కార్పొరేటర్ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దొంత శ్రీనివాస్ తన గెలుపును ప్రజలకు అంకితం చేస్తూ దైవ దర్శనంతో కృతజ్ఞతలు తెలియజేశారు. భారీ మెజారిటీతో విజయం సాధించిన అనంతరం, ఆయన తన సతీమణితో కలిసి ఫైవ్ ఇన్‌క్లైన్ ప్రాంతంలో నూతనంగా నిర్మితమైన మైసమ్మ తల్లి ఆలయంను సందర్శించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. డివిజన్ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ప్రాంతంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా దొంత శ్రీనివాస్ మాట్లాడుతూ,"ఈ విజయం నా వ్యక్తిగత గెలుపు కాదు... 43వ డివిజన్ ప్రజల విశ్వాసానికి వచ్చిన గౌరవం. అమ్మవారి ఆశీస్సులు, ప్రజల ఆశీర్వాదంతో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతాను. ప్రతి ఇంటి సమస్య నా బాధ్యతగా తీసుకుంటాను" అని స్పష్టం చేశారు.కార్యక్రమంలో డివిజన్ ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని, నూతన కార్పొరేటర్‌కు అభినందనలు తెలిపారు. ప్రాంతంలో విజయోత్సాహ వాతావరణం నెలకొంది.

# చిదురాల నాగరాజు విజయకేతనం..

### ప్రజల ఏకగ్రీవ మద్దతుతో నాగరాజు విజయకేతనం
### ప్రజాభిమానానికి ముద్ర, అభివృద్ధికి శ్రీకారం



**రామగుండం ఫిబ్రవరి 13 (పీపుల్స్ న్యూస్):** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 52 వ డివిజన్‌లో రాజకీయ ఉత్కంఠకు తెరపడింది. ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్న ఏఐఎఫ్‌బి పార్టీ అభ్యర్థి చిదురాల నాగరాజు ఘన విజయం సాధించి విజయకేతనం ఎగరవేశారు. ప్రచార దశ నుంచే డివిజన్ అంతటా పాద యాత్రలు, ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజలతో మమేకమైన నాగరాజు, "ప్రజల సమస్యలే నా అజెండా" అని స్పష్టంగా ప్రకటించారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుధ్యం, స్ట్రీట్ లైటింగ్, యువత ఉపాధి వంటి సమస్యలపై సమగ్ర కార్యాచరణ ప్రణాళికను ప్రజలకు వివరించడం ఆయనకు గెలుపు మార్గాన్ని సులభం చేసింది.భారీ మెజారిటీతో గెలుపు ఓట్ల లెక్కింపు ప్రారంభం నుంచే నాగరాజు ఆధిక్యంలో కొనసాగుతూ చివరకు స్పష్టమైన మెజారిటీతో విజయం సాధించారు. ప్రతి బూత్‌లోనూ అనుకూల వాతావరణం కనిపించడంతో, ఆయన గెలుపు ఖాయం అన్న అంచనాలు నిజమయ్యాయి.ప్రజలకు కృతజ్ఞతలు విజయం అనంతరం నాగరాజు మాట్లాడుతూ, "నాపై నమ్మకం ఉంచి ఆశీర్వదించిన ప్రతి ఓటరికి కృతజ్ఞతలు. 52 వ డివిజన్‌ను ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దడం నా మొదటి కర్తవ్యం. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తాను" అని తెలిపారు.యువత –– మహిళల మద్దతు కీలకం,ఈ ఎన్నికల్లో యువత, మహిళలు, వృద్ధులు అన్న తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలు నాగరాజుకు అండగా నిలిచారు. ముఖ్యంగా యువతలో ఆయనకు ఉన్న ఆదరణ స్పష్టంగా కనిపించింది. మహిళల సమస్యల పరిష్కారంపై ఇచ్చిన హామీలు కూడా గెలుపులో కీలక పాత్ర పోషించాయి. ఈ విజయంతో 52 వ డివిజన్‌లో కొత్త రాజకీయ దిశ ప్రారంభమైంది. ప్రజాభిమానాన్ని నిలబెట్టుకుని, పారదర్శక పాలనతో ముందుకు సాగుతానని నాగరాజు ధీమా వ్యక్తం చేశారు.డివిజన్ అంతటా ఇప్పుడు ఒకే నినాదం వినిపిస్తోంది,"నయా కాబిల్... నాగరాజుతోనే ఓటరు దిల్!"అని

# నా భార్య గెలుపు పవన్ కళ్యాణ్‌కు ఇదే నా గిఫ్ట్: నాగేశ్వరరావు

**నల్గొండ, ఫిబ్రవరి 13:** ఉమ్మడి నల్గొండ జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీ ఎన్నికల్లో 14వ వార్డును జనసేన పార్టీ( సొంతం చేసుకుంది. 60 ఓట్ల మెజార్టీతో జనసేన అభ్యర్థి విజయ లక్ష్మి( గెలుపొందారు. ఆమె విజయంపై భర్త నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈరోజు తన జీవితంలో మర్చిపోలేని రోజన్నారు. ఈ గెలుపు జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు గిఫ్ట్ అని అన్నారు. జనసేన అడుగులు తెలంగాణలో పడాలన్న జనసేనాని కోరికకు తామిస్తున్న బహుమతి ఇదేనని ఆయన చెప్పుకొచ్చారు.గ్రూప్ 2కు ప్రిపేర్ అవుతున్న తన భార్యను ఒప్పించి మరీ ఎన్నికల్లో నిలబెట్టానని.. తమ కష్టానికి తగిన ప్రతిఫలం దక్కిందన్నారు. తెలంగాణలో జనసేన గెలుపు ఆశ్చర్యంగా ఉన్నప్పటికీ.. దాని వెనక తమ కష్టం ఉందని చెప్పారు. తెలంగాణలో పవన్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిరంతర పోరాటం చేసినట్లు తెలిపారు. తన భార్యను గెలిపించినందుకు నేరేడుచర్ల ప్రజానీకానికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు నాగేశ్వరరావు. మరోవైపు.. మంచిర్యాల కార్పొరేషన్ 34 డివిజన్ జనసేన అభ్యర్థి సాగర్ కూడా విజయం సాధించారు.

# జనగామ మున్సిపల్‌లో హంగ్ – ఛైర్మన్ పదవి ఇస్తేనే మద్దతిస్తా : స్వతంత్ర అభ్యర్థి

**జనగామ :** మున్సిపాలిటీ ఫలితాల్లో హైడ్రామా చోటు చేసుకుంది. మొత్తం 30 వార్డుల్లో ప్రధాన పార్టీలు కాంగ్రెస్, బీఆర్?ఎస్? 13 వార్డుల చొప్పున సమానంగా గెలుచుకున్నారు. స్వతంత్రులు 2, ఇతరులు రెండు చొప్పున సత్తా చాటారు. దీంతో స్వతంత్ర అభ్యర్థులను తీసుకువెళ్లేందుకు బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు పోటా పోటీగా మోహరించడంతో ఇరు పక్షాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో ఇరు పక్షాలను పోలీసులు చెదరగొట్టారు. తనకు ఛైర్మన్ పదవి ఇస్తేనే ఏ పార్టీకైనా మద్దతు తెలుపుతానని స్వతంత్ర అభ్యర్థి మారబోయిన పాండు తెలిపారు."నలుగురు అభ్యర్థులం స్వతంత్రంగా గెలిచాం కనుక కూర్చొని ఆలోచన చేసి మున్సిపల్ ఛైర్మన్?పై నిర్ణయం తెలియచేస్తాం. క్యాంపు రాజకీయాలంటే ఇక్కడ ఎవరికి మెజార్టీ రాలేదు. ఇప్పుడు ఇండిపెండెంట్లే అత్యంత కీలకం. తుది నిర్ణయం మాదే ఉంటుంది. ఛైర్మన్? పీఠం కచ్చితంగా అడుగుతాం. అందులో తప్పేముంది. ఈరోజు మున్సిపల్? ఎన్నికల్లో నన్ను గెలిపించిన నా వార్డు ప్రజలందరికీ పాదాభివందనాలు. నేను అధికార పార్టీకి ప్రతిపక్ష పార్టీలకు గుణపాఠం చెప్పి ప్రజలు నాకు ఈ విజయాన్ని అందించారు. వారికి ఏవైతే హామీలు ఇచ్చానో అవి నెరవేర్చుతూ ఇంకా ముందుకు సాగుతాననే విశ్వాసం ఉంది" –మారబోయిన రవి, మున్సిపల్? ఎన్నికల్లో గెలిచిన స్వతంత్ర అభ్యర్థి

# కోతి నారు చెరువును కాపాడేదెవరు..?

## ఇటుక బట్టిల కాలుష్యంతో ఉక్కిరి బిక్కిరి..!

## హైడ్రా జోక్యం చేసుకోవాలంటున్న నాయకులు.







**కుత్బుల్లాపూర్ : ఫిబ్రవరి 13 (పీపుల్స్ న్యూస్)**

గాగిల్లాపూర్ సమీపంలోని కోతి నారు చెరువు కొందరి స్వార్థం కోసం బలైయిందా..! ప్రస్తుతం కళావిహీనంగా మారిన చెరువు తీవ్రమైన కాలుష్య ముప్పును ఎదుర్కొంటున్నదా.. అనే ప్రశ్నలకు స్థానిక ప్రజలే సమాధానాలు చెబుతున్నారు. ఇటుక బట్టిల నిర్వహణ వలన గాలిలో దుమ్ము, వ్యాపిస్తూ పర్యావరణానికి తీవ్ర హాని కలిగిస్తున్నాయి. దీంతో సమీప కాలనీల్లో నివసించే ప్రజలు శ్వాసకోశ సమస్యలు, కళ్ల మంటలు, అలర్జీలు వంటి ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు.ఇటుక బట్టిల నుంచి వెలువడుతున్న పొగలు నేరుగా చెరువు పరిసరాల్లోకి వ్యాపించి నీటి నాణ్యతను కూడా దెబ్బతీస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకప్పుడు స్వచ్ఛమైన నీటితో నిండిన చెరువు ఇప్పుడు మురికిగా మారి, జీవజాలానికి కూడా ప్రమాదంగా మారిందని వారు చెబుతున్నారు. కాలుష్యం కారణంగా పక్షులు, చేపలు తగ్గిపోవడం ఆందోళన కలిగిస్తోంది.ప్రభుత్వం కాలుష్యాన్ని విడుదల చేసే పరిశ్రమలను నివాస ప్రాంతాల నుంచి దూరంగా తరలించాలని నిబంధనలు ఉన్నప్పటికీ, ఇటుక బట్టిల నిర్వాహకులు వాటిని పట్టించుకోవడం లేదని



ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంబంధిత శాఖల అధికారులు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు.కోతి నారు చెరువును రక్షించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని, అక్రమంగా నడుస్తున్న ఇటుక బట్టిలను మూసివేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. చెరువును పరిరక్షించడం ద్వారా మాత్రమే భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించగలమని పర్యావరణ కార్యకర్తలు సూచిస్తున్నారు.

**ఇటుక బట్టీల వ్యవహారంలో రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం...**

గాగిల్లాపూర్ ప్రాంతంలో కొనసాగుతున్న ఇటుక బట్టీల కార్యకలాపాలపై రెవెన్యూ అధికారులు కట్టుదిట్టమైన నిఘా పెట్టాల్సిన అవసరం ఉందని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. కాలుష్యం, ఆరోగ్య సమస్యలు, చెరువుల ఆక్రమణ వంటి అనేక ఇబ్బందులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రజల సమస్యలను పరిష్కరించే బాధ్యత ఉన్న రెవెన్యూ శాఖ అధికారులు మాత్రం చర్యలు తీసుకోకుండా మౌనం వీరించారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొంతమంది అధికారులు బట్టీ నిర్వాహకులతో కుమ్మక్కై అక్రమ కార్యకలాపాలకు పరోక్షంగా సహకరిస్తున్నారనే విమర్శలు కూడా వెలువడుతున్నాయి.

ఇటుక బట్టీల నుంచి వెలువడుతున్న దుమ్ము, పొగ కారణంగా శ్వాసకోశ వ్యాధులు పెరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. పర్యావరణ నిబంధనలు ఉల్లంఘిస్తూ సాగుతున్న ఈ కార్యకలాపాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి అక్రమ బట్టీలను గుర్తించి చర్యలు తీసుకోవాలని, ప్రజల సమస్యలను పరిష్కరించేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.



# సేవాతీర్థ్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ- స్వాతంత్ర్యానంతరం తొలిసారిగా కొత్త భవనంలోకి పీఎంఓ

**న్యూఢిల్లీ:** దేశ పరిపాలన కార్యక్రమాలకు కేంద్రంగా మారనున్న సేవాతీర్థ్ భవన సముదాయాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. దీంతో పాటు పలు కీలక మంత్రిత్వ శాఖలకు సంబంధించిన కర్తవ్య భవన్ 1, 2 లను ప్రధాని మోదీ అధికారికంగా ప్రారంబి ంచారు. ఈ సముదాయంలో పీఎంవో కార్యాలయం సహా క్యాబినెట్ సెక్రటేరియట్, జాతీయ భద్రతా మండలి కార్యాలయం పనిచేయనున్నాయి.పలు కీలక నిర్ణయాలకు సంబంధించిన ఫైళ్లపై సంతకాలుసేవాతీర్థ భవనంపై పౌరులందరూ దేవుడితో సమానమనే అర్థ వచ్చేలా నాగరికో దేవ భవ వాఖ్యాన్ని అని చెక్కారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీతో పాటు కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహల్ లాల్, కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్?తో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అనంతరం మహిళలు, యువత కోసం తీసుకున్న పలు కీలక నిర్ణయాలకు సంబంధించిన ఫైళ్లపై సంతకాలు చేశారు. ముఖ్యంగా లక్?పతి దీదీ పథకంలో లబ్ధిదారుల సంఖ్యను ఆరు కోట్లకు పెంచడమే లక్ష్యంగా పీఎం రహత్? పథకంపై సంతకం చేశారు. దీంతో పాటు వ్యవసాయ మౌలిక సదుపాయల నిధిని రూ. 2లక్షల కోట్లకు పెంచే ఫైల్?పై కూడా సంతకం చేశారు.స్వాతంత్ర్యానంతరం తొలిసారిగా క్తొ భవనంలోకి పీఎంఓ కార్యాలయంఇప్పటి వరకూ కీలక నిర్ణయాలకు వేదికగా ఉన్న సౌత్‌బ్లాక్ నుంచి ప్రధాని కార్యాలయం సేవాతీర్థ్‌కు మారింది. దీంతో పాటు వివిధ ప్రాంతాల్లో ఉన్న ఇతర కార్యాలయాలను ఇక్కడికి మార్చారు. కాగా, స్వాతంత్ర్యానంతరం తొలిసారిగా




పీఎంఓ కార్యాలయం కొత్త భవనంలోకి మారడం విశేషం. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని రూ.100 ప్రత్యేక నాణెన్ని విడుదల చేశారు ప్రధానమంత్రి మోదీ. 2014లో ప్రధాని మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి వలసవాద చిహ్నాలను తొలగింపునకు చర్యలు తీసుకుంటుందని అధికారులు వెల్లడించారు.సెంట్రల్ విస్టా ప్రాజెక్టులో భాగంగా ఆధునిక భవనాలుప్రస్తుతం ఉన్న పలు మంత్రిత్వ శాఖల భవనాలు, కార్యాలయాలు పాతవి కావడంతో రోజువారీ కార్యకలాపాలకు ఇబ్బందిగా మారుతోంది. ఈక్రమంలోనే సెంట్రల్ విస్టా ప్రాజెక్టులో భాగంగా అత్యాధునిక వసతులతో కొత్త భవనాల నిర్మాణాన్ని చేపట్టారు. భవన సముదాయంలోని కర్తవ్య భవన్-1, 2లలో ఆర్థిక, రక్షణ, వైద్య, ఆరోగ్య, న్యాయ సహా పలు కీలక సాగించనున్నాయి. అత్యాధునిక సౌకర్యాలు, పటిష్ఠ భద్రత, పర్యావరణహితంగా అన్ని శాఖలను ఏకీకృతం చేస్తూ ఈ పరిపాలన భవనాల సముదాయాన్ని కేంద్రం నిర్మించింది. "ఈ ప్రారంభోత్సవం భారతదేశ పరిపాలనా పాలన నిర్మాణంలో ఒక మైలురాయిని సూచిస్తుంది. ఆధునిక, సమర్థవంతమైన, అందుబాటులో ఉండే పౌర-కేంద్రీకృత పాలనా వ్యవస్థను నిర్మించాలనే ప్రధానమంత్రి నిబద్ధతను ఇది ప్రతిబింబిస్తుంది" అని గ్రామీ గురువారం ఒక ప్రకటన తెలిపింది.వలసవాదానికి చిహ్నాలుగా ఉన్న పేర్లను తొలగింపుఇప్పటికే ప్రధానమంత్రి కార్యాలయాన్ని (గ్రామీ) సేవాతీర్థ్‌గా మార్చింది. అటు రాజ్‌భవన్ పేరుతో కొనసాగుతోన్న గవర్నర్ల అధికారిక నివాసాలను లోక్‌భవన్‌గా మార్చాలని కేంద్రం ప్రభుత్వం సూచించింది. ఈ క్రమంలోనే అన్ని రాష్ట్రాల గవర్నర్లు తమ బంగ్లాలను లోక్‌భవన్‌గా మార్చారు. వలసవాదానికి చిహ్నాలుగా ఉన్న పేర్లను తొలగించి చెబుతున్నారు. అంతకుముందు రాష్ట్రపతి భవన్ నుంచి ఇండియా గేట్ వరకు విస్తరించిన రాజ్‌పథ్ పేరును కర్తవ్యపథ్‌గా మార్చింది కేంద్ర. మొదటగా బ్రిటిష్ పాలనలో రాజ్‌పథ్‌ను కింగ్స్‌వే అని పిలిచేవారు. రేస్? కోర్స్? రోడ్?ను కూడా లోక్?కల్యాణ్? మార్గ్?గా మార్చారు. అయితే, వలసవాద ఆలోచన తీరును ప్రతిబింబించే గుర్తులను చెరిపివేయాల్సిన అవసరం ఉందని ప్రధాని, ఈ నిర్ణయం తీసుకున్నారు.

# ఎవరైనా డబ్బు ఇస్తే తీసుకోండి- కానీ ఓటు మాత్రం మాకే వేయండి

**తమిళనాడు :** టీవీకే పార్టీ అధినేత విజయ్ మరోసారి అధికార పార్టీ డీఎం కేపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. సేలంలో నిర్వహిం చిన భారీ బహిరంగ సభలో మాట్లాడిన ఆయన, రాష్ట్రంలోని టీవీకే పార్టీనే ప్రజలకు నిజమైన ప్రత్యామ్నాయమని పేర్కొన్నారు. ప్రస్తు తం ఉన్న డీఎంకే ప్రభుత్వం పూర్తిగా అదుపు తప్పిందని ఆరోపిం చారు. మహిళల భద్రత విషయంలో ప్రభుత్వం విఫలమైందని, రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించా యని విజయ్ మండిపడ్డారు. డీజీపీ నియామకం కూడా సరిగా చేయలేని పరిస్థితి ఉందని విమర్శించారు.ప్రజలను తప్పుదారి పట్టిస్తున్న స్టాలిన్!ఐదేళ్లు అధికారంలో ఉన్న తర్వాత ప్రజలను మీ కలలు చెప్పండని అడగడం ఏమిటని డీఎంకేపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. సానిటరీ వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది సహా అనేక వర్గాలు నిరసనలు చేస్తున్నప్పుడు ప్రభుత్వం ప్రజలు సంతోషంగా ఉన్నారని ఎలా చెబుతుందని ప్రశ్నించారు. ప్రజల సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం ప్రజావ్యతిరేకమని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని ఆరోపిం చారు.టీవీకే ప్రజల బలం మీదే ముందుకు సాగుతుం దంటూ!టీవీకే పార్టీ 100 శాతం స్వచ్ఛమైన శక్తి అని, అధికారం లోకి వచ్చి మంచి పాలన అందిస్తామని హామీ ఇచ్చారు. అధికార యంత్రాంగం సహకారంతో పారదర్శక పాలన అందిస్తానని స్పష్టం చేశారు. "మాకు దోచుకునే అనుభవం లేదు" అంటూ ప్రత్యర్థుల విమర్శలకు కౌంటర్ ఇచ్చారు. డీఎంకే, ఏఐఏడీఎంకే లాంటి పార్టీలు మిత్రపక్షాలపై ఆధారపడుతున్నాయని, కానీ టీవీకే ప్రజల బలం మీదే ముందుకు సాగుతుందని తెలిపారు.



తాము ఎవరిపైనా వ్యక్తిగత విద్వేషం పెట్టుకోమని, ప్రజల కోసమే రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారు.తమిళనాడులో అధికార మార్పు ఖాయంఓటర్లను ఉద్దేశించి మాట్లాడిన విజయ్, "ఎవరైౖ డబ్బు ఇస్తే తీసుకోండి, అది మీదే, కానీ ఓటు మాత్రం టీవీకే గుర్తు విజల్?కే వేయండి" అంటూ పిలుపునిచ్చారు. ఇకపై తమిళనాడులో డబ్బుకు ఓట్లు కొనడం జరగదని ధీమా వ్యక్తం చేశారు. "ఫ్యాన్స్, ప్రజల కోసం రాజకీయాల్లోకి రావడం తప్పేనా?" అని ప్రశ్నించిన ఆయన, తనపై వచ్చే విమర్శలను తిప్పికొట్టారు. తమిళనాడు తన తల్లి భూమి, ఎనిమిది కోట్ల ప్రజలు తన కుటుంబమని భావోద్వేగంగా పేర్కొన్నారు. సేలం సభతో టీవీకే శక్తి ప్రజలకు తెలిసిందని, త్వరలోనే అధికార మార్పు ఖాయమని విజయ్ విశ్వాసం వ్యక్తం చేశారు.స్టాలిన్?ను ప్రశ్నించిన విజయ్‌మరోవైపు, కళైంజర్ మహిళా హక్కుల పథకం హక్కుల పథకం కింద ముందస్తు జమతోపాటు స్టాలిన్ రూ.2,000 వేసవి ప్రత్యేక ప్యాకేజీ ప్రకటనపై విజయ్ స్పందించరు. మహిళల్లో తన పార్టీకి పెరుగుతున్న మద్దతు కారణంగానే స్టాలిన్ ఆ నిర్ణయం తీసుకున్నారని వ్యాఖ్యానించారు. సాధారణంగా ప్రతి నెల 15వ తేదీన జమ అయ్యే గ్రాంట్‌ను 13వ తేదీన ఎందుకు ప్రకటించి జమ చేస్తారని, అకస్మాత్తుగా సమ్మర్ స్పెషల్ ప్యాకేజీ ఎందుకు ప్రవేశపెట్టారని అడిగారు."కొత్త సమ్మర్ ప్రత్యేక ప్యాకేజీ రూ. 2000 అని అకస్మాత్తుగా ఎలా ప్రకటించారు? ఈ సంవత్సరం మాత్రమే వేసవి వస్తుందా ఏమిటి? సాధారణంగా ప్రతి నెల 15వ తేదీన జమ అయ్యే మహిళల హక్కుల మొత్తాన్ని, ఈరోజు ప్రత్యేకంగా 13వ తేదీన ఎందుకు జమ చేసి ప్రకటిస్తున్నారు?" అని ఆయన ప్రశ్నించారు. ఆ ప్రకటన వెనుక అసలు కారణం తన పార్టీకి పెరుగుతున్న ప్రజా స్పందన, ముఖ్యంగా మహిళల్లో ఉన్న ఆదరణ అని విజయ్ ఆరోపించారు.టీవీకేలో మహిళల్లో ఉన్న మద్దతు డీఎంకేలో భయాన్ని సృష్టించాయని విజయ్ పేర్కొన్నారు. "విజిల్ గుర్తుకు మహిళలు పెద్ద ఎత్తున చప్పట్లు కొట్టడం వల్ల భయం కలిగినట్లు ఉంది. వారిలో భయాన్ని నింపడమే మన గొప్ప విజయం. అంతేనా? బలవంతం వల్ల వారిని మంచి చేసేలా చేసే శక్తిమంతమైన రాజకీయ శక్తి కూడా మనమే. అంతేనా?" అని ఆయన ప్రశ్నించారు. డీఎంకేకు టీవీకే ప్రధాన ప్రత్యర్థిగా అవతరించిందని, ప్రభుత్వాన్ని చర్య తీసుకునేలా బలవంతం చేయగల ప్రజాశక్తి తన పార్టీ అని చెప్పారు.

# 'పెద్ద అబద్ధాల కోరు- ఎప్పుడూ దేశ వ్యతిరేక వ్యాఖ్యలే'- రాహుల్‌పై కేంద్రమంత్రులు ఫైర్

**న్యూఢిల్లీ:** భారత్-- అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందం దేశ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ప్రధాని నరేంద్ర మోదీ రైతు వ్యతిరేకి అని, ఆ ఒప్పందం ద్వారా దేశ ప్రయోజనాలను అమెరికాకు అప్పగిస్తున్నారని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలను కేంద్ర మంత్రులు ఘాటుగా ఖండించారు. రైతులను తప్పుదారి పట్టించే ప్రయత్నమేనని మండిపడ్డారు.డొనాల్డ్ ట్ర ప్రభావంతోనే ఒప్పందమా?రాహుల్ విడుదల చేసిన వీడియో సందేశంలో వాణిజ్య ఒప్పందం వల్ల దేశీయ రైతులు నష్టపోతారని, విదేశీ కంపెనీలకు లాభం చేకూరుతుందని ఆరోపించారు. ప్రధాని మోదీ రైతుల కంటే అమెరికా ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తున్నారని విమర్శించారు. అంతే కాకుండా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభావంతోనే ఈ ఒప్పందం కుదిరిందని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమయ్యాయి.రాహుల్ గాంధీ అబద్ధాల కోరు: పీయూష్ గోయల్?ఈ ఆరోపణలకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ కౌంటర్ ఇచ్చారు. ఎక్స్ వేదికగా వీడియో విడుదల చేసిన ఆయన, రాహుల్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. "రాహుల్ గాంధీ అబద్ధాల కోరు. నిరాధార ఆరోపణలు చేయడంలో అన్ని హద్దులు దాటారు. రైతులను రెచ్చగొట్టేలా నకిలీ కథనాలు ప్రచారం చేస్తున్నారు" అని



ఆరోపించారు. దేశాన్ని బలంగా, సంపన్నంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం పని చేస్తోందని, ఇలాంటి తప్పుడు ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టడం సరికాదని అన్నారు.రైతుల ప్రయోజనాలకు ఎలాంటి నష్టం జరగదు!ఈ ఒప్పందంలో రైతుల ప్రయోజనాలకు ఎలాంటి నష్టం జరగదని గోయల్ స్పష్టం చేశారు. గోధుమలు, బియ్యం, మిల్లెట్లు, సోయాబీన్, మొక్కజొన్న, మసాలాలు, ఆలుగడ్డలు వంటి ప్రధాన పంటలకు పూర్తి రక్షణ కల్పించామని తెలిపారు. ఆపిల్ వంటి పండ్ల ఉత్పత్తిదారుల ప్రయోజనాలను కూడా కాపాడినట్లు చెప్పారు. పాల ఉత్పత్తులు, కోళ్ల ఉత్పత్తుల విషయంలో భారత మార్కెట్‌ను విదేశాలకు తెరవలేదని పేర్కొన్నారు.అలాగే ఈ ఒప్పందం వల్ల భారత ఉత్పత్తులకు అమెరికాలో కొత్త మార్కెట్లు లభిస్తాయని కేంద్రం చెబుతోంది. బాస్మతి బియ్యం, పండ్లు, మసాలాలు, టీ, సముద్ర ఉత్పత్తుల ఎగుమతులు పెరిగి రైతుల ఆదాయం గణనీయంగా పెరుగుతుందని గోయల్ వివరించారు. కాటన్ టెక్స్‌టైల్ రంగానికి భారీ అవకాశాలు రావడంతో పత్తి రైతులకు కూడా లాభం చేకూరుతుందని తెలిపారు.ఎప్పుడూ దేశ వ్యతిరేక వ్యాఖ్యలేఇక వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కూడా రాహుల్ వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుబట్టారు. "రాహుల్‌కు రైతుల సంక్షేమంతో సంబంధం లేదు. రైతులు సాధికారత సాధించడం ఆయనకు ఇష్టం లేదు. ఎప్పుడూ దేశ వ్యతిరేక వ్యాఖ్యలే చేస్తుంటారు" అంటూ విమర్శించారు. మోదీ సర్కార్ తీసుకున్న ప్రతి నిర్ణయం రైతుల హితం కోసమేనని, పలు పథకాల దావారి జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయని అన్నారు.

# రాహుల్ గాంధీ పదవికి ముప్పు లోక్‌సభ నుంచి ఎంపీని ఎలా బహిష్కరిస్తారు చట్టం ఏం చెబుతోంది

**న్యూఢిల్లీ:** భారత రాజకీయాల్లో మరోసారి 'బహిష్కరణ' రాజకీయం వేడెక్కుతోంది. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పంద ంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించిన బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే.. ఆయన్ను లోక్‌సభ నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేస్తూ స్పీకర్‌కు నోటీసు ఇచ్చారు. రాహుల్ సభ్యత్వాన్ని రద్దు చేయడమే కాకుండా ఆయన ఎన్నికల్లో పోటీ చేయకుండా జీవిత కాల నిషేధం విధించాలని దూబే కోరారు. ఈ క్రమంలోనే అసలు రాజ్యాంగ బద్ధంగా ఒక ఎంపీని సభ నుంచి ఎలా బహిష్కరిస్తారు? దానికి ఉన్న ప్రక్రియ ఏమిటి? అనే అంశాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారా యి.ఎంపీ బహిష్కరణ ప్రక్రియ ఎలా సాగుతుందంటే..? లోక్‌సభ సభ్యుడిని తొలగించడం అనేది ఒక సుదీర్ఘమైన, చట్టబద్ధమైన ప్రక్రియ. ఇది ప్రధానంగా ఐదు దశల్లో సాగుతుంది. ముందుగా సభలోని ఏ సభ్యుడైనా మరో సభ్యుడిపై



ఫిర్యాదు చేస్తూ స్పీకర్‌కు అధికారికంగా నోటీసు ఇవ్వవచ్చు. అయితే ఈ ఫిర్యాదును పరిశీలించిన స్పీకర్.. దానిని ప్రివిలేజ్ కమిటీకి లేదా ఎథిక్స్ కమిటీకి విచారణ నిమిత్తం పంపిస్తారు. ఈ కమిటీ ఆరోపణలపై లోతైన విచారణ జరుపుతుంది. అవసరమైతే సాక్షులను పిలుస్తుంది. అలాగే ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎంపీకి తన వాదనను వినిపించుకునే అవకాశం కూడా ఇస్తుంది. విచారణ అనంతరం కమిటీ తన నివేదికను, సిఫార్సులను సిద్ధం చేస్తుంది.ఆ తర్వాత కమిటీ ఇచ్చిన నివేదికను లోక్‌సభలో ప్రవేశపెడతారు. ఒకవేళ ఆ ఎంపీ తప్పు చేసినట్లు కమిటీ నిర్ధారించి, బహిష్కరణను సిఫార్సు చేస్తే.. దానిపై సభలో తీర్మానం ప్రవేశ పెడతారు. సభకు హాజరైన సభ్యుల్లో మెజారిటీ సభ్యులు ఆ తీర్మానానికి మద్దతుగా ఓటు వేస్తే.. సదరు ఎంపీ సభ్యత్వం వెంటనే రద్దు అవుతుంది. 2023లోనూ రాహుల్ గాంధీపై బహిష్కరణ..రాహుల్ గాంధీకి బహిష్కరణలు కొత్తేమీ కాదు. 2023లో 'మోదీ ఇంటిపేరు' వ్యాఖ్యలపై సూరత్ కోర్టు ఆయనకు రెండేళ్ల జైలు శిక్ష విధించింది. అప్పుడు 'ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951' లోని సెక్షన్ 8(3) ప్రకారం ఆయన సభ్యత్వం ఆటోమేటిక్‌గా రద్దు అయింది. అయితే చట్టం ప్రకారం.. ఏదైనా క్రిమినల్ కేసులో రెండేళ్లు లేదా అంతకంటే ఎక్కువ శిక్ష పడితే ఎంపీ పదవి పోతుంది. కానీ సుప్రీం కోర్టు ఆ శిక్షపై స్టే విధించడంతో రాహుల్ సభ్యత్వం పునరుద్ధరించబడింది.

# బంగ్లా ఎన్నికల్లో ఢాకా నుంచి హిందూ అభ్యర్థి ఘన విజయం

**ఢాకా:** బంగ్లాదేశ్ పార్లమెంటు ఎన్నికల్లో తారిఖ్ రెహ్మాన్ సారథ్యంలోని బంగ్లాదేశ్ నేషలిస్టు పార్టీ అఖండ విజయం సాధించి ంది. 299 పార్లమెంటు స్థానాలకు గాను 212 స్థానాల్లో గెలుపు సాధించింది. బీఎన్‌పీ నేత తారిఖ్ అన్వర్ ప్రధానమంత్రిగా కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి. బీఎన్‌పీ నుంచి



హిందూ అభ్యర్థిగా ఢాకా-3 నుంచి పోటీ చేసిన గయేశ్వర్ చంద్ర రాయ్ ఈ ఎన్నికల్లో తన సమీప జమాతే-ఇ-ఇస్లామీ అభ్యర్థి మహమ్మద్ షహినూర్ ఇస్లాంపై విజయం సాధించారు. చంద్ర రాయ్ 98,785 ఓట్లు గెలుచుకోగా, ఇస్లాంకు 82,232 ఓట్లు వచ్చాయి. ఇటీవల బంగ్లాదేశ్‌లో మైనారిటీ హిందువులపై అమానుష దాడులు, హత్యల పరంపర ఆందోళన కలిగిస్తున్న నేపథ్యంలో చంద్ర రాయ్ గెలుపు ప్రాధాన్యతను సంతరించుకుంది.ఎవరీ గయేశ్వర్ చంద్రరాయ్?గయేశ్వర్ చంద్రరాయ్ 1951 నవంబర్ 1న ఢాకాలోని కెరానిగంజ్‌లో జన్మించారు. 1990 దశకంలో బీఎన్‌పీ ప్రభుత్వంలో పర్యావరణం, అడవులు, మత్స్యశాఖ సహాయ మంత్రిగా పనిచేశారు. బీఎన్‌పీతో కుటుంబ సంబంధాలు కూడా ఉన్నాయి. ఆయన కుమారుడు అమితవ్ రాయ్.. బీఎన్‌పీ నేత నితాయ్ రాయ్ చౌదరి కుమార్తె నిపుణ్ రాయ్ చౌదరిని వివాహం చేసుకున్నారు.యూనస్ పాలనకు తెరకాగా, బంగ్లాదేశ్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి 150 మంది సభ్యుల సంఖ్యాబలం ఉండాలి. తాజా ఫలితాల్లో 212 స్థానాల్లో విజయం సాధించినట్టు బీఎన్‌పీ ప్రకటించింది. జమాతే-ఇ-ఇస్లామీ 70 సీట్లకే పరిమితమై ఓటమిని అంగీకరించింది. మొహమ్మద్ యూనస్ నేతృత్వంలోని 18 నెలల తాత్కాలిక ప్రభుత్వాన్ని తెరపడి ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పాటు కానుండటంతో ఇటీవల కాలంలో దెబ్బతిన్న భారత్-బంగ్లా మైత్రీ సంబంధాలు తిరిగి పట్టాలమీదకు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# ఐదుగురిపైకి కారు దూకించిన విద్యార్థి.. ఆరేళ్ల బాలుడు మృతి

**లక్నో:** ఫేర్‌వెల్ పార్టీ నుంచి ఇంటికి తిరిగి వెళ్తున్న విద్యార్థి కారుపై నియంత్రణ కోల్పోయాడు. ఐదుగురు వ్యక్తులపైకి కారును దూకించాడు. ఈ సంఘటనలో ఆరేళ్ల బాలుడు మరణించాడు. ప్రమాదం తర్వాత కారు వదిలేసి పారిపోయిన ఆ విద్యార్థిని పోలీసులు అరెస్ట్ చేశారు. తీ) ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో ఈ సంఘటన జరిగింది. 21 ఏళ్ల గౌరవ్ సింగ్ 12వ తరగతి



చదువుతున్నాడు. గురువారం సాయంత్రం ఫేర్‌వెల్ పార్టీ తర్వాత కారులో ఇంటికి బయలుదేరాడు.కాగా, వేగంగా దూసుకెళ్లిన ఆ కారు రోడ్డు పక్కన ఆగి ఉన్న బైక్‌ను ఢీకొట్టింది. దీంతో దానిపై ఉన్న వ్యక్తి కిందపడి గాయపడ్డాడు. అయితే బైక్‌ను ఢీకొట్టిన తర్వాత ఆ కారు అదుపుతప్పింది. రోడ్డు పక్కగా నిల్చొని ఉన్న ఒక కుటుంబంపైకి దూసుకెళ్లింది. ఆ తర్వాత ఈ-ఆటో, ఆటోను ఆ కారు ఢీకొట్టింది. అదుపు తప్పిన కారు రోడ్డు పక్కన పల్టీలు కొట్టింది. విద్యార్థి గౌరవ్ సింగ్, అతడి స్నేహితుడు కారు నుంచి దిగి అక్కడి నుంచి పారిపోయారు.మరోవైపు కారు దూసుకెళ్లడంతో ఆ కుటుంబానికి చెందిన అర్మాన్, సాధనా పటేల్, ఆమె తల్లి మీనా దేవి గాయపడ్డారు. సాధన ఆరేళ్ల కుమారుడు దీక్షాంత్‌ను ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లు డాక్టర్లు తెలిపారు. ఈ-ఆటో డ్రైవర్ అవధ్ బిహారీ కూడా గాయపడ్డాడు.కాగా, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించారు. ప్రమాదానికి గురైన ఆ కారును స్వాధీనం చేసుకున్నారు. విద్యార్థి గౌరవ్ సింగ్‌ను అరెస్ట్ చేశారు. బాధిత కుటుంబాల ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. అయితే బైక్, జనంపైకి కారు దూసుకెళ్లిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# బీఎన్‌పీ నేత తారిక్ రెహ్మాన్‌కు కంగ్రాట్స్ చెప్పిన ప్రధాని మోదీ




**న్యూఢిల్లీ:** బంగ్లాదేశ్ పార్లమెంటరీ ఎన్నికల్లో బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ విజయం సాధించింది. ఈ నేపథ్యంలో ఆ పార్టీ నేత తారిక్ రెహ్మాన్‌కు గ్రీటింగ్స్ తెలిపారు ప్రధాని మోదీ(గ్రావీ వీశీఉఱ). అభివృద్ధి లక్ష్యాలను అందుకునేందుకు తారిక్‌తో కలిసి పనిచేసేందుకు ఆసక్తిగా ఉన్నట్లు ప్రధాని తన మెసేజ్‌లో తెలిపారు. బీఎన్‌పీ పార్టీని పార్లమెంట్ ఎన్నికల్లో విజయం దిశగా తీసుకెళ్లిన తారిక్ రెహ్మాన్‌కు కంగ్రాట్స్ చెబుతున్నట్లు మోదీ తన ఎక్స్ అకౌంట్‌లో తెలిపారు. తారిక్ గెలుపు దేశ ప్రజల్లో ఆయన పట్ల ఉన్న విశ్వాసాన్ని చూపుతుందని మోదీ తన సందేశంలో వెల్లడించారు.ప్రజాస్వామ్య, ప్రగతిశీల దిశగా వెళ్తున్న బంగ్లాదేశ్‌కు తమ మద్దతు ఉంటుందని భారత్ పేర్కొన్నారు. బంధాలను బలోపేతం చేసేందుకు కలిసి పనిచేయనున్నట్లు మోదీ తెలిపారు. బంగ్లాదేశ్‌లో జరిగిన ఎన్నికల్లో తాజా సమాచారం ప్రకారం బీఎన్‌పీ పార్టీ 212 నియోజకవర్గాల్లో విజయం దిశగా వెళ్తున్నది. జమాతే ఏ ఇస్లామీ నేతృత్వంలోని కూటమి 70 స్థానాల్లో విక్టరీ కొట్టనున్నట్లు అనధికార ఫలితాల ద్వారా తెలుస్తోంది.

# రష్యా నుంచి 288 ఎస్-400 క్షిపణులు. డిఫెన్స్ ప్యానల్ పచ్చజెండా

**న్యూఢిల్లీ:** భారత రక్షణ రంగ పటిష్టత దిశగా మరో కీలక ముందడుగు పడింది. రష్యా నుంచి 288 ఎస్-400 (వా-400) క్షిపణుల కొనుగోలుకు రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో డిఫన్స్ అక్విజిషన్ కౌన్సిల్ సుమారు రూ.10,000 కోట్ల ఒప్పందానికి (ూశీచీ) గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఫాస్ట్ ట్రాక్ పద్ధతిలో జరిగే ఈ కొనుగోళ్లలో 120 స్వల్ప శ్రేణి క్షిపణలు, 168 సుదీర్ఘ శ్రేణి క్షిపణ లు ఉన్నాయి. ఇప్పటికే కాంట్రాక్ట్ జరిగిన మరోరెండు ఎస్-400 వ్యవస్థలు ఈ ఏడాది జూన్, నవంబర్‌లో భారత్‌కు అందనున్నాయి.'ఆపరేషన్ సిందూర్' సమయంలో ఉపయోగించిన క్షిపణుల నిల్వలను పునరుద్ధరించడం, వాయి రక్షణ సామర్థ్యాన్ని పెంచుకోవడం తాజా కొనుగోళ్ల ముఖ్య ఉద్దేశం గా డిఫెన్స్ వర్గాలు తెలిపాయి. ఇదేవిధంగా చైనా, పాకిస్థాన్ సరిహద్దుల వద్ద భారత వాయు రక్షణ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని, 400 కిలోమీటర్ల పరిధిలో వైమానిక ఏడాది తలెత్తిన ఉద్రిక్తతలు, ఆపరేషన్ సిందూర్ సమయంలో ఎస్-400 వ్యవస్థ శత్రువుల వెన్నులో చలిపుట్టించింది. 314 కిలోమీటర్ల దూరంలోని పాక్ యుద్ధ విమానాన్ని కుప్పకూల్చింది. ఆదంపూర్, భుజ్ సెక్టార్లలో ఈ వ్యవస్థను మోహరించడంతో పాక్ గత్యంతరం లేని పరిస్థితుల్లో తమ యుద్ధ విమానాలను ఆఫ్ఘనిస్థాన్, ఇరాన్ సరిహద్దులకు తరలించాల్సి వచ్చింది. ప్రస్తుతం కొనుగోలు చేయనున్న 400 కి.మీ, 200 కి.మీ, 150 కి.మీ, 40 కిలోమీటర్ల శ్రేణి క్షిపణులు

# శివపూజకు ఉత్తమ సమయమిదే! - ఇలా పూజిస్తే జన్మజన్మల దారిద్ర్య బాధలు తొలగిపోతాయట!





"మహాశివరాత్రి" హిందువుల అతి ముఖ్యమైన పండగలలో ఒకటి. ఈ పర్వదినం పరమశివునికి ఎంతో ప్రీతికరమైన రోజు. అందుకే, ఈ పవిత్రమైన రోజున మహాశివుడిని నిష్టగా పూజిస్తే పాపాలన్నీ తొలగిపోయి, సుఖ సంతోషాలు వెల్లివిరుస్తాయని భక్తుల విశ్వాసం. అలాగే ఈ రోజున శివ భక్తులంతా ఉపవాసం ఉండడం, జాగారం చేయడంతో పాటు అర్ధరాత్రి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అయితే, ఈ సంవత్సరం మహాశివరాత్రి ఫిబ్రవరి 15, ఆదివారం వస్తోంది. మరి, ఈ సందర్భంగా మహాశివరాత్రికి ఉన్న ప్రాధాన్యత ఏంటి? ఎలాంటి నియమాలు పాటించాలి? శివపూజకు ఉత్తమ సమయం ఎప్పుడు? వంటి వివరాలను ప్రముఖ జ్యోతిష్యులు మాచిరాజు కిరణ్?కుమార్ ఈవిధంగా వివరిస్తున్నారు.మహాశివరాత్రికి ఉన్న ప్రాధాన్యత ఏంటంటే?

మహాశివరాత్రి రోజు అర్ధరాత్రి సమయంలో బ్రహ్మదేవుడు, విష్ణుమూర్తి మధ్యలో పరమేశ్వరుడు ఒక అగ్ని లింగంలా ఆవిర్భవించాడని శివపురాణం చెబుతోంది. శివరాత్రి నాడు శివుడు లింగరూపంలో ఉద్భవించడం వెనుక ఉన్న సందేశమేమిటంటే, శరీరమనే చీకటిలో ఆత్మ అనే వెలుతురును అందరూ దర్శించుకోవడం. అంటే, ఆత్మే సాక్షాత్తూ భగవత్ స్వరూపమన్న సత్యాన్ని తెలుసుకోవడం. అందుకే, మహాశివరాత్రి నాడు అందరూ ఇంట్లో దీపం పెట్టిన తర్వాత "జ్వాలాయ నమః జ్వాల లింగాయ నమః, ఆత్మాయ నమః ఆత్మలింగాయ నమః, పరమాయ నమః పరమలింగాయ నమః" అనే ఈ మూడు మంత్రాలు తప్పకుండా జపించాలంటున్నారు జ్యోతిష్యులు మాచిరాజు. ఇవి జపించడం ద్వారా శివానుగ్రహం త్వరగా కలుగుతుందంటున్నారు. అలాగే, మహాశివరాత్రి రోజు అందరూ కొన్ని నియమాలు పాటించాని చెబుతున్నారు.

మహాశివరాత్రి నాడు పాటించాల్సిన నియమాలు :

సూర్యోదయానికి ముందే నిద్ర లేచి తలస్నానం ఆచరించాలి. అలాగే, ఈరోజు కోపం తెచ్చుకోకూడదు. ప్రశాంతంగా ఉండాలి.

స్త్రీ, పురుషులు ఎవరితో మాట్లాడినా శివ శివ అని పిలవాలి. భార్యాభర్తలిద్దరూ మాట్లాడేటప్పుడు కూడా శివ శివ అంటూనే పిలుచుకోవాలి.మహాశివరాత్రి రోజు గురువును పూజించడం కూడా చాలా మంచిది. ఎందుకంటే శివపురాణంలో "షడ్ లింగ అర్చన" అని చెప్పారు. వాటిల్లో 'ఆకార లింగం' అని ఒకటి ఉంది. ఆకార లింగం అంటే, సాక్షాత్తూ గురువు శరీరమే అని శివపురాణం విద్యేశ్వరసంహితలో చెప్పారు. కాబట్టి, శివరాత్రి రోజు ఎవరైనా గురువు పాదాలకు నమస్కరించి, ఏమైనా పండ్లు సమర్పిస్తే, సాక్షాత్తూ శివుడికి నమస్కరించి, పండ్లు సమర్పించినట్లు అవుతుందంటున్నారు జ్యోతిష్యులు మాచిరాజు. అలాగే, శివానుగ్రహం కలుగుతుందంటున్నారు.

అదేవిధంగా, ఈరోజు తప్పకుండా భస్మదారణ చేయాలి. ఈ భస్మాన్ని కూడా శివపురాణం విద్యేశ్వరసంహిత ప్రకారం పురుషులైతే తడి విభూతిని ధరించాలి. స్త్రీలు అయితే పొడి విభూతిని ధరించాలి. అలాగే, గృహస్థులు మోకాళ్ల పైభాగం వరకు మాత్రమే విభూతిని ధరించాలని చెబుతోంది శివపురాణం. అందుకే, అందరూ శివరాత్రి నాడు నుదుటి భాగం, భుజాలు, నాభి ప్రాంతం ఇలా మోకాళ్ల పై భాగం వరకు విభూతి పెట్టుకోవడం మంచి ఫలితాలను ఇస్తుందంటున్నారు.

మహాశివరాత్రి అందరూ తప్పకుండా పాటించాల్సిన మరో నియమం ఉంది. అదేంటంటే, పండగ నాడు తెలుపు రంగు వస్త్రాలు ధరించడం, తెల్లని పుష్పాలతో శివ పూజ చేయడం ద్వారా పరమేశ్వరుని అనుగ్రహం త్వరగా పొందవచ్చంటున్నారు.అలాగే, నైవేద్యాలు కూడా తెల్లనివి సమర్పిస్తే శుభకరమంటున్నారు. అంటే, కొబ్బరి, కొబ్బరిఅన్నం, పాయసం వంటివి సమర్పించడం మంచిదంటున్నారు.

మహాశివరాత్రి స్పెషల్? : తెలంగాణలోని ఈ శైవక్షేత్రాల గురించి తెలుసా? - దర్శిస్తే ఎంతో పుణ్యంమహాశివుడిని ఎలా పూజించాలంటే?

శివపురాణం ప్రకారం, మహాశివరాత్రి రోజు పార్థివ లింగ పూజ చేయడం ఉత్తమ ఫలితాలను ఇస్తుదంటున్నారు జ్యోతిష్యులు మాచిరాజు. పార్థివ లింగ పూజ అంటే, మట్టితో చేసి శివలింగాన్ని పూజించడం. ఆవు నెయ్యి కలిపిన మట్టితో చేసిన శివలింగం అయితే ఇంకా చాలా మంచిదంటున్నారు.మట్టి శివలింగానికి అభిషేకం, పూజ పూర్తి అయ్యాక మరుసటి రోజు లేదా ఆ తర్వాత రోజు ఇలా ఎప్పుడైనా సరే మీకు వీలైనప్పుడు ఆ శివలింగాన్ని నదిలో లేదా పారే నీళ్లలో నిమజ్జనం చేయాలి. లేదా ఎక్కడైనా మొక్కల్లో వదిలిపెట్టాలి. ఇలా చేయడం ద్వారా సంపూర్ణమైన శివానుగ్రహం కలుగుతుందంటున్నారు.

మట్టి శివలింగానికి పూజ చేయడం కుదరని వాళ్లు ఏ శివలింగానికి అయినా పూజ చేయొచ్చు. ఏ ధాతువుతో చేసిన శివలింగాన్ని పూజించినా ఉత్తమ ఫలితాలు కలుగుతాయంటున్నారు.అలాగే, పదార్థ శివలింగానికి(బెల్లం, అన్నం, ఆవుపేడ, వెన్నతో ఇతర పదార్థాలతో చేసినవి) పూజ చేయడం మంచి ఫలితాలను ఇస్తుందంటున్నారు. ఒక్కో పదార్థ శివలింగాన్ని పూజించడం ద్వారా ఒక్కో రకమైన ఫలితం లభిస్తుందని శివపురాణం చెబుతోంది.శివపురాణం ప్రకారం, మహాశివరాత్రి రోజు ఎవరైనా సరే మారేడు చెట్టు దగ్గర ఆవు పాలతో చేసిన పాయసాన్ని ఎవరైనా శివ భక్తుడికి పెట్టినట్లయితే జన్మజన్మల దారిద్ర్య బాధలు తొలగిపోతాయని చెబుతున్నారు జ్యోతిష్యులు. అలాగే, మారేడు చెట్టు దగ్గర ఆవు నెయ్యితో దీపం పెట్టి ప్రదక్షిణలు చేస్తే చాలా మంచిదంటున్నారు.శివపూజకు ఈ సమయం చాలా మంచిది!

మహాశివరాత్రి అంటేనే సాయంత్రం ఆరు గంటల నుంచి ప్రారంభమై మర్నాడు సూర్యోదయం ఆరు గంటల వరకు ఉండే టైమ్ పరమ అద్భుతమైన సమయం. కాబట్టి, ఫిబ్రవరి 15 శివరాత్రి నాడు సాయంత్రం 6 నుంచి నెక్స్ డే మార్నింగ్ 6 గంటల వరకు చేసే పూజకు ఎక్కువ శక్తి ఉంటుందంటున్నారు మాచిరాజు కిరణ్. అన్నింటికంటే గొప్ప సమయం శివుడు లింగరూపంలో అర్ధరాత్రి ఉద్భవించాడు కాబట్టి ఫిబ్రవరి 15, ఆదివారం అర్ధరాత్రి 12 గంటల నుంచి 12 గంటల 40 నిమిషాల ప్రాంతంలో ఆ సమయానికి శక్తి మరింత ఎక్కువగా ఉంటుందంటున్నారు. ఆ సమయంలో మీరు ఏ ద్రవ్యం, నైవేద్యం, పుష్పాలతో శివ నామాన్ని జపిస్తూ అభిషేకం చేస్తే శివానుగ్రహం తొందరగా లభిస్తుందని చెబుతున్నారు. అలాగే, ఈ టైమ్?లో చేసే పూజలు అత్యంత శుభ ఫలితాలను ఇస్తాయంటున్నారు జ్యోతిష్యులు మాచిరాజు కిరణ్ కుమార్.ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంత వరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

పార్వతీదేవి స్వయంగా ప్రతిష్ఠించిన శివలింగం- ఎక్కడ

# 17 లక్షల ఏళ్ల క్రితం నిర్మించిన 'రామసేతు'- ఇప్పటికీ సముద్రం అడుగున ఉందా?



ఫిబ్రవరి 13, శుక్రవారం విజయ ఏకాదశి. త్రేతాయుగంలో కొన్ని వేల సంవత్సరాల క్రితం ఇదే రోజున శ్రీరాముడు లంకానగరంపై దండెత్తడానికి బయల్దేరాడు. శ్రీ వాల్మీకి రామాయణం ప్రకారం ఇదే రోజున సముద్రపై శ్రీరాముడు వానరసేన సహాయంతో నిర్మించిన రామసేతు పూర్తయింది. ఈ సందర్భంగా పురాణాలలో వివరించిన రామసేతు నిజంగా ఉందా? లేకుంటే ఇది కల్పన మాత్రమేనా! పురాణాలు ఏమి చెబుతున్నాయి? శాస్త్రజ్ఞులు ఏమి చెబుతున్నారు? తదితర ఆసక్తికర షయాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

శ్రీరామ వనవాసంత్రేతాయుగంలో దశరథ మహారాజు జ్యేష్ఠ పుత్రుడైన శ్రీరాముడు పితృవాక్య పరిపాలన కోసం 14 సంవత్సరాలు తన ధర్మపత్ని సీతాదేవి, ప్రియ సోదరుడు లక్ష్మణునితో కలిసి వనవాసానికి వెళ్తాడు. దండకారణ్యంలో జనస్థానంలో రావణాసురుడు మాయోపాయంతో సీతాదేవిని అపహరిస్తాడు. సీతాదేవిని అన్వేషిస్తూ శ్రీరాముడు అనేక ప్రాంతాలు తిరుగుతూ కిష్కింధకు చేరుతాడు. అక్కడ వానర రాజు సుగ్రీవునితో మైత్రి చేసుకుని వానర వీరుడు ఆంజనేయుని సహాయంతో సీతమ్మ జాడను కనిపెడతాడు.

రామసేతు నిర్మాణంలంకలో రావణుని చెరలో ఉన్న సీతాదేవిని క్షేమంగా తిరిగి తీసుకు రావడం కోసం శ్రీరాముడు వానర సేన సహాయంతో సముద్రంపై వారధి నిర్మిస్తాడు. అదే రామసేతు!

త్రేతాయుగంలో మాఘ బహుళ ఏకాదశి రోజు ఈ వారధి నిర్మాణం పూర్తయి రాముడు లంకపై దండెత్తడానికి బయలుదేరుతాడు. అందుకే ఈ ఏకాదశికి విజయ ఏకాదశి అని పేరు వచ్చింది. అయితే రాముడు నిర్మించిన రామసేతు ఇప్పటికీ సముద్రం అడుగున భద్రంగా ఉండటాన్ని గమనించవచ్చు. ఇందులో వాస్తవేలేమిటో ఇప్పుడు చూద్దాం.

రామసేతు ఉనికి నిజమే!తమిళనాడులోని రామేశ్వరంకు సమీపంలోని పంబన్ దీవికి, శ్రీలంకలోని మన్నార్ దీవికి మధ్య సముద్రంలో ఉండే వంతెన రామసేతు. భారతీయులు దీనిని రామసేతు అని పిలిస్తే, శ్రీలంక ప్రజలు మాత్రం అడాంగ పాలం అని అంటారు. దీనినే ఆడమ్స్ బ్రిడ్జి అని కూడా పిలుస్తారు. పురాణాల ప్రకారం రామాయణంలోని యుద్ధకాండలో రామసేతు ప్రస్తావన ఉంది. ఈ వారధి వయసు 17 లక్షల సంవత్సరాల ఉండవచ్చునని పురావస్తు శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారుసముద్రగర్భంలో రామసేతుక్రీస్తుశకం 9వ శతాబ్దం వరకు పర్షియన్లు ఈ వంతెనను 'సేతు బంధై' అని పిలిచేవారు.


రామేశ్వరంలోని ఆలయ రికార్డుల ప్రకారం 1480 వరకు తుఫాను వల్ల ధ్వంసమయ్యే వరకు సముద్ర మట్టానికి పైన ఉండేది. తరువాత ఇది సముద్రంలో మునిగి పోయింది.శాస్త్రవేత్తలు ఏమంటున్నారు?

ఇస్రోకు చెందిన జోధ్‌పూర్, హైదరాబాద్‌లోని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్‌కు చెందిన శాస్త్రవేత్తలు జరిపిన పరిశోధనల ప్రకారం భారత్, శ్రీలంక మధ్య రామసేతు కాల్పనికం కాదని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో ప్రకటించింది. ఎందరో హిందువుల విశ్వాసానికి ఇది ఊతమిచ్చింది.సున్నపురాతి నిర్మాణంభారత్‌లోని తమిళనాడు శ్రీలంక మధ్య 29 కిలోమీటర్ల పొడవు ఉండే ఈ వంతెన ఎత్తు సముద్ర గర్భం నుంచి 8 మీటర్లు ఉన్నట్లు నిర్ధారించారు. రామేశ్వరం ద్వీపానికి ఆగ్నేయంగా ఉన్న ధనుష్కోడి నుంచి శ్రీలంక మన్నారు ద్వీపంలోని తలైమన్నార్ వాయవ్య దిశ వరకు విస్తరించి ఉందని తెలిపింది. దీనిని సున్నపురాతితో నిర్మించారని, ప్రస్తుతం ఈ సేతువు 99.98 శాతం నీటిలో మునిగిందని శాస్త్రవేత్తలు వెల్లడించారు.

విజయ సిద్ధిశ్రీరాముడు స్వయంగా నిర్మించిన రామసేతు దర్శించడానికి ప్రస్తుతం వేలాది మంది యాత్రికులు రామేశ్వరం ద్వీపానికి తరలి వెళు న్నారు. ఈ విజయ ఏకాదశి రోజు శ్రీరాముడు నిర్మించిన రామసేతును దర్శించినా, స్మరించినా విజయం ప్రాప్తిస్తుందని విశ్వాసం.

జైశ్రీరామ్!ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం

# రాష్ట్ర సూక్ష్మజీవిగా 'బ్యాసిలస్ సబ్టిలస్' - దీన్ని



జాతీయ, రాష్ట్ర పక్షులు, జంతువులను చూశాం. కేరళ ప్రభుత్వం మరో అడుగు ముందుకేసి బ్యాసిలస్ సబ్టిలస్ అనే బ్యాక్టీరియాను 'రాష్ట్ర సూక్ష్మజీవి' ప్రకటించింది. మంచి సూక్ష్మజీవులపై ప్రజల్లో అవగాహన కలిగించడానికి ఈ చర్యను చేపట్టింది. దేశంలో ఇలాంటి నిర్ణయం తీసుకున్న తొలి రాష్ట్రంగా గుర్తింపు పొందింది. ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణలో సూక్ష్మజీవుల పాత్రపై శాస్త్రీయంగా అధ్యయనం చేసి, వాటి ఫలితాలను సమాజహితానికి అందుబాటులోకి తీసుకురావడానికి సెంటర్ ఆఫ్ ఎక్స్?లెన్స్ ఇన్ మైక్రోబయోమ్?ను కూడా ప్రారంభించింది. ఈ క్రమంలో బ్యాసిలస్ సబ్టిలస్ అంటే ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం!సూక్ష్మజీవులు అనగానే ఎక్కువ మందికి వ్యాధికారక బ్యాక్టీరియా, వైరస్?లే గుర్తొస్తుంటాయి. కానీ, కంటికి కనిపించకపోయినా మానవులకు, ప్రకృతికి ఇతోధికంగా సేవలు అందించే 'మంచి బ్యాక్టీరియా' కూడా ఉంటుంది. నిజానికి, పర్యావరణంలో హానికారక బ్యాక్టీరియా 1 శాతం లోపే. మిగతా 99 శాతం, ప్రయోజనకరమైనవో, తటస్థమైనవో కావడం గమనార్హం. భారత్?కు ఇప్పటికే ల్యాక్టోబ్యాసిలస్ బల్గేరికస్?ను జాతీయ సూక్ష్మజీవిగా ప్రకటించింది. ఒక రాష్ట్రం కూడా ఆ బాటలో పయనించడం ఇదే మొదటిసారి.ఏమిటీ బ్యాసిలస్ సబ్టిలస్? :కేరళ ప్రభుత్వం ఎంచుకున్న బ్యాసిలస్ సబ్టిలస్ సూక్ష్మజీవి, నేలలో, మానవ పేగుల్లో ఎక్కువగా ఉంటుంది. ఇది కడ్డీ ఆకృతిలో ఉండే గ్రామ్ పాజిటివ్ రకం బ్యాక్టీరియం. ప్రకృతి, ఆరోగ్యంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది.

ఈ సూక్ష్మజీవి తీవ్ర వేడి, అతినీలలోహిత రేడియోధార్మికత, అత్యంత ప్రతికూలంగా ఉండే రోదసి వాతావరణాన్ని తట్టుకోగలదు. ఏకంగా ఆరేళ్ల పాటు అంతరిక్షంలో మనుగడ సాగించడం ద్వారా ఒక రికార్డు సృష్టించింది. అమెరికా ఉపగ్రహంపై ఇది అన్నేళ్లపాటు జీవించింది. మొక్కలకూ ఇది ప్రోబయాటిక్?గా ఉపయోగపడుతుంది. శిలీంద్రాలు, బ్యాక్టీరియా నుంచి రక్షణ కల్పిస్తుంది. వృద్ధిని పెంపొందిస్తుంది. నేల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.మానవుల, జంతువుల ప్రోబయోటిక్స్?కు ఇది సురక్షితమైందని వెల్లడైంది.

రైబోఫ్లావిన్ వంటి విటమిన్లు, యాంటీబయాటిక్స్ వంటి వాటి ఉత్పత్తికి దీన్ని ఉపయోగిస్తుంటారు.బయోటెక్నాలజీలో దీన్ని విరివిగా వాడుతుంటారు. పులియబెట్టిన ఆహార పదార్థాల్లో ఉంటుంది. అమైలేజ్?లు, ప్రొటియాజెస్ వంటి 60 శాతం వాణిజ్య ఎంజైమ్?ల ఉత్పత్తిలో దీని ప్రమేయం ఉంటుంది.

కొన్ని రకాల బ్యాసిలస్ సబ్టిలస్?ను సెల్ఫ్ హీలింగ్ కాంక్రీటులో ఉపయోగిస్తారు. అక్కడ అవి క్యాల్షియం కార్బొనేట్?ను ఉత్పత్తి చేయడం ద్వారా పగుళ్లను నింపుతాయి.

రైబోఫ్లావిన్ వంటి విటమిన్లు, యాంటీబయాటిక్స్ వంటి వాటి ఉత్పత్తికి దీన్ని ఉపయోగిస్తుంటారు.బయోటెక్నాలజీలో దీన్ని విరివిగా వాడుతుంటారు. పులియబెట్టిన ఆహార పదార్థాల్లో ఉంటుంది. అమైలేజ్?లు, ప్రొటియాజెస్ వంటి 60 శాతం వాణిజ్య ఎంజైమ్?ల ఉత్పత్తిలో దీని ప్రమేయం ఉంటుంది.

కొన్ని రకాల బ్యాసిలస్ సబ్టిలస్?ను సెల్ఫ్ హీలింగ్ కాంక్రీటులో ఉపయోగిస్తారు. అక్కడ అవి క్యాల్షియం కార్బొనేట్?ను ఉత్పత్తి చేయడం ద్వారా పగుళ్లను నింపుతాయి.

ప్రయోజనకర సూక్ష్మజీవులు : సూక్ష్మజీవులతో ఫెర్మెంటేషన్ టెక్నాలజీ మార్కెట్ విలువ భారత్?లో రూ. 40 వేల కోట్ల మేర ఉండొచ్చని అంచనా. 2030 నాటికి అది రూ. 72 వేల కోట్లకు పెరొగొచ్చని హొరైజన్ గ్రాండ్? వ్యూ రీసెర్చ్ పేర్కొంది. యాంటీబయోటిక్స్, టీకాలు, ఎంజైమ్?లు, ఔషధాల్లో వాడే ఏపీఐల ఉత్పత్తికి ఉపయోగించే బ్యాక్టీరియా ఫెర్మెంటేషన్ దీనికి అదనం. బయోఫర్టిలైజర్లు, బయోపెస్టిసైడ్ల ఉత్పత్తికి కూడా బ్యాక్టీరియాను వాడుతుంటారు. ఈ ప్రయోజనకర సూక్ష్మజీవులు : సూక్ష్మజీవులతో ఫెర్మెంటేషన్ టెక్నాలజీ మార్కెట్ విలువ భారత్?లో రూ. 40 వేల కోట్ల మేర ఉండొచ్చని అంచనా. 2030 నాటికి అది రూ. 72 వేల కోట్లకు పెరొగొచ్చని హొరైజన్ గ్రాండ్? వ్యూ రీసెర్చ్ పేర్కొంది. యాంటీబయోటిక్స్, టీకాలు, ఎంజైమ్?లు, ఔషధాల్లో వాడే ఏపీఐల ఉత్పత్తికి ఉపయోగించే బ్యాక్టీరియా ఫెర్మెంటేషన్ దీనికి అదనం. బయోఫర్టిలైజర్లు, బయోపెస్టిసైడ్ల ఉత్పత్తికి కూడా బ్యాక్టీరియాను వాడుతుంటారు. ఈ పరిశ్రమలో ప్రధానంగా ల్యాక్టోబ్యాసిలస్, బైఫిడోబ్యాక్టీరియం, బ్యాసిలస్ రకాలపై ఆధారపడుతుంటారు.చికిత్సల్లో : సూక్ష్మజీవులు ఆధారిత చికిత్సలు కూడా వేగంగా వృద్ధి చెందుతున్నాయి. ఇందులో ఒక వ్యక్తి పేగుల్లోని బ్యాక్టీరియాను విశ్లేషించి, వాటి ఆధారంగా చికిత్సలను అందిస్తున్నారు. ఈ చికిత్సల్లో, ప్రయోజనకర బ్యాక్టీరియాను ప్రోది చేసి, హానికరమైన వాటిని తగ్గిస్తున్నారు. మానవ శరీరంలో 100 లక్షల కోట్ల బ్యాక్టీరియా ఉంటుంది. అందులో 85 శాతం ప్రయోజనకరమైనవే.చీూజు : ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య, మానసిక నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# మీకూ తల వెనుక భాగంలో తరచూ నొప్పి వస్తుందా? జాగ్రత్త.. ఇది దేనికి సంకేతమంటే





తలనొప్పి సర్వసాధారణం. కొన్నిసార్లు నొప్పి తల ముందు భాగం మధ్యలో, కొన్నిసార్లు మొత్తం తలలో, ఇంకొన్ని సందర్భాల్లో తల వెనుక భాగంలో ఇలా రకరకాలుగా ఇబ్బంది పెడుతూ ఉంటుంది. ఈ తలనొప్పి సాధారణంగా మైగ్రేన్, నిద్ర లేకపోవడం, పాత గాయాలు, మానసిక ఒత్తిడి వంటి అనేక కారణాల వల్ల వస్తుంది. కానీ ఇలా రకరకాలుగా కాకుండా ఎల్లప్పుడూ తల వెనుక భాగంలో సంభవిస్తే అది అధిక రక్తపోటు ( హై బిపి) కారణం కావచ్చని నిపుణులు అంటున్నారు. కాబట్టి అధిక రక్తపోటు, తలనొప్పి మధ్య సంబంధం ఏమిటి? ఇలా ఎందుకు జరుగుతుంది? దానిని ఎలా గుర్తించాలి? వంటి వివరాలు ఇక్కడ తెలుసుకుందాం..ఢిల్లీలోని రాజీవ్ గాంధీ హాస్పిటల్‌లోని కార్డియాలజీ విభాగం డాక్టర్ అజిత్ జైన్ దీని గురించి మాట్లాడుతూ.. ఎవరికైనా ఒకటి లేదా రెండుసార్లు అధిక రక్తపోటు సమస్య తలెత్తితే అది తల వెనుక భాగంలో నొప్పిని కలిగించదు. కానీ రక్తపోటు 180/120 ఎఎంఎస్త్ర కంటే ఎక్కువగా పెరిగితే ఖచ్చితంగా తలనొప్పికి కారణమవుతుంది. ఈ పరిస్థితిని వైద్య అత్యవసర పరిస్థితిగా పరిగణించాలి. రోగిని వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందించాలి. కొన్ని సందర్భాల్లో రక్తపోటులో స్వల్ప పెరుగుదల కూడా తల వెనుక భాగంలో నొప్పిని కలిగిస్తుందితలనొప్పి సాధారణంగా మైగ్రేన్, నిద్ర లేకపోవడం, పాత గాయాలు, మానసిక ఒత్తిడి వంటి అనేక కారణాల వల్ల వస్తుంది. కానీ ఇలా రకరకాలుగా కాకుండా ఎల్లప్పుడూ తల వెనుక భాగంలో సంభవిస్తే అది అధిక రక్తపోటు ( హై బిపి) కారణం కావచ్చని నిపుణులు అంటున్నారు..అధిక రక్తపోటు వల్ల కలిగే తలనొప్పి ఎలా ఉంటుంది?తల వెనుక భాగంలో నొప్పి, భారంగా ఉంటుంది.తలనొప్పితో పాటు అస్పష్టమైన చూపు కూడా ఉంటుంది.

తలతిరగడవాంతులుతల వెనుక భాగంలో నొప్పికి కారణమేమిటి?

సాధారణంగా రక్తపోటు పెరిగినప్పుడు.. అది మెదడులోని రక్త నాళాలపై ఒత్తిడి తెస్తుంది. దీనివల్ల తలనొప్పి వస్తుంది. చాలా సందర్భాలలో తల వెనుక భాగంలో తరచుగా నొప్పి వస్తుంది. కానీ చాలా సందర్భాలలో తల నొప్పి ఉండకపోవచ్చు. అధిక రక్తపోటు లక్షణాలను సులభంగా గుర్తించడంలో విఫలం చెందడం వల్ల సమస్య తీవ్రతరం అవుతుంది. కానీ ఇలా విస్మరిండం అంత మంచిది కాదు. తల వెనుక భాగంలో నొప్పి ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యం.

శనివారం, ఫిబ్రవరి 14, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక




# రేవంత్‌ను బలోపేతం చేస్తున్న ఫలితాలు !

తెలంగాణ పట్టణ పోరులో ఊహించినట్లుగానే కాంగ్రెస్ అధిక్యం చాటుకుంది. తాజాగా అందిన ఫలితాలను బట్టి ఆ పార్టీ మెజార్టీ స్థానాలను కైవసం చేసుకోవడం ఖాయమైంది. వరుస ఎన్నికలతో తనకు తిరుగులేదని చాటుకుంది. మొన్నటి పంచాయితీ ఎన్నికలు, నేటి పట్టణ ఎన్నికలు, రెండు ఉప ఎన్నికల్లో గెలుపు ద్వారా సత్తా చాటింది. రేవంత్ నాయకత్వానికి ఇది బలమైన పునాదిగా నిలవనుంది. ఇకపోతే ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్న బిఆర్ఎస్ పార్టీ పట్ల ప్రజల్లో ఇంకా సానుకూలత వ్యక్తం కావడం లేదు. ప్రజల్లో వారు చేసిన అవినీతి తాలూకు మరకలు చెరిగి పోవడం లేదు. ప్రజలు ఇంకా వారిని నమ్మేస్థితికి రాలేదనే చెప్పాలి. బావాబామ్మర్దులు పోటాపోటీగా ప్రచారం చేసినా బిఆర్ఎస్ నావను గట్టెక్కించలేక పోయారు. వారు రెండో స్థానంతోనే సరిపెట్టుకోక తప్పడం లేదు. అలాగని కాంగ్రెస్‌కు పోటీ ఇచ్చే స్థాయిలో ఈ రెండో స్థానం లేదు. అందరూ అనుకున్నట్లుగానే కరీంనగర్, నిజామాబాద్ కార్పోరేషన్లలో బిజెపి ఆధిక్యం ప్రదర్శించింది. ఇది కేవలం కేంద్రమంత్రి బండి సంజయ్, ఎంపి ధర్మపురి అర్వింద్‌ల వ్యక్తిగత ప్రతిభ తప్ప మరోటి కాదు. బిజెపి ఊదరగొడుతున్నట్లుగా ప్రజల్లో ఆ పార్టీకి ఇంకా పెద్దగా అవకాశం రాలేదని తెలుసుకోవాలి. చిల్లర ఉపన్యాసాలు మాని తెలంగాణ పునర్నిర్మాణం కోసం ఏమైనా చేయాలన్న సంకల్పం ఆ పార్టీలో రావాలి. కేంద్రాన్ని ఒప్పించి ఓ నాలుగు అభివృద్ధి పనులను చేపడితే తప్ప బిజెపికి మనుగడ ఉండదు. ఇకపోతే అనూహ్య ఘటన ఒకటి చోటు చేసుకుంది. కుటుంబ పార్టీతో తెగదెంపులు చేసుకుని కొత్త పార్టీవైపు అడుగులు వేస్తున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అనూహ్యంగా దూసుకు వచ్చారు. ఓ అడుగు పడేలా చేశారు. ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ గుర్తుతో పోటీకి దిగుతున్నట్లు ప్రకటించి రంగంలోకి దూకారు. ఆమె ప్రయత్నం ఫలించింది. గద్వాల జిల్లా వడ్డేపల్లిలో ఏకంగా పాగా వేశారు. ఇది ఆమె రాజకీయ పార్టీ ప్రయత్నాలకు పెద్ద విజయంగానే చూడాలి. ఇక రాజకీయాల విషయానికి వస్తే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేదని నిరూపితం అవుతోంది. రేవంత్ రెడ్డి నాయకత్వంలో పార్టీ మనుగడ సాగించడమే కాదు పటిష్టం అవుతోంది. పంచాయితీ ఎన్నికల్లో సత్తా చాటిన కాంగ్రెస్ ఇప్పుడు నగర, పట్టణ ఓటర్లలోనూ తన పట్టు నిలుపుకుంది. 2023 అసెంబ్లీ ఎన్నికలతో మొదలైన కాంగ్రెస్ విజయ పరంపర లోక్‌సభ ఎన్నికలు, రెండు అసెంబ్లీ స్థానాల ఉప ఎన్నికలు, సర్పంచ్ ఎన్నికల్లో విజయాల వరకు



సాగింది. తాజాగా మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలకు జరిగిన ఎన్నికల్లోనూ అదేజోరు కొనసాగించింది. రాష్ట్రవ్యాప్తంగా 7 కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు బుధవారం జరిగిన పోలింగ్ తరవాత శుక్రవారం చేపట్టిన కౌంటింగ్‌లో కాంగ్రెస్ ఆధిక్యం కొనసాగింపు స్పష్టంగా కనిపించింది. కరీంనగర్, నల్లగొండ, నిజాబాద్, పాలమూరు, ఉమ్మడి వరంగల్, మెదక్ జిల్లాల్లోనూ దాదాపు ఎక్కువ పట్టణాల్లో విజయం కైవసం చేసుకుంది. కాంగ్రెస్ తరపున అన్నీ తానై ఎన్నికల పక్రియకు నేతృత్వం వహించిన సీఎం రేవంత్‌రెడ్డి పార్టీలో మరింత బలపడే అవకాశం ఉంది. మున్సిపల్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీయే ఆధిక్యతను కొనసాగించడం ద్వారా రేపటి మండల, జడ్పీల్లోనూ పట్టును కొనసాగిస్తుందన్న భరోసా ఏర్పడింది. నగరాలు, పట్టణాల్లోని ఓటరు ఆలోచన భిన్నంగా ఉంటుందనే విషయం గుర్తించిన సిఎం రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా అభివృద్దిని తెరపైకి తెచ్చారు. మోడీకి గల్లీకి సంబంధం ఏమిటని ప్రశ్నించారు. బిఆర్ఎస్ పాపాలను ఎండగట్టారు. ఇవన్నీ కూడా ఇంకా ప్రజల మదిలో చెదిరిపోలేదని తెలుసుకునే ఆయన ఈ తరహా ప్రచారంలో దూసుకు పోవడం కలిసివచ్చింది. కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లోనూ కాంగ్రెస్ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యం అన్నది ప్రజలు కూడా గుర్తించారు. ఎందుకంటే




అధికార పార్టీ అండవుంటే తప్ప అభివృద్ధి సాధ్యం కాదు. అందుకే ప్రజలు కూడా అధికార కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టారని అనుకోవాలి. నగర, పట్టణ ప్రాంతాల్లో పౌర సమస్యల్ని ప్రధానంగా చర్చకు తెచ్చి వారిని లోచించేలా కాంగ్రెస్ నేతలు పనిచేశారు. ప్రధాన ప్రతిపక్షంగా బిఆర్ఎస్ పదేళ్ల పాటు తెలంగాణను ఏలింది. ఈ పదేళ్లలో అప్పుల చేసిందే తప్ప అభివృద్ధి చేయలేదు. ఆస్తులు పెంచుకుందే తప్ప ప్రజలను ఆదుకోలేదు. లక్షల కోట్లు ఆస్తులు కూడబెట్టారని గ్రామస్థాయి వరకు ప్రజల్లో ఇంకా చర్చ సాగుతోంది. కాలికి చెప్పుల్లేని బిఆర్ఎస్ నేతలు బెంజ్ కారుల్లో తిరుగుతుంటే ప్రజలకు మండడం ఖాయం. అందుకే అసెంబ్లీ ఎన్నికలు మొదలు అన్ని ఎన్నికల్లోనూ వాతలు పెడుతూ వచ్చారు. పెద్దాయన ఇల్లు కదలలేని స్థితలో ఉన్నారు. అది కూడా పార్టీకి మైనస్‌గా మారింది. మున్సిపల్ ఎన్నికల్లో బిజీ ఉన్నానంటూ టెలిఫోన్ టాపింగ్' విచారణకు వ్యవధి కోరిన పార్టీ అధినేత కేసీఆర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంపై దృష్టిపెట్టలేక పోయారు. అయితే అందుకు భిన్నంగా రేవంత్ రెడ్డి నిరంతరం ఎన్నికల్లో గెలుపుపైనే దృష్టి సారించారు. అమెరికాలో ఉన్నా, దిశా నిర్దేశం చేశారు. రేవంత్‌రెడ్డి అన్నీ తానై ఎన్నికల బరువు బాధ్యత తీసుకున్నారు. స్వయంగా పలు జిల్లాలు పర్యటిస్తూ ఎన్నికల ప్రత్యక్ష–పరోక్ష ప్రచారంలో పాల్గొన్నారు. వనరుల్ని సమకూర్చారు. గెలుపు మంత్రం జపిస్తూ మంత్రుల్ని పురమా యించారు. మంత్రులకు లోక్‌సభ నియోజకవర్గాల వారిగా బాధ్యతలు అప్పగించి బాధ్యతలు అప్పగించారు. మంత్రులు తమకు అప్పగించిన బాధ్యతల్లో తలమునకలై ఉండేలా నిరంతరం పర్యవేక్షించారు. అటు బిజెపిని, ఇటు బిఆర్ఎస్‌ను ఏక కాలంలో విమర్వలు చేస్తూ ప్రజల్లో చర్చ సాగేలా చేయడంలో రేవంత్ విజయం సాధించారు. అదే ఇప్పుడు పుర ఎన్నికల్లో విజయానికి బాటలు వేసింది. అయితే ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ అక్కడక్కడా కొన్నచోట్ల విజయం సాధించినా, గట్టి పోటీ ఇవ్వలేకపోయింది. అందుకేనేమో ఆ పార్టీ ఎన్నికల తెల్లారే కాంగ్రెస్ అధికార దుర్వినియోగానికి పాల్పడిందని పిల్లి శాపనార్థాలు చేసింది. ఇక తమదే అధికారం అంటూ హుం కరిస్తున్న బీజేపీ ఆశించిన స్థాయి ప్రజా మద్దతును కూడగట్ట లేక పోయింది.మొత్తంగా కాంగ్రెస్ తనకు తిరుగులేదని నిరూపించింది.

---

## 19 నుంచి శుభముహూర్త కాలం

**• ఎప్రిల్ 29 వరకు ఉంటాయంటున్న పండితులు**




**కాకినాడ,ఫిబ్రవరి13:** ధనుర్మాసం.. మౌఢ్యమితో శుభ ముహూర్తాలు లేక ఇంతకాలు వివాహాలు, ఇతర శుభకార్యాల జరగలేదు. ముహూర్తాలు లేక వివాహాలు నిలిచి పోయిన వారికి ఇది శుభవార్తే. ఈ నెల 19వ తేదీ నుంచి వరుస ముహూర్తాలతో పెళ్లి సందడి ప్రారంభం కానుంది. నాలుగు నెలల పాటు వరుస ముహూర్తాలతో వివాహ వేదికలు కళకళ లాడనున్నాయి. మౌఢ్యమి రోజుల్లో పెళ్లిళు, ఇతర శుభకార్యాలు చేసుకుంటే శుభ ప్రథంగా ఉండదని పండితులు చెప్పారు. దీంతో ఆయా దినాల్లో ఆయా కార్యాలు జరగలేదు. ఈక్రమంలో మే వరకు అన్ని రకాల శుభకార్యాలకు అనుకూల మైన రోజులు ఉన్నట్లు పండితులు చెపుతున్నారు. ఫిబ్రవరి 19 నుంచి ఏప్రిల్ 29 వరుకు ముహూర్తాలు ఉన్నట్లు పండితులు ప్రకటించారు.మౌఢ్యమి కారణంగానే డిసెంబరు నుంచి శుభ ముహుర్తాలు లేవు. ఈ కారణంగా వివాహాలు, ఇతర శుభకార్యాలు నిలిచిపోయాయి. ఈ సంవత్సరం ఎక్కువ ముహూర్తాలు ఉన్నందున వివాహాలు కూడా ఎక్కువగా జరిగే అవకాశం ఉంది. దీంతో అటు వస్త్ర, బంగారం వ్యాపారాలు కళకళ లాడనున్నాయి.

## శివరాత్రి 15 ఆదివారమే

**• తేల్చి చెప్పిన పండితులు**

**శ్రీశైలం,ఫిబ్రవరి13:** పరమ శివుడి పవిత్రమైన పర్వదినం మహా శివరాత్రి. మహా శివరాత్రి రోజు ఉపవాసంతో జాగారం చేస్తే ఎంతో పుణ్యంగా భావిస్తారు హిందూవులు. ఈ ఏడాది పండుగ ఏ రోజు వచ్చింది.. 15వ తేదీనా.. 16వ తేదీనా.. ఆదివారమా.. సోమవారమా అనే సందేహం చాలా మందిలో వ్యక్తం అవుతుంది. అందరూ 15వ తేదీనే మహారాత్రి అంటున్నా.. కొందరు మాత్రం 16వ తేదీ కదా అనే సందేహం వ్యక్తం చేస్తున్నారు. హిందూ మతంలో అత్యంత పవిత్ర పండుగల్లో ఒకటి అయిన మహాశివరాత్రి ఫిబ్రవరి 15వ తేదీ నాడు జరుపుకోవాలని పండితులు నిర్ణయించారు. చతుర్దశి తిథి ప్రారంభం: ఫిబ్రవరి 15 సాయంత్రం 5:04 గంటలకు ప్రారంభమై, తిథి ముగింపు: ఫిబ్రవరి 16 సాయంత్రం 5:34 గంటల వరకు ఉంటుంది. నిషిత కాల ముహూర్తం : ఫిబ్రవరి 15 12:09 నుండి 1:01 ఉంటుంది. హిందూ పండుగలను



సాధారణంగా ఉదయ తిథి ..సూర్యోదయం.. ఆధారంగా జరుపుకున్నప్పటికీ, నిషిత కాలంలో చతుర్దశి వచ్చే రోజున మహాశివరాత్రిని జరుపుకుంటారు. ఈ నియమం ఆధారంగా, మహాశివరాత్రిని ఫిబ్రవరి 15న జరుపుకుంటారు. మహాశివరాత్రి రోజు అభిషేకం చేసేందుకు శుభ ముహూర్త సమయాలు మహాశివరాత్రి రోజు రాత్రి శివుని పూజకు అత్యంత పవిత్రమైన సమయం నిషిత కాలం అని పండితులు సూచిస్తున్నారు.

---

## రష్యా నుంచి 288 ఎస్-400 క్షిపణుల కొనుగోలు

**రూ.10,000 కోట్ల ఒప్పందానికి గ్రీన్ సిగ్నల్**


**మరింత పటిష్టం కానున్న భారత్ రక్షణ రంగం**



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి13:** భారత రక్షణరంగ పటిష్టత దిశగా మరో కీలక ముందడుగు పడింది. రష్యా నుంచి 288 ఎస్–400 క్షిపణుల కొనుగోలుకు రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో డిఫన్స్ అక్విజిషన్ కౌన్సిల్ సుమారు రూ.10,000 కోట్ల ఒప్పందానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఫాస్ట్ ట్రాక్ పద్ధతిలో జరిగే ఈ కొనుగోళ్లలో 120 స్వల్ప శ్రేణి క్షిపణలు, 168 సుదీర్ఘ శ్రేణి క్షిపణలు ఉన్నాయి. ఇప్పటికే కాంట్రాక్ట్ జరిగిన మరో రెండు ఎస్–400 వ్యవస్థలు ఈ ఏడాది జూన్, నవంబర్‌లో భారత్‌కు అందనున్నాయి. ఆపరేషన్ సిందూర్' సమయంలో ఉపయోగించిన క్షిపణుల నిల్వలను పునరుద్ధరించడం, వాయి రక్షణ సామర్థ్యాన్ని పెంచుకోవడం తాజా కొనుగోళ్ల ముఖ్య ఉద్దేశంగా డిఫెన్స్ వర్గాలు తెలిపాయి. ఇదేవిధంగా చైనా, పాకిస్థాన్ సరిహద్దుల వద్ద భారత వాయు రక్షణ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని, 400 కిలోమీటర్ల పరిధిలో వైమానిక ముప్పును సమర్థవంతంగా ఎస్–400 వ్యవస్థ అడ్డుకుంటుందని పేర్కొన్నాయి. పాకిస్థాన్‌తో గత ఏడాది తలెత్తిన ఉద్రిక్తతలు, ఆపరేషన్ సిందూర్ సమయంలో ఎస్–400 వ్యవస్థ శత్రువుల వెన్నులో చలిపుట్టించింది. 314 కిలోమీటర్ల దూరంలోని పాక్ యుద్ధ విమానాన్ని కుప్పకూల్చింది. ఆదంపూర్, భుజ్ సెక్టార్లలో ఈ వ్యవస్థను మోహరించడంతో పాక్ గత్యంతరం లేని పరిస్థితుల్లో తమ యుద్ధ విమానాలను ఆఫ్ఘనిస్థాన్, ఇరాన్ సరిహద్దులకు తరలించాల్సి వచ్చింది. ప్రస్తుతం కొనుగోలు చేయనున్న 400 కి.మీ, 200 కి.మీ, 150 కి.మీ, 40 కిలోమీటర్ల శ్రేణి క్షిపణులు శత్రువుల విమానాలు, డ్రోన్ దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టగలవు.

## చీనాబ్ నదిపై సావల్‌కోట్ ప్రాజెక్టు

**వివరాలు కోరిన పాక్ విదేశాంగ ప్రతినిధి**



**ఇస్లామాబాద్,ఫిబ్రవరి13:** కశ్మీర్‌లో చీనాబ్ నదిపై భారత్ నిర్మించనున్న సావల్‌కోట్ ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలు ఇవ్వాలని పాకిస్థాన్ కోరింది. ఈ మేరకు భారత్‌కు లేఖ రాసినట్లు ఆ దేశ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి తాహిర్ వెల్లడించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సావల్‌కోట్ ప్రాజెక్టు అంశాన్ని ఇది వరకే ఇండస్ వాటర్ కమిషనర్ల స్థాయిలో చర్చించినట్లు తెలిపారు. ఇదే అంశంపై గతేడాది జులైలో పాక్ ఇండస్ వాటర్ కమిషనర్ భారత్‌కు లేఖ రాసినట్లు చెప్పిన ఆయన.. తాజాగా మరోసారి లేఖ రాశారని అన్నారు.'ఫిబ్రవరి 11న పాక్ ఇండస్ వాటర్ కమిషనర్, భారత్ ఇండస్ వాటర్ కమిషనర్‌కు లేఖ రాశారు. సింధు జలాల ఒప్పందం 1960 అనుసరించి సావల్‌కోట్ ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను ఇవ్వాలని లేఖలో కోరారు.' అని తాహిర్ మీడియాకు వివరించారు. గతేడాది ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాక్‌పై భారత్ చర్యలకు ఉపక్రమించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే సింధు నదీ జలాల ఒప్పందం అమలును నిలిపివేసింది.చీనాబ్ నదిపై సావల్‌కోట్ జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మించాలనే ప్రతిపాదన 1980ల నుంచే ఉంది. దీనిపై పాకిస్థాన్ అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో దాదాపు 40 ఏళ్లుగా పక్కన పెట్టాల్సి వచ్చింది. అయితే, సింధూ జలాల ఒప్పందం అమలు నిలిపివేయడం.. దీంతో ఈ ప్రాజెక్టు నిర్మాణానికి ఎటువంటి అడ్డంకులు లేకపోవడంతో ప్రభుత్వం దీనిపై దృష్టి సారించింది. 1856 మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఈ ప్రాజెక్టు నిర్మాణానికి దాదాపు రూ.22 వేల కోట్లు ఖర్చు కానున్నట్లు అంచనా. రెండు దశల్లో దీన్ని నిర్మించనున్నారు.

## వడ్డె నాగేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన

- కాగజ్నగర్ మండల మాలి సంఘం జనరల్ సెక్రెటరీ,కోసిని సర్పంచ్ హనుమంతు



**ఆసిఫాబాద్ ఫిబ్రవరి 13,** :కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియోజకవర్గంలోని సిర్పూర్ కాగజ్నగర్ మండలం కోసిని గ్రామంలో వడ్డె నాగేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను కాగజ్నగర్ మాలి సంఘం జనరల్ సెక్రెటరీ వాసాకే హనుమంతు ప్రారంభిం చారు. అనంతరం కోసిని గ్రామ సర్పంచ్ వాసాకే హను మంతు మాట్లాడుతూ.... పడ్డె నాగేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వాటర్ ప్లాంట్ ప్రారంభించడం జరిగిందని అన్నారు. గ్రామ ప్రజలు అనారోగ్యాల బారిన పడకుండా స్వచ్ఛమైన నీరు త్రాగాలని వడ్డే నాగేష్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారని అన్నారు. పడ్డె నగేష్ కోసిని గ్రామంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం పై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారని అన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని పరిగణలోకి తీసుకొని చుట్టు ప్రక్కల ప్రజానీకానికి సరసమైన ధరలు మంచినీటి సరఫరా చేయాలని అన్నారు ఇలాంటి మంచి రంగాలలో గ్రామ యువత ముందుకు రావాలని గ్రామాన్ని ప్రగతివైపు తీసుకువెళ్లాలని ప్రతి ఒక్కరు తమ వంతు పాత్ర పోషించాలని అన్నారు. పడ్డె నాగేష్ మాదిరిగా యువత ముందుకు వస్తే ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందించ డంలో తాను చొరవ తీసుకుంటా నని కాగజ్నగర్ మండల మాలి సంఘం జనరల్ సెక్రెటరీ కోసిని గ్రామ సర్పంచ్ వాసాకే హనుమంతు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వడ్డె రవీందర్, వార్డ్ మెంబర్ గుర్లే శ్రీనివాస్, కానిస్టేబుల్ ఆది తిరుపతి రవీందర్, గ్రామ యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదాలు అరికట్టేందుకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాట్లు

- రోడ్డు ప్రమాదాల నియంత్రణ.. ఎస్సై అనిల్ కుమార్



**కొమరంబీమ్ ఆసిఫాబాద్: ఫిబ్రవరి 13** :కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం పెంచికల్ పేట్ మండలం కేంద్రంలో రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు పోలీసులు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేశారు. ఎస్సై అనిల్ కుమార్ఆధ్వర్యంలో మార్గదర్శకత్వంలో కస్తూర్బా పాఠశాల, ఎల్లూర్ ఆశ్రమ పాఠశాల, ఎల్లూర్ చర్చి చౌరస్తా మరియు పాత పోశమ్మ కూడలి ప్రాంతాల్లో ఈ బ్రేకర్లు అమర్చారు. ఈ ప్రాంతాల్లో విద్యార్థుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. అధిక వేగంతో వెళ్లే వాహనాలను నియంత్రించడమే లక్ష్యంగా ఈ చర్య తీసుకున్నారు. “స్పీడ్ బ్రేకర్ల వల్ల స్కూళ్ల సమీపంలో ప్రమాదాలు తగ్గుతాయని ఆశిస్తున్నాం” అని ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు. ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రత నియ మాలు పాటించాలనివారు సూచించారు. స్థానికులు ఈ చర్యను అభినందించారు.

## సమాజ సేవకు నేను సైతం అంటున్న చింత రామకృష్ణ



**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు,ఫిబ్రవరి 13,** :సమాజ సేవ కు నేను సైతం అంటూ రక్తాన్ని అందిస్తూ తన దాతృత్వాన్ని చాటుకుంటున్నారు చింత రామకృష్ణ. అబ్దుల్ కలాం అవార్డు గ్రహీత 45 సార్లు రక్తదానం చేసిన చింత రామకృష్ణకు ఆయన స్నేహితులు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఆయన సేవలను గుర్తించి ఈ సన్మానం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ,

తనకు మెగాస్టార్ చిరంజీవి స్ఫూర్తి అని అన్నారు. ఎప్పుడైనా, ఏవరీకైనా రక్తం అవసరమైనా అందించడానికి సిద్ధంగా ఉంటానని అన్నారు.

## 42వ మహాశివరాత్రి తాటిపల్లి కుర్తా జాతర ప్రారంభోత్సవం



**కొమరంబీమ్ ఆసిఫాబాద్:ఫిబ్రవరి 13:**
కొమరంబీమ్ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం కౌటాల మండలం తాటిపల్లి గ్రామ శివారులోని వరద నది ఒడ్డున ఉన్న కుర్తా శ్రీ శివ సిద్ధి హనుమాన్ మందిర్ లో 2026ఫిబ్రవరి 13 నుండి 2026ఫిబ్రవరి 17 వరకు జరిగే మహాశివరాత్రి జాతర మహోత్సము ను బడగే సంతోష్ సర్పంచ్, డోశీగ్రే కేశవ్ రావ్ ఉప సర్పంచ్ తాటిపల్లి,ఎల్మలే దత్తు పటేల్ హిందూవాహినికొమరం బీమ్ జిల్లా సహాప్రముఖ్, చేతుల మీదుగా ప్రతేక పూజలు చేసి, రేబిన్ కట్ చేసి ప్రారంబించారు. ఇట్టి కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ రావుత్ రాందాష్, హన్మంతు, గోండే నితీష్, వార్డ్ మెంబెర్స్ అరవింద్, రాజేందర్, ఇప్ప సుధాకర్, ఆలయ పూజారి, ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులుతదితరులు పాల్గొన్నారు...

## గర్భిణి మహిళలకు మెరుగైన వైద్య సౌకర్యాలు,ఇంటి నుంచి దవాఖానాలకు సురక్షిత ప్రయాణం

- సిర్పూర్(టి)ప్రాథమిక ఆరోగ్య కేంద్రపరిధిలో102 అంబులెన్స్ సేవలు విస్తృతంగా అందు బాటు లో ఉన్నాయి
- సద్వినియోగం చేసుకోవాలి 102 అంబులెన్స్ డిస్ట్రిక్ట్ మేనేజర్ నరేష్ యాదవ్

**ఆసిఫాబాద్: ఫిబ్రవరి,13:**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో 102 అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని 102 అంబులెన్స్ డిస్టిక్ మేనేజర్ నరేష్ యాదవ్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ..గర్భిణీ మహిళలకు ఇంటి నుంచే హాస్పిటల్ వరకు సురక్షితంగా ప్రయాణించడం జరుగుతుందని అన్నారు. 102 అంబులెన్స్ సేవలు ప్రజలకు విస్తృతంగా అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఈ సేవల ద్వారా గర్భిణీ మహిళలకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందించడం జరుగుతుందని తెలిపారు.







సిర్పూర్ (టి) మండల సిహెచ్సి కేంద్రంలో ఉన్న 102 అంబులెన్స్ ద్వారా, సంబంధిత పిహెచ్ సి పరిధి లోని సబ్ సెంటర్ల

గ్రామాల్లో ఆశా వర్కర్లు,ఏఎన్ఎంల సహకారంతో గర్భధారణ నెల నుండి ప్రసవం అయ్యే వరకు గర్భిణీ మహిళ లను వారి ఇంటి దగ్గర నుంచే హాస్పిటల్కు తీసుకెళ్లి, చెకప్ పూర్తయ్యాక మళ్లీ సురక్షితంగా ఇంటి వద్దకు చేర్చడం జరుగు తుందని అన్నారు. అదేవిధంగా స్కానింగ్ అవసరం ఉన్న వారికి, బ్లడ్ ట్రాన్స్ఫ్యూజన్ అవసరమైన గర్భిణీ మహిళలను అవసరాన్ని బట్టి కాగజ్నగర్, మంచిర్యాల జిల్లా ప్రభుత్వ దవఖానాలకు 102 అంబులెన్స్ ద్వారా తీసుకపోవడం జరుగుతుందని అన్నారు. ఇక ప్రభుత్వ ఆసుపత్రు ల్లో ప్రసవం పూర్తయ్యాక మదర్ అండ్ బేబీ ఇద్దరినీ సురక్షితంగా వారి నివాస ప్రాంతానికి చేర్చే బాధ్యతను కూడా 102 అంబులెన్స్ నిర్వహిస్తుందని అన్నారు. ఈ విధంగా సిర్పూర్ (టి) మండల ప్రజలకు 102 సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని అన్నారు. ఈ సేవల ద్వారా ఇప్పటికే ఎంతోమంది లబ్ధి పొందుతున్నారని తెలిపారు సిర్పూర్(టి)మండల ప్రజలు102 అంబులెన్స్ సేవలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని డిస్టిక్ మేనేజర్ నరేష్ యాదవ్ తెలిపారు. 102 అంబులెన్స్ సర్వీస్ నిబద్ధతతో సేవలందిస్తూ ప్రజల ప్రశంసలు పొందుతున్నా రని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 102 పైలట్ గోపాల్ , డిస్టిక్ మేనేజర్ నరేష్ యాదవ్ తదితరులు పాల్గొ న్నారు.

## యువత సన్మార్గంలో పయనించాలి

- చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి
- పూజ్య శ్రీ డాక్టర్ బసవలింగ అవధూత మహారాజ్
- ముగిసిన యోగా సాధన తరగతులు

**జుక్కల్: ఫిబ్రవరి 13,** :కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలం బస్వాపూర్ గ్రామంలో నేటి యువత సన్మార్గంలో పయనించాలి. అని పూజ్య శ్రీ డాక్టర్ బసవలింగ అవధూత మహారాజ్ (మల్లయ్యగిరి ఒడెగల్ మాడి ఆశ్రమ పిఠధిపతి) గ్రామం. కుప్పానగర్, మండలం ఝరాసంగం, జిల్లా సంగారెడ్డి సూచించారు. ప్రధానంగా యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉన్నప్పుడే అభివృద్ధి పయనంలోకి వస్తారని పేర్కొ న్నారు. జుక్కల్ మండలంలోని బస్వాపూర్ గ్రామంలో గత ఐదు రోజులుగా కొనసాగిన యోగా సాధన శిక్షణ శిబిరం తరగతులు శుక్రవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా పూజ్య శ్రీ బసవలింగ అవధూత మహారాజ్ మాట్లాడుతూ:-- ప్రస్తుతం ఏ రంగం చూసిన యువతదే ప్రధాన పాత్ర ఉంటుందని, అలాంటి యువత దేవుడు సూచించిన సన్మార్గాన్ని ఎంచుకోవాలని పేర్కొన్నారు. విద్య, వైద్య, రాజకీయం.. ఇలా అన్ని రంగాల్లోనూ



యువత అభివృద్ధిని సాధించాలని సూచించారు. తల్లిదండ్రులు దైవంతో సమానమని వారిని నిత్యం పూజించాలని, గౌరవిం చాలని అన్నారు. కుటుంబ సభ్యులతో పాటు ఇరుగుపొరుగు వారితో కూడా గౌరవ మర్యాదలతో ముసులుకోవాలని తెలిపారు. జూదం, మట్కా, గంజాయి, మద్యం.. ఇలాంటి చెడు వ్యసనాలను ఎట్టి పరిస్థితుల్లోనూ దరిచేయకుండా ఉండాలని సూచించారు. ముగిసిన తరగతులు...యోగ సాధనతో అన్ని రోగాలను అధిగమించవచ్చని పూజ శ్రీ బసవలింగ అవధూత పేర్కొన్నారు. నిత్యం సూర్యోదయానికి ముందుగానే యోగ సాధన చేయాలన్నారు. యోగ సాధనకు వయసుతో పని నిమిత్తం లేదని, అందరూ అన్ని వర్గాల వారు, అన్ని వయసుల వారు యోగ సాధన చేయవచ్చన్నారు. గత ఐదు రోజులుగా కొనసాగిన యోగ సాధన శిక్షణ తరగతులు శుక్రవారంతో ముగిశాయి. ఈ శిక్షణ తరగతులకు తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక తో పాటు ఆంధ్రప్రదేశ్ లోని చాలా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తగిలి వచ్చారు.
శిక్షణ తరగతులు సాగిన ఐదు రోజులపాటు అందరికీ అన్నదానం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేలాదిగా భక్తులు పాల్గొన్నారు.

## భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన మన్యం జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి

**పార్వతీపురం మన్యం జిల్లా,పాచిపెంట,ఫిబ్రవరి 13,** పార్వతీపురం మన్యం జిల్లా, కొమరాడ మండలం,గుంప గ్రామంలోని శివాలయానికి, పాచిపెంట మండలంలో గల పారమ్మకొండకు ఫిబ్రవరి 15న జరిగే శివరాత్రి పర్వదినాన అధిక సంఖ్యలో భక్తులు వచ్చేఅవకాశం ఉన్నందున పోలీసుశాఖ ఏర్పాటు చేస్తున్న భద్రత ఏర్పాట్లును జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి ఫిబ్రవరి 13న స్వయంగా పర్యవేక్షించి,అధికారులతో సమీక్షించారు. సామాన్య ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, భక్తులకు క్యూ లైన్లను ఏర్పాటు చేసి, లైటింగ్ ఏర్పాటు చేసి, పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టమ్ ద్వారా త్వరితగతిన దర్శనాలు అయ్యే విధంగా చూడా లన్నారు. రాత్రి సమయంలో నిర్వహించే జాగరణ కార్యక్రమాల దృష్ట్యా అదనపు గస్తీ ఏర్పాటు చేయాలని, అనుమానాస్పద కదలి కలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ట్రాఫిక్ రెగ్యు లేషను, గొలుసు, జేబు దొంగతనాలు, ఈవ్ టీజింగు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. అదే విధంగా మఫ్టీలో పోలీ సులను నియమించి, అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చూడాలన్నారు. వాహనాల పార్కింగుకు ఏర్పాటు చేసిన స్థలాలను పరిశీలించారు. నేరాలను నియంత్రించేందుకు సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని, క్యూ లైన్స్ వద్ద ఏర్పాటు చేసిన




బ్యారికేడ్స్ పరిశీలించి, దృడంగా ఉండేలా పటిష్ట చర్యలు తీసుకో వాల న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటుగా పార్వతీపురం ఏఎస్పీ మనీషా రెడ్డి , ఎస్పీ సిఐ రమణమూర్తి పార్వతీపురం రూరల్ సిఐ రంగనాథం, సాలూరు రూరల్ సిఐ రామకృష్ణ, కొమరాడ ఎస్సై జగదీశ్ నాయుడు, పాచిపెంట ఎస్సై అర్జున్ దేవాదాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలు అరికట్టెందుకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాట్లు...

- రోడ్డు ప్రమాదాల నియంత్రణ.. ఎస్సై అనిల్ కుమార్

**కొమరంబీమ్ ఆసిఫాబాద్: ఫిబ్రవరి 13** :కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం పెంచికల్ పేట్ మండలం కేంద్రంలో రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు పోలీసులు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేశారు. ఎస్సై అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మార్గదర్శకత్వంలో కస్తూర్బా పాఠశాల, ఎల్లూర్ ఆశ్రమ పాఠశాల, ఎల్లూర్ చర్చి చౌరస్తా మరియు పాత పోశమ్మ




కూడలి ప్రాంతాల్లో ఈ బ్రేకర్లు అమర్చారు. ఈ ప్రాంతాల్లో విద్యార్థుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. అధిక వేగంతో వెళ్లే వాహ నాలను నియంత్రించడమే లక్ష్యంగా ఈ చర్య తీసుకున్నారు. “స్పీడ్ బ్రేకర్ల వల్ల స్కూళ్ల సమీపంలో ప్రమాదాలు తగ్గుతాయని ఆశిస్తున్నాం” అని ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు. ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలు పాటించాలనివారు సూచించారు. స్థానికులు ఈ చర్యను అభినందించారు.

## పొలంబడిలో సరికొత్త ప్రయోగాలు

**పార్వతీపురం మన్యం జిల్లా ,పాచిపెంట,ఫిబ్రవరి 13** రైతులకు పంటలపై విషయ పరిజ్ఞానాన్ని పెంచి ఖర్చు తగ్గించి ఆదాయం పెంచడం కోసం 14 వారాలపాటు నిర్వహించే పొలంబడి కార్యక్రమంలో భాగంగా ఆరవ వారం పొలంబడి పనుకోవలస రైతు సేవా కేంద్రం పరిధిలో కోస్టు వలస గ్రామంలో నిర్వహించబడింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు మాట్లా డుతూ పొలంబడి కార్యక్రమంలో గ్రామ రైతులం దరూ పాల్గొనాలని ప్రతి వారం సరికొత్త ప్రయో గాలు నిర్వహించడం జరుగుతుందని దాని ద్వారా రైతులలో అవగాహన పెరుగుతుందని తెలిపారు. గతంలో వేప కషాయం ద్రావణం తయారీ ఘన జీవామృతం తయారీ వంటివి జరిగాయని ఈ




వారం తెలంగాణ లో ఒక అభ్యుదయ రైతు చేసిన ప్రయోగాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు.
ప్రయోగం: వరి నూకలు, సోయా పౌడర్ తో కలుపు నివారణ. ఒక ఎకరం మడికి వరి నాటిన మూడు రోజుల లోపు 25 కిలోల వరి నూకలు దానికి కొంత సోయాచిక్కుడు పిండి కలిపి చల్లుకుంటే కలుపు నివారణ జరగడమే కాకుండా పంట ఆరోగ్యంగా ఎదుగుతుందని తెలిపిన విషయాన్ని రైతు పాపారావు పొలంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ విధానంలో ఎరువులు కూడా వాడాల్సిన అవసరం ఉండదని తెలిపారని ఈ ప్రయోగం సఫలమైతే రైతుకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని వ్యవసాయ అధికారి తెలిపారు గతవారం నిర్వహించిన రైతుల పోటీలో ఘన జీవామృతం తయారీని చక్కగా వివరించిన మహిళా రైతు ఉర్లీ జన్ని లలిత కు బహుమతి అందించారు.
ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహా యకులు ప్రమీల క్లస్టర్ ఇంచార్జ్ విజయ్ పాల్గొన్నారు.


## పరిగి కౌంటింగ్ కేంద్రం వద్ద తీవ్ర ఉత్రికత

### - బిఆర్ఎస్ కాంగ్రెస్ నాయకుల మధ్య చిన్నపాటి ఘర్షణ



**పరిగి ఫిబ్రవరి :** ఈనెల 11న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 13న నిర్వహించిన ఫలితాల్లో భాగంగా వికారాబాద్ జిల్లా పరిగి కౌంటింగ్ కేంద్రం వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. స్వాతంత్ర అభ్యర్థి కోసం ఘర్షణకు పాల్పడిన ఇరుపార్టీల నాయకులు, మున్సిపా లిటీలో మొత్తం 18 వార్డులకు గాను 8 బిఆర్ ఎస్,8 కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోగా ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు గెలిచారు. ఇరు పార్టీలకు సమానంగా రావ డంతో స్వతంత్ర అభ్యర్థులను తమ పార్టీలలో చేర్చుకునేందుకు కాంగ్రెస్, బిఆ ర్ఎస్, నాయకులు తీవ్ర ప్రయత్నాలు చేశారు. ఆఖరికి చిన్నపాటి ఘర్షణలకు కూ డా పాల్పడినట్టు సమాచారం ముఖ్యంగా 3వ వార్డు స్వతంత్ర అభ్యర్థిని కాంగ్రెస్ నేతలు తీసుకువెళ్లేందుకు ప్రయత్నించారు. దీంతో కాంగ్రెస్ నేతలను బిఆర్ఎస్ శ్రేణులు అడ్డుకున్నారు. అక్కడ బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులతో బిఆర్ఎస్ నేతలు వాగ్వాదానికి దిగారు. పోలీసులు కాంగ్రెస్ నాయకులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారంటూ కౌంటింగ్ కేంద్రం ఎదుట బిఆర్ఎస్ నేతలు నిరసన చేపట్టారు. పరిగి మున్సిపల్ పీఠం ఎవరు కైవాసం చేసుకుంటారోనని పరిగి నియోజకవర్గ ప్రజలు ఉత్కంఠంగా ఎదురుచూస్తున్నారు.

## శ్రీశైల క్షేత్రానికి చేరుకున్న శివస్వాములు



**పరిగి ఫిబ్రవరి 14 :** వికారాబాద్ జిల్లామండలం బొంపల్లి గ్రామానికి చెందిన శివస్వాములు శ్రీశైల పుణ్య క్షేత్రానికి పాదయాత్రగా ఈ నెల 7వ తేదిన గ్రామానికి చెందిన ముద్దం శ్రీనివాస్, అప్పగాళ్ల శ్రీనివాస్, కె.శివ, కె. అరుణ్, ఏ.శ్రీనివాస్, కె. తన్విక గ్రామ శివాలయంలో ప్రత్యేక పూజలు చేసి ఇరుముడితో శనివారం పాదయాత్రగా పయనమయ్యారు. గత ఆరు రోజులుగా 370 కీలోమీటర్లు పాదయాత్ర చేస్తూ శ్రీశైల దైవ క్షేత్రానికి శుక్రవారం చేరుకున్నారు. దీంతో శ్రీశైల భ్రమరాంబ మల్లీకార్జున స్వామిని దర్శించుకొని ఇరుముడిని సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

## వాస్తు ప్రకారం చేతిలో డబ్బు నిలవాలంటే వీటిని ఫాలో అవుతున్నారేమో చూసుకోండి




కొందరు ఎంత కష్టపడుతున్నా వారికి చేతిలో డబ్బు నిలవదు. ఏం చేయాలో అర్థం కాదు. ఎందుకా అని ఆలోచిస్తుంటారు. వాస్తు దోషాలేమైనా ఉన్నాయోమో అని నిపుణులను సంప్రదిస్తుంటారు. ఇంటిని చూపిస్తుంటారు. ఆర్థికంగా చేతిలో డబ్బు నిలవడానికి, ఇబ్బందులు ఎదురవకుండా ఉండటానికి, ధనప్రవాహాన్ని అడ్డుకోకుండా ఉండటానికి చిన్న చిన్న చిట్కాలు ఉన్నాయి. వాటిని అనుసరిస్తే సమస్యలన్నీ తీరిపోతాయని వాస్తు నిపుణులు తెలియజేస్తున్నారు. వాటిగురించి తెలుసుకుందాం.డబ్బు, ఆభరణాలు బీరువాలో ఉండాలి.అది దక్షిణం వైపు గోడకు ఆనించి ఉండాలి.బీరువాపై బరువైన వస్తువులు ఉండకూడదు.చీకటి గదుల్లో డబ్బును అసలు దాచకూడదు.ఇతర దుస్తులు ధరించొద్దు.ఆభరణాలు పంచుకోవద్దు.

పనిచేయని అన్ని వస్తువులను బయట పారేయాలి.అల్మారాలను ఎప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలి.ఇంటి మూలలు క్రమం తప్పకుండా శుభ్రం చేసుకోవాలి.మాస్టర్ బెడ్ రూం నైరుతి దిశలో ఉండాలి.మంచానికి ఎదురుగా అద్దం ఉండకూడదు.

దీనివల్ల అనారోగ్యం కలుగుతుంది.సంపాదించిన డబ్బంతా చికిత్సకే అయిపోతుంది.ఎలక్ట్రానిక్ వస్తువులు బెడ్ రూంలో ఉంటే మానసికంగా ఒత్తిడి పెరుగుతుంది.వాటిని దూరంగా ఉంచండి.వంటగది అన్నపూర్ణకు ఆవాసం.

మరమ్మతులు, లీకేజీలు, పనికిరాని వస్తువులుంటే వెంటనే తొలగించాలి.ఇంటి ప్రధాన ద్వారం శుభ్రంగా ఉండాలి.అక్కడ చిందర వందరగా చెప్పులు విడవకూడదు.

ప్రతిరోజూ అక్కడ ఊడ్చి ముగ్గ వేయాలి.ద్వారానికి ఎదురుగా తులసికోట ఉండాలి.

## బుధాదిత్య రాజయోగంతో ఈ రాశులవారి జాతకాలు మారుతున్నాయ్




ఫిబ్రవరి 13, 2026న గ్రహ సంచారాల ప్రభావం ద్వాదశ రాశులపై ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. నేడు సూర్యుడు కుంభరాశి లోను, నేడు చంద్రుడు మిథున రాశిలో గోచరి స్తున్నాడు. కుంభరాశిలో సూర్యుడు, బుధుడు కలిసి ఉండటం వల్ల కొన్ని రాశులకు ఇది మంచి అవకాశాలను తీసుకురాగా, మరికొన్ని రాశుల వారు జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది. ఫిబ్రవరి 13 శుక్రవారం నాడు ద్వాదశ రాశులవారి జాతకాలు ఏ విధంగా ఉన్నాయో చూద్దాం.మేష రాశిఫిబ్రవరి 13న మేషరాశి వారికి పనుల్లో పురోగతి కనిపిస్తుంది. ఆర్థిక విషయాల్లో ఇబ్బందులు తొలగిపోయి అంతా ప్రశాంతంగా ఉంటుంది. కుటుంబ సభ్యులతో ఆనందంగా సమయం గడిపే అవకాశం ఉంటుంది.వృషభ రాశివృషభ రాశి జాతకులు నేడు ఖర్చుల విషయంలో జాగ్రత్తగా ఉండాలి. అనవసర విషయాలపై మనసు పెట్టకుండా ఉండాలి. సహనంగా వ్యవహరించడం మంచిది.మిథున రాశిమిథున రాశి వారికి నేడు చంద్ర ప్రభావంతో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. కీలక నిర్ణయాలు తీసుకునేందుకు అనుకూల సమయం.కర్కాటక రాశికర్కాటక రాశి వారికి నేడు మిశ్రమ ఫలితాలు ఉన్నాయి. ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం. ఎక్కువగా విశ్రాంతి తీసుకోవడం మంచిది.సింహరాశిసింహ రాశి వారికి నేడు బుధ సూర్యుల కలయిక కారణంగా మంచి జరుగుతుంది. స్నేహితుల సహకారం లభిస్తుంది. ఉద్యోగ రంగంలో మంచి వార్తలు వినే అవకాశం ఉంది.కన్యారాశికన్య రాశి వారికి నేడు అధికారుల నుంచి మద్దతు లభిస్తుంది. పనిభారం పెరుగుతుంది. ఏ పని చేసినా కన్యా రాశి వారు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి.తులారాశితుల రాశి వారికి నేడు ప్రయాణ సూచనలు ఉన్నాయి.

## ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా, అయితే డయాబెటిస్ మొదలవుతున్నట్లే



డయాబెటిస్. మారుతున్న జీవనశైలి కారణంగా మధ్య కాలంలో చిన్న వయసులోనూ చాలా మంది డయాబెటిస్ బారిన పడుతున్నారు. ఒత్తిడి, వ్యాయామం చేయకపోవడం, నిద్రలేమి, ఊబకాయం వంటి వివిధ కారణాల వల్ల చాలా మంది ఈ సమస్య ఎదుర్కొంటున్నారు. అయితే, డయాబెటిస్ ప్రారంభ లక్షణాలను ముందుగా గుర్తించకపోవడం వల్ల ఈ సమస్య మరింత తీవ్రతరం అవుతోంది. ఫలితంగా అనేక దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలకు దారి తీస్తోంది. డయాబెటిస్ ను లక్షణాల ద్వారా ముందుగా గుర్తించడంద్వారా దానిని నివారించడంతో పాటు జీవనశైలిలో మార్పులు చేసుకునే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.ప్రీ డయాబెటిస్లో రక్తంలో గ్లూకోస్థాయిలో సాధారణం కంటే ఎక్కువగా ఉంటాయి. అయితే మధుమేహం బాధితులకు ఉన్నంతగా ప్రీ డయాబెటిస్ బాధితులకు ఆ సమస్య ఉండదు. ప్రీ డయాబెటిస్ ఉన్న వారిలో రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు 100 మిల్లీగ్రాముల నుండి 125 మిల్లీగ్రాముల వరకు ఉంటాయి. హెచ్బీఏ1సీ స్థాయిలు 5.7 నుండి 6.4 వరకు ఉంటాయి. ప్రీ డయాబెటిక్ పేషంట్లలో దాదాపు 70 శాతం మంది డయాబెటిక్ అవుతారు. ప్రారంభ సంకేతాలతో పాటు శరీరంలో కనిపించే మార్పులను గుర్తించడం వల్ల రోగనిర్ధారణ త్వరగా చేయడంతో పాటు మెరుగైన చికిత్సను తీసుకునే వీలు ఉంటుంది. డయాబెటిస్ వ్యాధి బారిన పడినప్పుడు తరచూ మూత్రవిసర్జనకు వెళ్లాల్సి వస్తుంది. రాత్రి సమయంలో మూత్ర విసర్జన మరింత ఎక్కువగా ఉంటుంది. దీంతో దాహం ఎక్కువ అవుతుంది. తగినంత విశ్రాంతి తీసుకున్నప్పటికీ డయాబెటిస్ ఉన్న వారిలో నిరంతరం అలసటగా ఉంటుంది. అలసట ఎక్కువగా ఉంటుంది.

ఈ లక్షణాలు కనిపిస్తే అప్రమత్తం కావాల్సిందేవీటితో పాటుగా శరీర బరువు తగ్గుతుంది. కడుపు నిండా తిన్న తరువాత ఆకలి ఎక్కువగా అవుతుంది. డయాబెటిస్ ను సూచించే లక్షణాల్లో ఇది కూడా ఒకటిగా చెబుతున్నారు. రక్తంలో అధిక చక్కెర స్థాయిలు ఉండడం వల్ల కళ్ల ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. ఫలితంగా కంటి చూపు మసకబారినట్టుగా కనిపిస్తుంది. మధుమేహం ఉన్నవారిలో గాయాలు నెమ్మదిగా నయం అవుతాయి. మధుమేహం కారణంగా శరీరంలో రోగనిరోధక వ్యవస్థ పనితీరు తగ్గడం వల్ల ఇలా జరుగుతుంది. అలాగే రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉండడం వల్ల నరాలు దెబ్బతింటాయి. దీంతో చేతులు, కాళ్లల్లో తిమ్మిర్లు రావడం జరుగుతుంది.ఇటువంటి లక్షణాలు కనిపించిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా వైద్యుడిని సంప్రదించి తగిన చికిత్స తీసుకోవడం చాలా మంచిది. డయాబెటిస్ ప్రారంభ లక్షణాలను ముందుగా గుర్తించడం వల్ల వ్యాధి మరింత తీవ్రతరం కాకుండా మనల్ని మనం కాపాడుకోవచ్చు. డయాబెటిస్ కారణంగా అంతర్గత అవయవాలతో పాటు మొత్తం శరీర ఆరోగ్యం దెబ్బతింటుంది. కొలెస్ట్రాల్ స్థాయిలు కూడా పెరుగుతాయి. విపరీతంగా చెమట పోస్తుంది. శరీరం పొడిబారడం, అలర్జీలు రావడం వంటి సమస్యలు ఎదురవుతాయి. దీంతో, ఈ వ్యాధిని ముందుగా గుర్తించడం వల్ల శరీర ఆరోగ్యం దెబ్బతినకుండా మనల్ని మనం కాపాడుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

## ఉడికించిన నల్ల శనగలను తీసుకుంటే చాలు



కాలా చనా లేదా శనగలు. వీటిని విస్తృతంగా ఉపయోగిస్తారు. పండుగల సమయంలో, ముఖ్యంగా నవరాత్రులు, మహాశివరాత్రి వంటి సందర్భాలలో దీనిని ప్రసాదంగా సమర్పిస్తారు. ఇందులో అధిక ప్రొటీన్, పీచు పదార్థం పుష్కలంగా ఉంటాయి. దీన్ని కూరలు, సూప్, సలాడ్, చిరుతిళ్ల రూపంలో తరచుగా తింటారు. మొలకెత్తిన కాలా చనాని సలాడ్, శాకాహార ఆహారంలో ప్రొటీన్ కోసం ఉపయోగిస్తారు. దీని సూప్ చాలా ప్రత్యేకమైనది.నల్ల శనగల్లో మెగ్నీషియం, ఫోలేట్, పొటాషియం వంటి ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. మెగ్నీషియం, పొటాషియం.. శరీరంలో రక్తపోటు స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. గుండె సంబంధిత వ్యాధులతో ముడిపడి ఉన్న అమైనో ఆమ్లం అయిన హోమోసిస్టీన్ స్థాయి పెరగకుండా ఫోలేట్ నిరోధిస్తుంది. క్రమం తప్పకుండా హైపర్‌టెన్షన్, గుండె జబ్బుల వంటి గుండె సంబంధిత సమస్యల ప్రమాదాన్ని తగ్గించవచ్చు.కాలా చనా ఇనుము, కాల్షియం, యాంటీఆక్సిడెంట్లు వంటి కీలకమైన పోషకాలతో నిండి ఉంటుంది. ఇనుము రక్తహీనతను నివారించి, మహిళల్లో శక్తి స్థాయిలను కాపాడుతుంది. వంద గ్రాముల ఉడికించిన కాలా చనాలో సుమారు 2.9 మి.గ్రా. ఇనుము ఉంటుంది, ఇది మహిళల రోజువారీ అవసరాలలో 16% వరకు తీరుస్తుంది. కాల్షియం ఎముకల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఫ్లేవనాయిడ్లు వంటి యాంటీఆక్సిడెంట్లు మంటను తగ్గించి, ఆక్సీకరణ ఒత్తిడి నుండి రక్షణ కల్పిస్తాయి, తద్వారా మంచి ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తాయి.100 గ్రాముల కాలా చనాలో 8-9 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. ఇందులో పీచు పదార్థం (డైటరీ ఫైబర్) కూడా పుష్కలంగా ఉంది; 100 గ్రాములకు 7-8 గ్రాములు ఉంటుంది, ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, ఎక్కువసేపు కడుపు నిండుగా ఉండేలా చేస్తుంది. ఇది 100 గ్రాములకు 2.9 మి.గ్రా. ఇనుమును అందిస్తుంది. అలాగే, 100 గ్రాములలో 48 మి.గ్రా. మెగ్నీషియం, 291 మి.గ్రా. పొటాషియం, 172 ఎం.సి.జి. ఫోలేట్ కూడా గణనీయమైన మొత్తంలో ఉంటాయి.కాలా చనా తొక్క (పైపొర) పీచు పదార్థంతో సమృద్ధిగా ఉంటుంది. ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగిస్తుంది. తొక్కతో సహా కాలా చనాని తీసుకోవడం వల్ల క్రమబద్ధమైన ప్రేగు కదలికలను ప్రోత్సహించి, మలబద్ధకాన్ని నివారించడం ద్వారా జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఇది ఆరోగ్యకరమైన కొలెస్ట్రాల్ స్థాయిలను నిర్వహించడానికి కూడా సహాయపడుతుంది, తద్వారా గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది.కాలా చనా తొక్కలో ఉండే యాంటీఆక్సిడెంట్ గుణాలు శరీరాన్ని ఆక్సీకరణ ఒత్తిడి, మంట నుండి రక్షిస్తాయి. ఈ యాంటీఆక్సిడెంట్లు రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తాయి, దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. మీ రోజువారీ ఆహారంలో కాలా చనాని దాని తొక్కతో చేర్చుకోవడం వలన మొత్తం పోషక విలువ పెరుగుతుంది, శ్రేయస్సుకు దోహదపడుతుంది.

## అర్ధకేంద్ర యోగంతో ఈ రాశులవారికి డబ్బుల మూటలు



జ్యోతిష్య శాస్త్రంలో దాదాపు 30 సంవత్సరాల సుదీర్ఘ విరామం తరువాత అర్ధ కేంద్ర యోగం ఏర్పడుతుంది. జ్యోతిష్య శాస్త్రంలో అరుదైనదిగా భావించే ఈ యోగం, కొన్ని రాశుల వారికి అద్భుతమైన ప్రయోజనాలను చేకూరుస్తుంది. ఈ ప్రత్యేక యోగం వల్ల ఏ రాశుల జీవితాల్లో సానుకూల ఫలితాలు వస్తాయో ఒకసారి తెలుసుకుందాం.

శని, కుజ గ్రహాలతో అర్ధకేంద్రయోగంశని, కుజ గ్రహాలు ఒకదానికొకటి దగ్గరగా వచ్చినప్పుడు 'అర్ధ కేంద్ర యోగం' సంభవిస్తుంది. ప్రస్తుతం కుజుడు మకర రాశిలో, శని గ్రహం మీన రాశిలో సంచరిస్తున్నాయి. ఈ రెండు గ్రహాలు 45-డిగ్రీల కోణీయ సంయోగాన్ని ఏర్పరచడం కారణంగా ఈ యోగం ఏర్పడుతుంది. ఇది కుంభరాశి, మకర రాశితో పాటు కొన్ని రాశులవారికి సానుకూల ప్రయోజనాలు ఇస్తుంది.వృషభ రాశివృషభ రాశి వారికి అర్ధ కేంద్ర యోగం అద్భుతమైన సమయం అవుతుంది. ఈ సమయంలో వృషభ రాశి వారికి ఆదాయంలో భారీ పెరుగుదల ఉంటుంది, అప్పుల బాధల నుండి ఉపశమనం లభిస్తుంది. వ్యక్తిగత జీవితం ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుంది. ఇంటా బయట సంతోషం, ప్రశాంతత నెలకొంటుంది.కర్కాటక రాశికర్కాటక రాశి వారికి ఈ యోగం అదృష్టాన్ని చేకూర్చుతుంది. వీరు ఈ సమయంలో ఆనందకరమైన జీవితం గడుపుతారు. చేపట్టిన ప్రతి పనిలో విజయం సొంతం అవుతుంది. ఇంటా బయట సంతోషకరమైన వాతావరణం నెలకొంటుంది.కుంభరాశిఅర్ధ కేంద్ర యోగం కుంభ రాశి వారికి ఊహించని ఆర్థిక ప్రయోజనాలను కలిగిస్తుంది. ఈ సమయంలో కుంభరాశి వారి ఆదాయం పెరుగుతుంది, ఖర్చులు తగ్గడంతో ఆనందంగా జీవిస్తారు. కెరీర్‌లో శుభ పరిణామాలు చోటు చేసుకుని, ఇంటా బయట సంతోషం ఉంటుంది.మకర రాశిమకర రాశి వారికి ఈ యోగం వలన మకర రాశి వారు అనూహ్య ప్రయోజనాలు అందుకుంటారు. సంపద పెరుగుతుంది, ఆర్థికంగా కలిసి వస్తుంది. వీరు చేపట్టిన ప్రతి పనిలోనూ విజయం వరిస్తుంది. ముఖ్యంగా వ్యాపారస్తులకు అధిక లాభాలు వచ్చే అవకాశం ఉంది.గమనిక: ఈ సమాచారం జ్యోతిష్య నిపుణులు, ఇంటర్నెట్‌లో లభించిన ఆధారంగా రూపొందించబడింది. దీనిని నావఆఅసఖు ధ్రువీకరించలేదు. వ్యక్తిగత జాతకాలను బట్టి ఫలితాలు మారవచ్చు.

## శతభిషా నక్షత్రంలోకి రాహువు.. ఈ రాశుల ఇంట్లోకి లక్ష్మీదేవి, కుబేరుడు



జ్యోతిష్యం ప్రకారం రాహువు అంటే అందరూ భయపడతారు. కానీ అది చాలా మంచి చేస్తుందనే విషయం ఎవరూ గ్రహించలేరు. మన కర్మల ప్రకారం ఫలితాలను అనుభవించాల్సిందేకానీ రాహువు, కేతువు, శని అంటూ ఎవరూ ఏమీ చేయరు. జీవిత పాఠాలను నేర్పుతారు అంతే. ప్రతి 18 నెలలకు ఒకసారి తన రాశిని మార్చుకునే రాహువుకైనా, కేతువుకైనా ఛాయా గ్రహాలని పేరుంది. మార్చి 29వ తేదీన రాహువు శతభిషా నక్షత్రం రెండో పాదంలోకి అడుగుపెడుతున్నాడు. మే 31వ తేదీ వరకు అక్కడే సంచారం చేస్తాడు. దీనివల్ల కొన్ని రాశులకు అద్భుతమైన ధనలాభాలు కలుగుతున్నాయని జ్యోతిష్య పండితులు తెలియజేస్తున్నారు.తులారాశిదీర్ఘకాలికంగా మీకున్న కోరికలన్నీ నెరవేరతాయి. డబ్బుకు సంబంధించిన సమస్యలు కూడా పూర్తిగా తొలగిపోతాయి. ఆర్థికంగా గతంలో కంటే ఇప్పుడు బాగా బలపడతారు. అనుకున్న పనులన్నీ నెరవేరతాయి. అనేక విధాలుగా ప్రయోజనాలు దక్కుతాయి.మకర రాశివిద్యార్థులు చదువులో బాగా రాణిస్తారు. ఈ సమయంలో వీరు ఎటువంటి పనులు తలపెట్టినా విజయం సాధిస్తారు. అంతేకాకుండా అన్ని పనుల్లో గణనీయమైన విజయాలు సాధించడానికి అవకాశం కనపడుతోంది. నిలిచిపోయిన పనులు కూడా ప్రారంభమవుతాయి. అద్భుతమైన లాభాలను కళ్ల చూస్తారు.మేష రాశివీరు తీసుకునే నిర్ణయాల నుంచి మంచి ప్రయోజనాలు పొందుతారు. అదృష్టం విపరీతంగా పెరుగుతుంది. ఆధ్యాత్మిక వాతావరణంవైపు మొగ్గుచూపుతారు. తల్లిదండ్రుల నుంచి మద్దతు లభిస్తుంది. ఆలోచనలు పెరుగుతాయి. మరింత పదునెక్కుతాయి. అంతేకాకుండా వీరు కుటుంబ సభ్యులతో కలిసి పుణ్యక్షేత్రాలను సందర్శిస్తారు.మిథున రాశిచట్టపరమైన విషయాలు, న్యాయ సంబంధిత విషయాల్లో వీరు ఊహించనిరీతిలో విజయాలు సాధిస్తారు. అంతేకాకుండా ఎదుటివారితో ఉండే విభేదాలకు స్వస్తి చెబుతారు. విదేశాలకు వెళ్లాలనుకుంటున్నవారికి ఇది చాలా మంచి సమయం. వారికి అద్భుతంగా ఉంటుంది. మీ ఆలోచనలతో విప్లవాత్మకమైన మార్పులకు కారణమవుతారు.

# ఫిబ్రవరి 15న భారత్, పాక్ మ్యాచ్



టీ20 ప్రపంచ కప్ 2026 లో అత్యంత ఆసక్తికరమైన మ్యాచ్ దగ్గర పడుతోంది. కొన్ని రోజుల కిందటి వరకు భారత్, పాకిస్తాన్ లీగ్ మ్యాచ్ జరుగుతుందా లేదా అని అంతా టెన్షన్ పడ్డారు. కానీ పాక్ ప్రభుత్వం అనుమతి ఇవ్వడంతో పాక్ జట్టు భారత్‌తో మ్యాచ్ ఆడేందుకే చెప్పింది. ఫిబ్రవరి 15న కొలంబోలోని ఆర్. ప్రేమదాస స్టేడియంలో భారత్, పాకిస్తాన్ జట్లు తలపడేందుకు సిద్ధమవుతున్నాయి. ఇది గ్రూప్-ఎ లో జరుగుతున్న లీగ్ మ్యాచ్, కానీ ఫైనల్ మ్యాచ్ కంటే దాయాది జట్ల పోరు తక్కువ కాదు. ఈసారి టీ20 ప్రపంచ కప్‌ను భారత్, శ్రీలంక నిర్వహిస్తున్నాయి. భద్రత, రాజకీయ కారణాల వల్ల పాకిస్తాన్ మ్యాచ్‌లన్నీ శ్రీలంకలో నిర్వహించేందుకు షెడ్యూల్ చేశారు. ఈ పరిస్థితిలో, భారత జట్టు తన మొదటి రెండు మ్యాచ్‌లను భారత్ వేదికగా ఆడింది. కానీ పాకిస్తాన్‌తో మ్యాచ్ ఆడేందుకు టీమిండియా జట్టు శ్రీలంకకు వెళుతుంది. రెండు మ్యాచ్ లలో నెగ్గిన భారత్ ఆదివారం తమ మూడో మ్యాచులో పాక్‌తో తలపడుతుంది. ప్రస్తుత టీ20 వరల్డ్ కప్ టోర్నమెంట్‌లో భారత జట్టు అద్భుతమైన ఫామ్‌లో కనిపిస్తోంది. గెలిచిన రెండు మ్యాచ్‌లలో జట్టు కొన్ని లోపాలు కనిపించినా, తక్కువ సమయంలోనే వాటిని అధిగమించి ప్రత్యర్థి జట్లపై విజయాలు సాధించింది. బ్యాటింగ్‌లో దూకుడు, బౌలింగ్ అటాక్‌తో భారత్‌కు విజయాలు వస్తున్నాయి. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని జట్టు కప్పును నిలబెట్టుకునేలా కనిపిస్తోంది. ఫాస్ట్ బౌలింగ్‌లో జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్ ప్రభావం చూపుతారు. మరోవైపు పాకిస్తాన్ జట్టు కూడా కప్పు కొట్టాలని భావిస్తోంది. పాక్ జట్టు కూడా టోర్నీలో 2 మ్యాచ్‌లు గెలిచింది. కొత్త నాయకత్వంలో జట్టు సంయమనం, దూకుడు మధ్య బ్యాలెన్స్ చూపించింది. షాహీన్ అఫ్రిది, నసీమ్ షా ఫాస్ట్ బౌలింగ్ ప్రత్యర్థి జట్టుకు ఛాలెంజ్ విసురుతాయి. దాంతో ఆదివారం జరగనున్న భారత్, పాక్ మ్యాచ్ పై ఆసక్తి పెరుగుతోంది. కొలంబో పిచ్ సాధారణంగా స్పిన్నర్లకు అనుకూలం. కనుక మిడిల్ ఓవర్లలో స్పిన్నర్ల పాత్ర చాలా ముఖ్యం. ఒత్తిడిని తట్టుకుని మిడిల్ ఓవర్లు ఆడిన జట్టు విజయం సాధించవచ్చు. ప్రపంచ కప్‌లో భారత్ పైచేయి సాధించిందని గణాంకాలు చెబుతున్నాయి. అయితే, పాకిస్తాన్ కూడా అంచనాలు లేకుండా బరిలోకి దిగి సంచనాలు చేస్తుందని తెలిసిందే. గ్రూప్ స్టేజీ నుంచి సూపర్ 8కు వెళ్లే జట్లు కూడా ఇవే. అయితే ఆ మ్యాచ్ నెగ్గిన టీం దాదాపుగా సూపర్-8 బెర్త్ కన్ఫామ్ చేసుకుంటుంది. భారత్, పాక్ జట్లు ఫిబ్రవరి 15న తలపడతాయి. టాస్ సాయంత్రం 6:30 గంటలకు వేయనుండగా, రాత్రి 7 గంటలకు మ్యాచ్ ప్రారంభం అవుతుంది. క్రికెట్ ప్రేమికులు ఈ మెగా మ్యాచ్‌ను స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్, జియో హాట్‌స్టార్‌లో లైవ్ చూడవచ్చు.




## యూఏఈ చేతిలో భారత్ చిత్తు!

**- మహిళల ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ 2026 టోర్నీ**

మహిళల ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ 2026 టోర్నీలో టీమిండియాకు బిగ్ షాక్ తగిలింది. పసికూన యూఏఈ చేతిలో రాధయాదవ్ సారథ్యంలోని భారత-ఏ జట్టు ఖంగుతిన్నది. దాంతో ఈ టోర్నీని ఘోర పరాజయంతో ప్రారంభించింది. గ్రూప్-ఏలో భాగంగా శుక్రవారం యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా విఫలమైన భారత్-ఏ 7 వికెట్ల తేడాతో చిత్తయ్యింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ ఇషా ఒజా(72 నాటౌట్, 2/30) ఆల్‌రౌండ్ షోతో భారత్-ఏ పతనాన్ని శాసించింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్- ఏ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 130 పరుగులు చేసింది. అనుష్క శర్మ(45 బంతుల్లో 7 ఫోర్లతో 47), తనూజ కన్వార్(25 బంతుల్లో 5 ఫోర్లతో 34) మినహా మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. కెప్టెన్ రాధాయాదవ్(7)తీవ్రంగా నిరాశపర్చింది. యూఏఈ బౌలర్లలో సమైరా ధరింధర్కా(3/40) మూడు వికెట్లు తీయగా.. వైష్ణవే మహేష్(2/13), ఇషా ఒజా(2/30) రెండేసి వికెట్లు పడగొట్టాడు. సురక్ష కొట్టే, అతిగే సిల్వా చెరో వికెట్ తీసారు. అనంతరం యూఏఈ 19.2 ఓవర్లలో 3 వికెట్లకు 131 పరుగులు చేసి గెలుపొందింది. కెప్టెన్ ఇషా ఒజా(61 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లతో 72 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో రాణించింది. సమైరా(31 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 34) కీలక ఇన్నింగ్స్ ఆడింది. భారత బౌలర్లలో రాధా యాదవ్, ప్రేమ రావత్, తనూజ కన్వార్ తలో వికెట్ తీసారు. భారత్ తమ తదుపరి మ్యాచ్‌ల్లో పాకిస్థాన్(ఆదివారం), నేపాల్(మంగళవారం)తో తలపడనుంది. మొత్తం 8 జట్లు ఈ టోర్నీలో తలపడుతుండగా రెండు గ్రూప్స్ విభజించారు. రెండు గ్రూప్స్ నుంచి టాప్-2లో నిలిచిన జట్లు సెమీఫైనల్ చేరుతాయి. భారత్ సెమీఫైనల్ చేరాలంటే తదుపరి రెండు మ్యాచ్‌లను మెరుగైన రన్‌రేట్‌తో గెలవాలి. లేదంటే లీగ్ దశలోనే టోర్నీ నుంచి నిష్క్రమిస్తోంది.

## నా ఆటకు దిష్టి పెట్టకండి

**- టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా**



తన ఆటకు దిష్టి తగలవద్దని టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా అన్నాడు. ప్రస్తుతం తాను సూపర్ ఫామ్‌లో ఉన్నానని, బ్యాటింగ్, బౌలింగ్‌లో మంచి టచ్‌లో కనిపిస్తున్నానని తెలిపాడు. ఆటను ఆస్వాదిస్తున్నానని చెప్పిన హార్దిక్ పాండ్యా.. ఐసీసీ టీ20 ప్రపంచకప్ కోసం ఆర్మీ తరహా ట్రైనింగ్ తీసుకున్నట్లు వెల్లడించాడు. గ్రూప్-ఏలో భాగంగా న్యూఢిల్లీ వేదికగా గురువారం జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన టీమిండియా 93 పరుగుల తేడాతో నమీబియాను చిత్తు చేసింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ హార్దిక్ పాండ్యా(52, 2/21) ఆల్‌రౌండ్‌షోతో టీమిండియా విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ సందర్భంగా మాట్లాడిన హార్దిక్ పాండ్యా.. పిచ్ బ్యాటింగ్‌కు కఠినంగా ఉందని చెప్పాడు. 'నేను నా ఆటను ఆస్వాదిస్తున్నాను. ఈ టోర్నీ కోసం గత రెండు నెలలు తీవ్రంగా కష్టపడ్డాను. నా ఆటకు దిష్టి తగలకూడదు. అంతా సవ్యంగా సాగుతోంది. నేను ఎప్పుడూ ఒక బ్యాటర్‌గా గర్వపడుతుంటాను. నా ఆట తీరు క్లిక్ అయినప్పుడు.. కేక్‌పై ఉండే అదనపు తీపి లాంటి అనుభూతి కలుగుతోంది. ప్రస్తుతం నా శరీరం బాగా సహకరిస్తోంది. ఇందుకోసం నేను చాలా కష్టపడ్డాను. ఫిట్‌నెస్ కోసం పడే శ్రమను ఇష్టపడుతాను. దేశం కోసం ఆడటమే నా తొలి ప్రాధాన్యత. టోర్నీకి నెల రోజుల ముందే నేను ఆర్మీ తరహా శిక్షణా శిబిరంలో పాల్గొంటాను. మాకు చాలా ఆప్షన్లు ఉన్నాయి. పేసర్లు, స్పిన్నర్ల విభాగం పటిష్టంగా ఉంది. వరుణ్, అక్షర్, కుల్దీప్ యాదవ్ కూడా అద్భుతమైన ప్రదర్శన చేశారు. వరుసగా ఈ రెండు పిచ్‌లు బ్యాటింగ్‌కు అనుకూలంగా లేవు. ఈ రోజు వికెట్‌పై బంతి ఆగుతూ వచ్చింది. మనం కేవలం పరిస్థితులకు అనుగుణంగా మారి నైపుణ్యంతో రాణించాలి. రాబోయే మ్యాచ్‌లకు మరికొంత ఫ్లాట్ వికెట్లు ఉండాలని కోరుకుంటున్నాం.'అని హార్దిక్ పాండ్యా చెప్పుకొచ్చాడు.

## రోహిత్ రికార్డు సమం చేసిన ఇషాన్

టీ20 ప్రపంచకప్ 2026లో టీమిండియా కుర్రాడు ఇషాన్ కిషన్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. నమీబియాతో జరిగిన మ్యాచ్‌లో ఈ వికెట్ కీపర్ బ్యాటర్ సృష్టించిన విధ్వంసం అంతా ఇంతా కాదు. స్టేడియం నలుమూలలా సిక్సర్లు, ఫోర్లతో విరుచుకుపడుతూ నమీబియా బౌలర్లకు చుక్కలు చూపించాడు. కేవలం 20 బంతుల్లోనే హాఫ్ సెంచరీ మార్కును అందుకున్న ఇషాన్, ఓవరాల్‌గా 24 బంతుల్లో 61 పరుగులు చేసి భారత్‌కు భారీ స్కోరు అందించడంలో కీలక పాత్ర పోషించాడు. ఈ మ్యాచ్‌లో హైలైట్ ఏదైనా ఉందంటే అది పవర్‌ప్లే చివరి ఓవరే. నమీబియా బౌలర్ జేజే స్మిత్ వేసిన ఆ ఓవర్‌లో ఇషాన్ కిషన్ పూనకం వచ్చినట్లు ఆడాడు. మొదటి బంతి డాట్ అయినప్పటికీ, ఆ తర్వాత వరుసగా నాలుగు బంతులను సిక్సర్లుగా మలిచాడు. చివరి బంతికి ఫోర్ కొట్టి మొత్తం ఆ ఓవర్‌లో 28 పరుగులు పిండుకున్నాడు. దీనితో టీ20 ప్రపంచకప్‌లో ఒకే ఓవర్‌లో అత్యధిక పరుగులు చేసిన రెండో భారతీయ బ్యాటర్‌గా రోహిత్ శర్మ (2024 వరల్డ్ కప్) రికార్డును ఇషాన్ సమం చేశాడు. ఈ జాబితాలో 36 పరుగులతో యువరాజ్ సింగ్ (2007) అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఇషాన్ కిషన్ ఈ మ్యాచ్‌లో 250 పైగా స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేయడం విశేషం. కేవలం 20 బంతుల్లోనే 50 పరుగులు పూర్తి చేసుకున్న అతను, మొత్తం ఇన్నింగ్స్‌లో 6 ఫోర్లు, 5 కళ్లు చెదిరే సిక్సర్లు బాదాడు. ఓపెనర్‌గా వచ్చి పవర్‌ప్లేలోనే జట్టు స్కోరును వందకు చేరువ చేయడం వల్ల భారత్‌కు తిరుగులేని ఆధిపత్యం లభించింది. పవర్‌ప్లేను ఎలా వాడుకోవాలో ఇషాన్ తన ఇన్నింగ్స్ ద్వారా మరోసారి ప్రపంచానికి చాటి చెప్పాడు. నిజానికి ఇషాన్ కిషన్ గత కొంతకాలంగా జట్టుకు దూరంగా ఉన్నాడు. క్రమశిక్షణ చర్యలు, ఫామ్ లేమి వంటి కారణాలతో సెలెక్టర్లు అతడిని పక్కన పెట్టారు. అయితే పట్టువదలని విక్రమార్కుడిలా దేశవాళీ క్రికెట్‌లో పరుగుల వరద పారించి మళ్లీ నేషనల్ టీంలోకి వచ్చాడు. న్యూజిలాండ్‌తో జరిగిన సిరీస్‌లో సెంచరీ బాది ఫామ్‌లోకి వచ్చిన ఇషాన్, ఇప్పుడు వరల్డ్ కప్ వంటి మెగా టోర్నీలో సత్తా చాటడం విశేషం. టీమిండియా టాప్ ఆర్డర్‌లో ఇలాంటి అగ్రెసివ్ బ్యాటర్ ఉండటం జట్టుకు కొండంత బలాన్నిస్తోంది. సూపర్ 8 దిశగా సాగుతున్న భారత్‌కు ఇషాన్ ఫామ్ చాలా ముఖ్యం. నమీబియా వంటి చిన్న జట్లపైనే కాకుండా పెద్ద జట్లపై కూడా ఇలాగే ఆడితే భారత్ రెండోసారి టీ20 కప్ గెలవడం పెద్ద కష్టమేమీ కాదు. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలో యంగ్ ఇండియా పవర్‌ఫుల్‌గా కనిపిస్తోంది. ముఖ్యంగా ఇషాన్ లాంటి ఆటగాళ్లు క్లిక్ అయితే ప్రత్యర్థి ఎవరైనా సరే వణకాల్సిందే.



## ఆస్ట్రేలియా వీధుల్లో కూర్చున్న పాకిస్తాన్ హాకీ జట్టు!




పాకిస్తాన్‌కి చెందిన హాకీ జట్టు ఆస్ట్రేలియాలో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తోంది. హోటల్ బిల్లు చెల్లించలేక దీనమైన పరిస్థితుల్లో వీధుల్లో జట్టు కూర్చోవలసి వచ్చింది. ప్రో లీగ్ రెండవ లెగ్ సందర్భంగా ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. జట్టు దగ్గర తగినంత డబ్బు లేకపోవడం కారణంగా.. టీంకు టీమే వీధుల్లో కూర్చోవాల్సిన పరిస్థితి ఎదురయింది. అయితే వారు అక్కడ అటు ఇటు తిరుగుతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. కొన్ని వర్గాల సమాచారం ప్రకారం.. పాకిస్తాన్ హాకీ జట్టుకు సంబంధించిన వారంతా ఫోర్ స్టార్ హోటల్లో బస.. అయితే పాకిస్తాన్ హాకీ జట్టుకు సంబంధించిన అధికారులు, పాకిస్తాన్ స్పోర్ట్స్ బోర్డ్ హోటల్ కోసం ప్రత్యేకమైన అడ్వాన్స్ ను చెల్లించినట్లు కూడా హాకీ జట్టుకు పేర్కొంది. అయితే, జట్టులో ఉన్న సభ్యులందరూ కాన్‌బెర్రా చేరుకున్న తర్వాత.. హోటల్ రిసెప్షన్ లో వారికి కేటాయించిన రూముల సమాచారాన్ని అడగ్గా...హోటల్ అధికారులు పాకిస్తాన్ ప్రభుత్వం ఎలాంటి బుకింగ్ చేయలేదని.. అలాగే అడ్వాన్స్ చెల్లించలేదని స్పష్టం చేశారు.

## టీ20 ప్రపంచకప్‌లో బోణీ కొట్టిన యూఏఈ



టీ20 ప్రపంచకప్‌లో యూఏఈ బోణీ కొట్టింది. శుక్రవారం కెనడాతో జరిగిన మ్యాచ్‌లో యూఏఈ 5 వికెట్ల తేడాతో నెగ్గింది. కెనడా నిర్దేశించిన 151 పరుగుల టార్గెట్‌ను యూఏఈ 19.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఆర్యన్ష్ శర్మ (74 పరుగులు), షోయబ్ ఖాన్ (51 పరుగులు) హాఫ్ సెంచరీలతో రాణించడంతో కెనడాకు ఓటమి తప్పలేదు. కెనడా బౌలర్లలో సాబ్ బిన్ 3, జస్క్రన్ సింగ్, ఖలీమ్ సనా తలో 1 వికెట్ దక్కించుకున్నారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన కెనడా 20 ఓవర్లలో 7 వికెట్లకు 150 పరుగులు చేసింది. హర్ష్ ఠాకర్ (50 పరుగులు), నవనీత్ ధళీవాల్ (34 పరుగులు) రాణించారు. యూఏఈ బౌలర్లలో జునైద్ సిద్దిఖ్ 5 వికెట్లతో ప్రత్యర్థి పతనం శాసించగా, మహ్మద్ జవాదుల్లాకు 1 వికెట్ దక్కింది.

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# డబ్బు పెద్ద జబ్బు..

## వందల కోట్లు పోయినా ఇప్పుడు ప్రశాంతంగా ఉన్నా: జగపతిబాబు



టాలీవుడ్ సీనియర్ నటుడు జగపతి బాబు హీరోగా, విలన్‌గా, ఎన్నో కీలక పాత్రల్లో మెప్పించిన సంగతి తెలిసిందే. సాధారణ జీవితాన్ని ఇష్టపడే ఆయన... తనది ఎన్నో ఎత్తులు, లోతులు చూసి మళ్లీ నిలబడిన జీవిత కథ అని చెబుతుంటారు. తాజాగా ఓ ప్రముఖ పాడ్‌కాస్ట్ షోలో ఆయన చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా డబ్బు గురించి ఆయన చెప్పిన మాటలు అందరినీ ఆలోచింపజేస్తున్నాయి.జగపతి బాబు మాట్లాడుతూ... మనం డబ్బు వెంట పరిగెత్తకూడదని, అదే మన దగ్గరికి వచ్చేలా ఉండాలని సూచించారు. డబ్బు కేవలం అవసరాలను తీర్చే సాధనమేనని, ఒకప్పుడు స్టార్ హీరోగా ఉండి ఆ తర్వాత ఆర్థికంగా ఎన్నో ఒడిదుడుకులు చూసిన తనకు దాని విలువ బాగా తెలుసని చెప్పారు. ఈ రోజుల్లో మనిషి కంటే డబ్బుకే ఎక్కువ విలువ ఇస్తున్నారని, ఇది సమాజానికి చాలా ప్రమాదకరం అని ఆవేదన వ్యక్తం చేశారు.

డబ్బు పిచ్చి అనేది పెద్ద జబ్బు అని, దాని కోసం ప్రాణ స్నేహితులను, బంధువులను దూరం చేసుకుంటున్నారని అభిప్రాయపడ్డారు. తాను వందల కోట్ల ఆస్తులు పోగొట్టుకున్నప్పటికీ ఇప్పుడు ప్రశాంతంగా ఉన్నానని చెప్పారు. ప్రశాంతమైన నిద్ర, మంచి ఆహారం, ప్రేమగా పలకరించే మనుషులు ఉండటమే నిజమైన ఆస్తి అని తెలిపారు. డబ్బు కోసం అబద్ధాలు ఆడటం, వేషాలు వేయడం కంటే ఉన్నదానితో




# 'కపుల్ ఫ్రెండ్లీ'తో

## తెరపైకి తెలంగాణ బ్యూటీ!

తెలుగు తెరపై ఈ మధ్య కాలంలో తెలుగు హీరోయిన్స్ జోరు పెరుగుతున్నట్టుగానే కనిపిస్తోంది. కొత్తగా ఇండస్ట్రీకి వస్తున్న దర్శకులు, కొత్త కథానాయికలను పరిచయం చేయడానికి ఎక్కువ ఉత్సాహాన్ని చూపిస్తున్నారు. ఓ మాదిరి బడ్జెట్ సినిమాల ద్వారా పరిచయమవుతున్న ఈ కథానాయికలు, ఆ తరువాత తమ టాలెంట్ తో నిలదొక్కుకుంటున్నారు. ఈ నేపథ్యంలో అటు ఆంధ్ర నుంచి మాత్రమే కాదు, ఇటు తెలంగాణ వైపు నుంచి కూడా పరిచయమవుతున్న హీరోయిన్ల సంఖ్య కూడా పెరుగుతోంది. వరంగల్ నుంచి తెలుగు తెరకి పరిచయమైన ఆనంది, తమిళంలో స్టార్ డమ్ ను సంపాదించుకుంది. ఇప్పటికీ తెలుగులో సినిమాలు చేస్తోంది. ఈషా రెబ్బా కూడా తనదైన స్టైల్లో సినిమాలు .. సిరీస్ లు చేస్తూ వెళుతోంది. ఇక వైష్ణవి చైతన్య 'బేబీ' సినిమాతో సృష్టించిన సంచలనం అంతా ఇంతా కాదు. ఈ నేపథ్యంలో ఇప్పుడు 'మానస వారణాసి' పేరు ఎక్కువగా వినిపిస్తోంది. అందాల పోటీల్లో అనేక బహుమతులు గెలుచుకున్న ఈ బ్యూటీ, ఇప్పుడు 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమాతో అలరించనుంది. మానస వారణాసి ఇంతకు ముందు ఒక సినిమా చేసినప్పటికీ, కొన్ని కారణాల వలన అది ఆడియన్స్ కి రీచ్ కాలేదు. 'కపుల్ ఫ్రెండ్లీ' మాత్రం రిలీజ్ కి ముందే మంచి బజ్ తెచ్చుకుంది. 'వాలెంటైన్స్ డే' సందర్భంగా ఈ నెల 14వ తేదీన ఈ సినిమాను రిలీజ్ చేస్తూ ఉండటంతో, యూత్ అంతా ఈ సినిమాపైనే ఫోకస్ పెట్టింది. ఫ్యామిలీ ఎమోషన్స్ తో పాటు, పొయెటిక్ గా అనిపించేలా రొమాన్స్ ఉంటుందని చెప్పడం యూత్ ను ఎక్కువగా ఆకర్షిస్తోంది. అశ్విన్ చంద్రశేఖర్ దర్శకత్వంలో, సంతోష్ శోభన్ జోడీగా మానస వారణాసి తొలి హిట్ కొడుతుందేమో చూడాలి మరి.



# సంయుక్త సైలెంట్ గానే



సంయుక్త మీనన్ కు మలయాళ సినీ ఇండస్ట్రీలో ఇప్పటికే మంచి గుర్తింపు ఉంది. అక్కడ చేసిన విభిన్న పాత్రల ద్వారా తన నటనా సామర్థ్యాన్ని ఋజువు చేసుకున్న ఆమె, ఇప్పుడు టాలీవుడ్ లో కూడా అదే దిశగా అడుగులు వేస్తున్నారు. నటనా ప్రాధాన్యమున్న పాత్రలను ఎంపిక చేసుకుంటూ కెరీర్లో సంయుక్త మీనన్ ముందుకు వెళ్తున్నారు.

సంయుక్త రీసెంట్ టైమ్స్ లో గ్లామర్ కంటే యాక్టింగ్ ఓరియెంటెడ్ సినిమాలనే చేసుకుంటూ కెరీర్లో ముందుకెళ్తున్నారు. ప్రస్తుత కాలంలో గ్లామర్ కంటే నటనకు ప్రాధాన్యమిచ్చే హీరోయిన్ల కొరత ఎక్కువవుతున్న నేపథ్యంలో సంయుక్త తనకంటూ ప్రత్యేకమైన స్థానం ఏర్పరచుకుంటున్నారు. సంయుక్త స్క్రీన్ పై సైలెంట్ గా కనిపించినా, ఫ్రేమ్ ను తనవైపు తిప్పుకునే సామర్థ్యం ఆమెకుంది.రీసెంట్ గా సంయుక్త నటించిన సినిమాల్లో స్క్రీన్ పై ఆమె కనిపించే టైమ్ తక్కువైనా, తన ప్రెజెన్స్ తో ఆడియన్స్ దృష్టిని పూర్తిగా ఆకర్షించే శక్తి ఆమెకు ఉందని తాజాగా మరోసారి ప్రూవ్ అయింది. రీసెంట్ గా శర్వానంద్ నటించిన నారీ నారీ నడుమ మురారి సినిమాలో సంయుక్త క్యారెక్టర్ పెద్దది కాకపోయినా, తెరపై కనిపించిన ప్రతీ ఫ్రేమ్‌లోనూ ఆమె స్పెషల్ ఇంపాక్ట్ చూపించింది.కళ్లలో ఆకర్షణ, ఎమోషన్స్ ను పలికించడంతో పాటూ మంచి డైలాగ్ డెలివరీ.. ఈ మూడు అంశాలు సినిమాలో ఆమె క్యారెక్టర్ ను హైలైట్ చేశాయి. కథలో భాగంగా మాత్రమే కాకుండా సీన్ కు బలం చేకూర్చే నటిగా సంయుక్త నటించిన విధానం అందరినీ ఆకట్టుకుంది. ఇక రీసెంట్ గా వచ్చిన స్వయంభు టీజర్ లో కూడా అదే అంశం స్పష్టమైంది.

స్వయంభు మూవీలో నభా నటేష్ గ్లామర్ తో ఆకట్టుకునే ప్రయత్నం చేసినప్పటికీ, సంయుక్త మాత్రం యోధురాలిలా కనిపిస్తూ టీజర్ తోనే తనదైన ముద్ర వేశారు. టీజర్ లో ఆమె లుక్, బాడీ లాంగ్వేజ్, యాక్షన్ షాట్స్ లో కనిపించిన తీరు ఇవన్నీ హైలైట్ గా నిలవగా, గ్లామర్ కు భిన్నంగా, కంటెంట్ ఆధారంగా నిలిచే పాత్రలను ఎంచుకుంటూ ఆమె సైలెంట్ గానే తన కెరీర్ గ్రాఫ్ ను పెంచుకుంటున్నారు. చిన్న పాత్ర అయినా, పెద్ద ఇంపాక్ట్ చూపించగల నటిగా సంయుక్త మీనన్ పేరు బలంగా వినిపిస్తోంది. స్వయంభు లాంటి ప్రాజెక్టులు ఆమెకు మరిన్ని అవకాశాలు తెచ్చి పెట్టే అవకాశముంది.


# అల్లు శిరీశ్ పెళ్లి సందడి ప్రారంభం..




టాలీవుడ్ హీరో, అల్లు అర్జున్ సోదరుడు అల్లు శిరీశ్ పెళ్లి పనులు ప్రారంభమయ్యాయి. నయనికతో అల్లు శిరీశ్ పెళ్లి మార్చి 6న జరగనుంది. గత నెల దుబాయ్‌లో ప్రీ-వెడ్డింగ్ సెలబ్రేషన్స్ ఘనంగా జరిపారు. ఇప్పుడు హైదరాబాద్ లోని అల్లు అరవింద్ ఇంట్లో నిన్న సంప్రదాయబద్ధంగా పసుపు దంచుకునే కార్యక్రమం జరిగింది.

సాధారణంగా హల్దీ పేరుతో ఈ ఫంక్షన్లను జరుపుకుంటుంటారు. కానీ, హల్దీ ఫంక్షన్ కు 'నో' చెప్పి... ఇంట్లోనే సంప్రదాయ పద్ధతిలో పసుపు దంచుకునే కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ వేడుకలో పవన్ కల్యాణ్ భార్య అన్నా లెజినోవా, బన్నీ భార్య స్నేహ, చిరంజీవి పెద్ద కూతురు సుస్మిత, ఇతర బంధువులు, పిల్లలు పాల్గొన్నారు. సోషల్ మీడియాలో ఈ కార్యక్రమం వీడియోను శిరీశ్ పోస్ట్ చేశాడు. ఫ్యామిలీ ఫంక్షన్ సరదాగా, సంతోషంగా సాగింది. పెళ్లి వేడుకలు ఇక మరింత జోరుగా సాగనున్నాయి.

# కంబ్యాక్ కోసం క్రిష్ భారీ ప్రయత్నాలు



టాలీవుడ్‌లో తనదైన ముద్ర వేసుకున్న దర్శకుల్లో క్రిష్ జగర్లమూడి ఒకరు. 'గమ్యం', 'వేదం', 'గౌతమీపుత్ర శాతకర్ణి' వంటి సినిమాలతో కథనంలో సార్వత్రికత, ఎమోషనల్ డెప్త్, సామాజిక అంశాలపై తన దృష్టిని చాటుకున్న క్రిష్.. ఒక దశలో కంటెంట్ ఓరియెంటెడ్ డైరెక్టర్ గా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే గత కొంతకాలంగా ఆయన కెరీర్ ఆశించిన స్థాయిలో ముందుకు సాగలేదనేది మాత్రం ఒప్పుకోవాల్సిన వాస్తవం.

గతేడాది అనుష్క శెట్టి ప్రధాన పాత్రలో ఘాటీ అనే లేడీ ఓరియెంటెడ్ సినిమాను తీయగా, భారీ అంచనాలతో వచ్చిన ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచింది. కథలో ఉన్న డెప్త్ ఆడియన్స్ కు పూర్తిగా కనెక్ట్ కాలేదనే వాదనలు కూడా వ్యక్తమయ్యాయి. దానికి తోడు సగానికి పైగా క్రిష్ దర్శకత్వంలోనే తెరకెక్కిన హరి హర వీరమల్లు కూడా ఎన్నో ఇబ్బందుల తర్వత రిలీజై అనుకున్న ఫలితాన్ని అందుకోకపోవడంతో ఈ రెండు సినిమాల ఫలితాలతో క్రిష్ ప్రస్తుతం సరైన ఫామ్ లో లేకుండా పోయారు.ఈ నేపథ్యంలోనే క్రిష్ తన కంబ్యాక్‌పై దృష్టి సారించినట్లు సమాచారం. భారీ స్థాయిలో ఓ కొత్త ప్రాజెక్టును ప్లాన్ చేస్తున్నక్రిష్, తన నెక్ట్స్ మూవీని మరింత స్పెషల్ గా తెరకెక్కించనున్నట్టు తెలుస్తోంది. ఏకంగా ఏడుగురు హీరోయిన్లతో క్రిష్ సరికొత్త ప్రయత్నం చేస్తున్నారని ఫిల్మ్ నగర్ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. అయితే క్రిష్ సినిమాలో నటించే ఆ ఏడుగురు భామలెవరనేది మాత్రం ఇంకా క్లారిటీ రాలేదు.

# శ్రీరామనవమికి రామ్ చరణ్, సుకుమార్ చిత్రానికి ముహూర్తం !





గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ అభిమానులకు పండగలాంటి వార్త అందింది. 'రంగస్థలం' వంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత రామ్ చరణ్, దర్శకుడు సుకుమార్ కాంబినేషన్‌లో రాబోతున్న కొత్త సినిమా షూటింగ్ ప్రారంభానికి ముహూర్తం ఖరారైనట్టు తెలుస్తోంది. శ్రీరామనవమి పర్వదినమైన మార్చి 26న ఈ చిత్రం పూజా కార్యక్రమాలు ఉంటాయని టాక్ వినిపిస్తోంది.మార్చి 27న రామ్ చరణ్ పుట్టినరోజు కాగా, దానికి ఒకరోజు ముందు పవిత్రమైన శ్రీరామనవమి రోజునే ఈ ప్రాజెక్ట్‌ను ప్రారంభించే అవకాశాలున్నాయి. ఈ సందర్భంగా సినిమాకు సంబంధించిన ప్రత్యేక పోస్టర్ లేదా టైటిల్ అనౌన్స్‌మెంట్ వెలువడవచ్చని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 'రంగస్థలం' తర్వాత ఈ క్రేజీ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి.ఇదిలా ఉండగా, రామ్ చరణ్ నటిస్తున్న మరో చిత్రం 'పెద్ది' నుంచి ఆయన పుట్టినరోజు (మార్చి 27) నాడు ప్రత్యేక అప్‌డేట్ రానున్నట్లు తెలుస్తోంది. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని ఏప్రిల్ 30న విడుదల చేయనున్నారు. 'పెద్ది' దర్శకుడు బుచ్చిబాబు సుకుమార్ శిష్యుడు కావడం, ఆ సినిమా నిర్మాణంలో సుకుమార్ భాగస్వామిగా ఉండటంతో ఈ రెండు ప్రాజెక్టులపైనా ప్రేక్షకుల్లో ఆసక్తి రెట్టింపు అయ్యింది.ఇటీవలే కవల పిల్లలకు తండ్రైన రామ్ చరణ్‌కు, ఆయన అభిమానులకు మార్చి నెల డబుల్ బొనాంజాగా మారనుంది. ఒకవైపు సుకుమార్ సినిమా ప్రారంభం, మరోవైపు 'పెద్ది' నుంచి సర్‌ప్రైజ్ అప్‌డేట్‌తో ఫ్యాన్స్ సంబరాలకు సిద్ధమవుతున్నారు.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com